




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

మంగళవారం 05. 03. 2024 | సంపుటి : 10 సంచిక : 235 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ　Simultaneously Published from Hyderabad & Karimnagar　ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







## భారాస,కాంగ్రెస్ ములాఖత్

'భారాస ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగింది. ఈ విషయంలో ఆ పార్టీతో కాంగ్రెస్ కుమ్మక్క వుతోంది. గతంలో మీరు తిన్నారు.. ఇప్పుడు మేం తింటాం అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి.. మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతిపై చేపట్టిన విచారణలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ముందుకు సాగడంలేదు

– ప్రధాని నరేంద్ర మోడీ



### కాళేశ్వరం అవినీతిపై విచారణలో అనుమానాలు

- వికసిత భారత్‌కు మీ మద్దతు కావాలి
- అభివృద్ధిలో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యం
- ఆదిలాబాద్ విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ

ఆదిలాబాద్(జనంసాక్షి):ఆదిలాబాద్ వేదికగా కాంగ్రెస్, భారాసపై మోదీ పలు విమర్శలు చేశారు.'భారాస ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగింది. ఈ విషయంలో ఆ పార్టీతో కాంగ్రెస్ కుమ్మక్క వుతోంది. గతంలో మీరు తిన్నారు.. ఇప్పు డు మేం తింటాం అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని విమ ర్శలు చేశారు. ఈ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ చిత్త శు ద్ధితో ముందుకు సాగడం లేదన్నరు. ఆదిలాబాద్‌లో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ఆయన మాట్లాడారు. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా పాల నలో ఎలాంటి మార్పు రాలేదు.

మిగతా 2లో..



## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తాం

ఆదిలాబాద్ కేంద్రంగా రూ.6వేల కోట్ల పనులకు శ్రీకారం

విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని మోడీ

ఆదిలాబాద్ పర్యటనలో ప్రధానికి ఘనంగా స్వాగతం

ఆదిలాబాద్(జనంసాక్షి): కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలా బాద్‌లో రూ. 7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని

మిగతా 2లో..



## కేంద్రంతో అనవసరపు ఘర్షణ ఉండదు

### రాష్ట్రాభివృద్ధికి సహకరించండి: సీఎం రేవంత్

### తెలంగాణకు ప్రధాని పెద్దన్నలా ఉండాలని వ్యాఖ్య



ఆదిలాబాద్(జనంసాక్షి): ప్రధాని మోదీ రాకను నాలు గు కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారని సీఎం రేవం త్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సం భందాలు కలిగి ఉండాలని తెలిపారు. ఘర్షణ వాతావ రణం వస్తే ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, తరవాత అభివృద్ధి ఎజెం డా కావాలన్నారు. పదేపదే ఘర్షణాత్మక వైఖరి వల్ల నష్టపోయేది రాష్ట్రాల ప్రజలేనని అన్నారు. తమ ప్రభు త్వం ఏర్పడ్డ తరవాత అనేక విషయాలను ప్రధాని దృష్టికి తీసుకని వెళ్లామన్నారు. రోణభూములు సహా అనేక విషయాలను పరిష్కరించారని అన్నారు. అది లాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవం త్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డు తూ అభివృద్ధిలో రాష్ట్రానికి మోదీ పెద్దన్నలాగా ఉన్నా రని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలి పారు. తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం మ రింత కావాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన కార్యాచరణ తీసుకున్నా మని అందుకు సహకరించాలని కోరారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. 'మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలం గాణకు వచ్చిన ప్రధానికి స్వాగతం.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో

మిగతా 2లో..

## ప్రశ్నలడగడానికి లంచం అడుగుతారా!

విచారణ ఎదుర్కోవాల్సిందే:సుప్రీం • సంచలన తీర్పు వెలువరించిన ధర్మాసనం

ఎక్స్ వేదికగా తీర్పును స్వాగతించిన ప్రధాని • వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు రాజ్యాం గ రక్షణ,మినహాయింపు లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యు ల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయ స్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహా యింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లం చం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరిం చింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలి సిందే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాస నస భ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయ డానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి.

మిగతా 2లో..



## కొలువుల జాతర


సమాజం గౌరవించేలా పనిచేయండి • విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలి

నేను కూడా ప్రభుత్వ పాఠశాల నుంచే వచ్చాను • ఉద్యోగాల కోసం కాదు..సమాజం కోసం పనిచేయండి : సీఎం రేవంత్

- విద్యార్థులను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరం చేయండి
- ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన సీఎం

హైదరాబాద్(జనంసాక్షి):విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దే క్రమంలో టీచర్లు వారికి మంచి సుగుణాలు అలవడేలా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురు కుల టీచర్లుగా నియామకాలు అందుకున్న వారు తమ ఉద్యో గం కోసం అని కాకుండా సామాజిక బాధ్యతగా పౌరులను తీర్చిదిద్దే పని చేపట్టాలన్నారు. తెలంగాణ తులసివనంలో ఒక్క గంజాయివనం కూడా ఉండరాదని కఠినంగా నిర్ణయిం చామని, విద్యార్థులు గంజాయి మత్తులకు అలవాటు పడకుం డా వారిని సక్రమ మార్గంలో పెట్టే బాధ్యత టీచర్లదేనని

మిగతా 2లో..




## నిండు కుటుంబాన్ని బలిగొన్న అతివేగం

వేగంగా వచ్చి చెట్టును ఢీకొన్న కారు

ముగ్గురు చిన్నారులతో పాటు ఐదుగురు మృతి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే విచారణకు హాజరవుతా

అదీ ఈనెల 12 తర్వాతే.. : ఈడీ సమన్లపై కేజ్రీవాల్

## ఎల్ఆర్ఎస్ రద్దు హామీ ఏమైంది?: కేటీఆర్

## అవుట్‌డోర్ పార్టీపై కాల్పులు..

అమెరికాలో నలుగురి మృతి

## రామేశ్వరం కేసులో ఎన్ఐఎ విచారణ ప్రారంభం





పై వార్తలు2లో

## 4 ఎంపీ స్థానాలకు భారాస అభ్యర్థులు

- ఖరారు చేసిన భారాస అధినేత కేసీఆర్
- కరీంనగర్‌కు వినోద్,పెద్దపల్లికి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం – నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత

హైదరాబాద్(జనంసాక్షి): వచ్చే లోక్‌సభ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను భారాస అధినేత కేసీఆర్ ప్రకటించారు. కరీంనగర్ నుంచి వినోద్‌కు మార్, పెద్దపల్లి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం – నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత పేర్లను ఖరారు చేశారు. హైదరాబాద్‌లోని తెలం గాణ భవన్‌లో రెండు రోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ చర్చించారు. సమష్టి నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా ఎంపిక చేసిన అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. కాం గ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదని కేసీఆర్ విమర్శించారు.

మిగతా 10లో..

## యాదాద్రి అడిషనల్ కలెక్టర్‌పై సస్పెన్షన్ వేటు



భువనగిరి(జనంసాక్షి): యాదాద్రి భువ నగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరా వుపై సస్పెన్షన్ వేటు పడింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆయనను స స్పెండ్ చేస్తూ తెలంగాణ రెవెన్యూ శాఖ ఉత్త ర్వులు జారీ చేసింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నాలుగేళ్ల

మిగతా 10లో..

## 8న మెట్రో రెండో దశ

### ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా మార్గానికి సీఎం రేవంత్ శంకుస్థాపన



హైదరాబాద్(జనంసాక్షి): మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 8న పాత బస్తీలో రెండో దశకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకు స్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులు మొదలుపెట్టనున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా మధ్య నాలుగు స్టేషన్లతో ఈ కారిడార్ అందుబాటులోకి రాబోతోంది. రెండో దశలో మొత్తం 70 కి.మీ. కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. రూట్‌మ్యా ప్‌లను ఖరారు చేసింది. అందులో భాగంగా ఈ నెల 8న రెండో దశలోని 5.5 కి.మీ మార్గానికి సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు మెట్రో అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం మెట్రో రైలు మూడు కారిడార్‌లో 69 కి.మీ

మిగతా 10లో..

## నేను క్యాన్సర్ బారినపడ్డాను:సోమనాథ్

- ఆదిత్య ఎల్ 1 ప్రయోగం రోజే వ్యాధి నిర్ధారణ అయ్యింది
- చికిత్స తరువాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నా
- ఇస్రో ఛైర్మన్ వెల్లడి



బెంగళూరు(జనంసాక్షి): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారినపడ్డారు. ఈ విష యాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. సూర్యుడిని అధ్య యనం చేసేందుకు రూపొందించిన 'ఆదిత్య ఎల్ 1 ప్రయో గం చేపట్టిన రోజే వ్యాధి నిర్ధరణ అయినట్లు తెలిపారు. ఓ మలయాళం వెబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం పూర్తిగా

మిగతా 10లో..

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే విచారణకు హాజరవుతా

**అదీ ఈనెల 12 తర్వాతే.. :ఈడీ సమన్లపై కేజ్రీవాల్**

దిల్లీ(జనంసాక్షి):మద్యం కుంభకోణం కేసు లో గత కొంతకాలంగా ఈడీ సమన్లను తిరస్కరిస్తూ వస్తోన్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేలకు విచారణకు హాజరయ్యేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే, మార్చి 12 తర్వాతే తాను దర్యాప్తు సంస్థ ఎదుట హాజరవుతానని అన్నారు. ఈ మేరకు తాజా సమన్లకు ఇచ్చిన సమాధానంలో సీఎం పేర్కొన్నట్లు దిల్లీ ప్రభుత్వ వర్గాలు సోమవారం వెల్లడించాయి.ఈ కేసులో విచారణ నిమిత్తం మార్చి 4న రావాలని ఇటీవల కేజ్రీవాల్‌కు ఈడీ ఎనిమిదోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈసారీ గైర్హాజరైన సీఎం.. ఈడీకి తన సమాధానం పంపారు. దర్యాప్తు సంస్థ సమన్లు చట్ట విరుద్ధమని మరోసారి ఆరోపించారు. అయినప్పటికీ వారి ప్రశ్నలకు జవాబు చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, మార్చి 12 తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరవుతానని అన్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.దిల్లీ మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు గతేడాది నవంబర్ 2న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తొలిసారి సమన్లు జారీ చేసింది. అనంతరం వరుసగా నోటీసులు పంపిస్తున్నప్పటికీ హాజరు కావడం లేదు. సమన్లకు సీఎం స్పందించకపోవడంతో ఈడీ కొద్దిరోజుల క్రితం కోర్టును ఆశ్రయించింది. ఈ ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం నోటీసులు జారీ చేయడంతో కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయన అభ్యర్థన మేరకు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజు వ్యక్తిగతంగా న్యాయస్థానం ఎదుట హాజరుకానున్నారు.

# రామేశ్వరం కేసులో ఎన్ఐఏ విచారణ ప్రారంభం

**బ్రాండ్ బెంగులూరును దెబ్బతీయొద్దన్న సీఎం సిద్దరామయ్య**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బెంగళూర్ వైట్ ఫీల్డ్‌లో బిజీగా ఉండే రామేశ్వరం కేఫ్ వద్ద ఇటీవల జరిగిన బ్లాస్ట్‌తో ఒక్కసారిగా కలకలం రేగింది. పేలుడు జరిగిన వ్యక్తి కోసం పోలీసు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజీలో ఓ వ్యక్తిని గుర్తించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం ఆధారంగా అతనిని గుర్తిస్తామని పోలీసులు ప్రకటించారు. ఐఈడీ బాంబ్ పేలడం, బెంగళూర్ నడిబొడ్డున ఘటన జరగడంతో జాతీయ భద్రతా సంస్థ రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో ఎన్ఐఏ అధికారులు విచారణ ప్రారంభించారు. రామేశ్వరం కేఫ్ పేలుడుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పేలుడు ఘటనను సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారిస్తున్నారు. పేలుడు ఘటన విచారణను ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదివారం నాడు ప్రకటన చేశారు. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించింది. పేలుడు ఘటనను ఎన్ఐఏకు ఇస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మార్చి 1వ తేదీ శుక్రవారం నాడు రామేశ్వరం కేఫ్ వద్ద పేలుడు జరిగింది. ఓ వ్యక్తి వచ్చి టిఫిన్ ఆర్డర్ చేశాడు. ఫుడ్ తీసుకొని టేబుల్ వద్దకొచ్చాడు. అక్కడ టిఫిన్, బ్యాగ్ వదిలి వెళ్లాడు. ఆ తర్వాతే పేలుడు జరిగింది. సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టింది.బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని, రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసుని జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించాలని బీజేపీ చేసిన వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ప్రస్తుతం సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు జరుపుతోందని.. అవసరమైతే ఈ కేసుని ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. బాంబు పేలుడు లాంటివి చిన్న ఘటనలు కావని.. ఇలాంటి వాటిపై రాజకీయ ప్రేరేపిత ప్రకటనలు చేయడం బీజేపీ మానుకోవాలని గట్టిగా సూచించారు. బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని బీజేపీ చేసిన ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. 'బీజేపీ హయాంలో నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు చోటు చేసుకున్నాయి. మరి దాన్ని ఏమని పిలవాలి? మంగళూరు కుక్కర్ పేలుడు జరిగినప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు? మల్లేశ్వరంలోని బీజేపీ కార్యాలయం ముందే పేలుడు సంభవించినప్పుడు, ఎవరు పాలిస్తున్నారు? అని విరుచుకుపడ్డారు. తాను బాంబు పేలుడు ఘటనకు మద్దతివ్వడం లేదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కానీ.. దీనిపై బీజేపీ రాజకీయాలు చేయడం మానెయ్యాలని ఉద్ఘాటించారు. బాంబు పేలుడు వంటివి సిల్లీ ఘటనలు కావని, ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వాలు ఎప్పుడూ సీరియస్‌గానే చర్యలు తీసుకున్నాయని అన్నారు.

# భారాస,కాంగ్రెస్ ములాఖత్

రాష్ట్రంలో సమ్మక్క-సారక్క పేరు తో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాం. 140 కోట్ల మం ది ప్రజలే నా కుటుంబం. ప్రజల కలల సాకారం కోసం నే ను పని చేస్తా. మోదీ గ్యారంటీ అంటే.. కచ్చితంగా అమల య్యే గ్యారంటీ. దేశంలో 7 మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. అందులో ఒకటి తెలంగాణలో పెడతాం అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. వికసిత్ భారత్ కోసం తమ పార్టీ కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం అనేక కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ పదిహేను రోజుల్లోనే చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. అభివృద్ధికి తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో తెలిపారు. ప్రజలంతా తమ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగం కావాలని పిలుపుచ్చారు. ఇది ఎన్నికల సభ కాదని.. అభివృద్ధి ఉత్సవమని చెప్పారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశామన్నారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 400 సీట్లు గెలవాలన్నారు. తెలంగాణ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా వచ్చే మార్పు ఏమీ ఉండబోదని పెదవి విరించారు. రెండు పార్టీల విధానం ఒక్కటేనని విమర్శించారు. కుటుంబ పాలనలో ఒకటి దోచుకోవడం రెండు అబద్దాలు వ్యాప్తి చేయడమే వారి విధానాలు అని విమర్శలు చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని విమర్శలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తోందని ప్రశ్నించారు మోదీ. కుటుంబ పాలనలో ఉన్న పార్టీలన్నీ ఒక్కటవుతాయని వారిని నమ్మొద్దని ప్రజలకు మోదీ సూచించారు. బీజేపీ మాత్రమే దేశాభివృద్ధి లక్ష్యంతో పాలన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తాను చేస్తున్న పర్యటనలు ఎన్నికలకు సంబంధం లేదన్న మోదీ... తాను వికసిత్ భారత్‌లో భాగమవ్వాలని ప్రజలను కోరేందుకే వస్తున్నట్టు ప్రకటించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వాటిలో చాలా ప్రాజెక్టులు తెలంగాణకు కేటాయించినట్టు వివరించారు మోదీ. రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎం, ఎయిమ్స్ ఇవాళ ప్రారంభంచిన మరికొన్ని ప్రాజెక్టులు అన్నింటిని కూడా ప్రజలకు తెలిపారు. ఆదిలాబాద్‌కు చాలా చరిత్ర ఉందని ఎందరో స్ఫూర్తినిచ్చే నేతలు ఉన్నారని అన్నారు మోదీ. ఇలాంటి ప్రాంతం నుంచే ముర్ము అనే మహిళ రాష్ట్రపతి అయ్యారని తెలిపారు. తెలంగాణలోని గిరిజన నేతల్లో కూడా పేరున్న వాళ్లు ఉన్నారని వివరించారు. రాంజీ గోండు పేరుతో హైదరాబాద్‌లో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని... సమ్మక్క సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ, పసుపు బోర్డు ఇలా చాలా విషయాల్లో తెలంగాణకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపిలు సోయం బాపూరావు, బండి సంజయ్, అర్వింద్, ఈటెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు కుటుంబాన్ని బలిగొన్న అతివేగం

**వేగంగా వచ్చి చెట్టును ఢీకొన్న కారు**

**ముగ్గురు చిన్నారులతో పాటు ఐదుగురు మృతి**

**వనపర్తి(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను శోకసంద్రంలో ముంచుతున్నాయి. ప్రమాదాల్లో అభం శుభం తెలియని చిన్నారులు కూడా మృత్యువాత చెందుతున్నారు. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు మృత్యువాత చెందారు. సోమవారం తెల్లవారుజామున కొత్తకోట వద్ద జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణం సాగిస్తున్న మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సహాయ సహకారాలను అందించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి నిద్ర మత్తు, అతివేగమే కారణంగా తెలుస్తోంది. పోలీసులు కూడా ప్రాథమికంగా ఇదే నిర్ధారించారు. బళ్లారి నుంచి హైదరాబాదుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. కారును నడుపుతున్న వ్యక్తి అత్యంత వేగంగా నడపడంతోపాటు నిద్రమత్తు వల్ల చెట్టును ఢీ కొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో వాసి (1), బుష్రా (2), మరియా (4), ఫాతిమా (50), అబ్దుల్ రెహమాన్ (30) గా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కావడంతో క్షతగాత్రులను, మృత్యదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ప్రమాదానికి గురైన వ్యక్తిగా ఎర్టిగా కారులో 13 మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు..

## అమెరికాలో అవుట్‌డోర్ పార్టీపై కాల్పులు..

**- నలుగురి మృతి**

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. ఓ బహిరంగ వేడుకపై గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు.మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం.. సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటుచేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో అక్కడికి చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందారు. దుండగులు అదే కారులో పరారయ్యారు.

# కేంద్రంతో అనవసరపు ఘర్షణ ఉండదు

వెనకబడ్డాం.. విభజన చట్టంలో 4 వేల మెగావాట్లకు బదులు 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం.. మిగిలిన 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం సహకరించాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్టాభ్రివృద్ధికి ఆటంకమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ తమిళిసై, సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దన్నలా మోదీ సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. ప్రాజెక్ట్‌లో మిగిలిన వాటికి అన్ని విధాలుగా సహకరిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి సాదర స్వాగతం. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. కేంద్రంతో పదేపదే ఘర్షణాత్మకమైన వైఖరితో ఉంటే రాష్ట్ర అభివృద్ధి వెనుకబడుతుంది. రాష్టాభ్రివృద్ధి కార్యాచరణతో ముందుకెళ్తాం. మావైపు నుంచి ఎలాంటి భేషజాలు లేవు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి చెందేందుకు మీ



సహకారం కావాలి. ప్రధానమంత్రి అంటే మాకు పెద్దన్న లాంటివారు. విభజన చట్టంలో నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం. దేశంలో ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధనకు తెలంగాణ సహకరిస్తుంది. కంటోన్మెంట్ రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన స్కైవేల నిర్మాణానికి ఇది ఉపయోగ పడుతుంది. ఆదిలాబాద్‌కు నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి నిర్మించాలి. దీని కోసం భూసేకరణకు కావాల్సిన పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని రేవంత్ అన్నారు. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమిని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు.

# ఎల్ఆర్ఎస్ రద్దు హామీ ఏమైంది?: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామన్న కాంగ్రెస్ హమీ ఏమైందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. రద్దు చేస్తామని భట్టి విక్రమార్క గతంలో చెప్పారన్నారు.నో ఎల్ఆర్ఎస్.. నో టీఆర్ఎస్ అన్నారని గుర్తు చేశారు. భారాస హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు కట్టమంటే రక్తమాంసాలు పీలుస్తున్నామని విమర్శించారన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీజుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తోందని ఆరోపించారు. దీని ద్వారా ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు రాబట్టాలని చూస్తోందన్నారు. గతంలో భట్టి చెప్పినవి ఒట్టి మాటలని అర్థమైందని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# కొలువుల జాతర

అన్నారు. మీ చేతుల్లోనే వారి భవిష్యత్ ఆధారపడి వుందన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే చదివి తాను ఈ స్థాయికి ఎదిగానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియం లోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని చెప్పారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులు, యువత పాత్ర ఎంతో గొప్పది. వారి త్యాగాలు, బలిదానాలతోనే స్వరాష్ట్రం సాకారమైంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే న్యాయం జరుగుతుందని భావించారు. కానీ, కుటుంబ పాలనలో యువత ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల పదవులు ఊడగొడితేనే.. తమకు ఉద్యోగాలు వస్తాయని యువత భావించారు. అనుకున్నట్టే చేయడంతో.. ఇప్పుడు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంమని నిరూపించామని, ఇకముందు మరింతగా వెళ్లేందుకు తమకు ఆశీర్వదిం చాలని అన్నారు. నాకు ఇంగ్లీష్ రాదని కొందరు అవహేళన చేస్తున్నారు. నేను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివా. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ పాఠశాలల్లో చదవలేదు. వేలాది గురుకులాలు నిర్మించామని గత పాలకులు గొప్పగా చెబుతున్నారు. ఎక్కడా వాటికి శాశ్వత భవనాలు నిర్మించలేదు. వసతులు లేని అ÷-దదె భవనాల్లో పేద విద్యార్థులు అవస్థలు పడ్డారు. రేషనైలేజేషన్ పేరిట కేసీఆర్ 6 వేల పాఠశాలలను మూసివేశారు. కులవృతుల వారి పిల్లలు ఆ పనులే చేసుకోవాలని భావించారు. పేదలు గొర్రెలు, బర్రెలు, చేపలు మాత్రమే పెంచాలనట్టుగా వ్యవహరించారు. ఆయన మనవడి పెంపుడు కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్ మీద కేసీఆర్ కేసు పెట్టారని విమర్శించారు. అయితే ఉద్యోగాలు రాక ఆత్మహత్య చేసుకున్న వారు ఎన్ని కేసులు పెట్టాలో చెప్పాలన్నారు. నూతనంగా నియమించిన 5,192 మంది లెక్చరర్లు, టీచర్లు, కానిస్టేబుల్, మెడికల్ సిబ్బందికి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను రేవంత్ రెడ్డి అందజేశారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నా. నేను ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యానంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో అందించిన విద్యనే కారణం. నేను గుంటూరులోనో, గుడివాడ లోనో చదువుకోలేదు.. గుంటూరులోనో, గుంటూరు మరెక్కడో చదువుకున్న కొందరు నాకు ఇంగ్లీష్ రాదని అవహేళన చేస్తున్నారు. చైనా, జపాన్, జర్మనీలో వారికి ఇంగ్లీష్ రాదు. కానీ ప్రపంచంతోనే పోటీపడే అభివృద్ధి, ఉత్పత్తులను ఆయా దేశాలు అందిస్తున్నాయి. ఇంగ్లీష్ అనేది ఓ భాష, ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధికి ఉపయోగపడుతుంది. మా రోజుల్లో నాడు ఉన్న అవకాశాలను పట్టి మేం నేర్చినంత చదువులు నేర్చుకున్నాం. నేడు ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు వచ్చే ఇంగ్లీషును నేర్పండి. మీ దగ్గర చదువుకునే పిల్లలకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేసే పరిస్థితి రావద్దు. మీ దగ్గర చదువుకునే పిల్లలకు మంచి భాషను, భావాన్ని దేశభక్తిని నేర్పండి. వారే రేపటి పాలకులు అవుతారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఇచ్చామని గత పాలకులు చెబుతున్నారు. వాటిలో ఎక్కడైనా మౌలిక వసతులు కల్పించారా? అందుకే మోడల్ గురుకుల పాఠశాల తీసుకురావాలని రూ.25 ఎకరాల్లో కొడంగల్ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నిరుద్యోగులకు మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చా మన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందించే కార్యక్రమం జరుగుతోంది. ఇక్కడి నుంచే ఇందిరమ్మ పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాల జాతర నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో దాదాపు 25 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఇప్పటివరకు అందించారని చెప్పారు. గతంలో సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం కొట్లాడేవారు.. ఇప్పుడు ప్రతి వారం ఏదో ఒక ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లపాటు గ్రూప్ 1 కి సంబంధించి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు.

# ప్రశ్నలడగడానికి లంచం అడుగుతారా!

దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా లేదా వారికి రక్షణ ఉంటుందా అనే అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వం లోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి కీలక తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో జేఎంఎం ఎంపీగా ఉన్న శిబు సోరెన్ సహా ఇదే పార్టీకి చెందిన మరో నలుగురు ఎంపీలు లంచాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీరి మద్దతుతో మైనార్టీలో ఉన్నప్పటికీ పీవీ ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తర్వాత సోరెన్ సహా ఐదుగురు ఎంపీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్లగా.. సోరెన్ బృందానికి ఊరట లభించింది. ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు నిస్తూ 1998లో అప్పటి ధర్మాసనం తీర్పు వెలువరించింది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రశ్నలకైనా, ఓటుకైనా లంచాలు తీసుకుంటే విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. 1998లో పీవీ నరసింహారావు కేసులో ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తాజాగా సరికొత్త తీర్పు ఇచ్చింది. చట్టసభల సభ్యుడు లంచం ఇవ్వడం ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తుం దని, లంచాలు తీసుకోవడం నేరమని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు పేర్కొంది. శాసన అధికారాల ఉద్దేశ్యం, లక్ష్యం తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. అధికారాలు సమిష్టిగా చట్టసకు ఉంటాయని స్పష్టం చేసింది. ఆర్టికల్ 105/194 సభ్యులకు నిర్భయ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తోందని తెలిపింది. అవినీతి, శాసనసభ్యుల లంచం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పనితీరును నాశనం చేస్తోందని తెలిపింది. రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయడానికి లంచం తీసుకుంటున్న ఎమ్మెల్యేలు అవినీతి నిరోధక చట్టం కింద కూడా బాధ్యుల వుతారని సుప్రీంకోర్టు తెలిపింది.

**వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్న మోడీ**

చట్టసభ సభ్యుల అవినీతిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్‌ఖాతాలో స్పందించారు. 'గౌరవ సుప్రీం కోర్టు అద్భుతమైన తీర్పును ఇచ్చింది. అది భవిష్యత్తులో స్వచ్ఛమైన రాజకీయాలకు కారణమై.. వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు. ఈ పోస్టుకు సుప్రీం తీర్పునకు సంబంధించిన కథనాన్ని జత చేశారు. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వకూడదని నేడు సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఎంపీలు, ఎమ్మెల్యేల లంచాల కేసులో సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. లంచం కేసులో చట్టసభల సభ్యులకు మినహాయింపు లేదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రశ్నలకైనా, ఓటుకైనా డబ్బులు తీసుకుంటే విచారణ ఎదుర్కోవాల్సిందేనని తీర్పును వెలువరించింది. ఏకగ్రీవ తీర్పు చెప్పిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం.. చట్టసభల్లో ప్రశ్నలకు డబ్బులు తీసుకుంటే.. ప్రజాప్రతినిధులు విచారణ నుంచి తప్పించుకోలేరని పేర్కొంది. 1998లో ఇదే కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన.. తీర్పును కొట్టేస్తూ సుప్రీం బెంచ్ తీర్పును వెలువరించింది. సీతా సోరెన్ వర్సెస్ కేంద్రప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. పీవీ నరసింహారావు కేసులో 1998 నాటి సుప్రీంకోర్టు తీర్పును, సోమవారం ధర్మాసనం కొట్టేసింది.. చట్టసభల్లో సభ్యులు డబ్బులు తీసుకున్నా, విచారణకు మినహాయింపు ఉంటుందని అప్పట్లో సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. రాజ్యాంగంలోని 105(2), 194 (2) ఆర్టికల్స్ ప్రకారం చట్టసభ సభ్యులకు ప్రివిలేజ్ విషయంపై సుప్రీంకోర్టు ఇవాళ భాష్యం చెప్పింది. పార్లమెంటులో ఓటింగ్ కోసం లంచం తీసుకున్నందుకు ఎంపీలు/ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపునిస్తూ 1998లో ఇచ్చిన తీర్పును బెంచ్ ఏకగ్రీవంగా తిరస్కరించింది. పీవీ నరసింహారావు కేసులో తీర్పుతో విభేదిస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతి, లంచాలు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును నాశనం చేస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసు కెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్టాభ్రివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరిం చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తె లంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అం దిస్తున్న ప్రధానమం త్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండంలో యూరియా కంపెనీని మోదీ ప్రారంభించారని తెలిపారు. వరంగల్‌లో వ్యాగన్ తయారీ కంపెనీకి శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు, తెలంగాణ నుంచి మూడు వందేభారత్ రైళు ప్రారంభించారన్నారు. రాష్టాభ్రివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జిల్లాకు చేరుకున్న ప్రధానికి ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వ హించిన సభలో మోదీ పాల్గొన్నారు. భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**రోడ్లు & భవనాల శాఖకార్యాలయము,**

e-procurement Notice NO.7/AEE/PA to EE/EE/2023-24 Dt: 28.02.2024

1.ములుగు జిల్లాలో ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంకింద ఒకపనికి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను ఈ-మార్కెట్‌ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుంచి తేది: 04.03.2024 సా॥4 గం॥నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పై పనులకు టెండర్లు స్వీకరించు చివరితేది: 11.03.2024 సా॥ 3.30గం॥ల వరకు. మిగతా వివరాలకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా https://tender.telangana.gov.in

**సం/- డిస్ట్రిక్ట్ (ఆర్ & బి) ఆఫీసర్( ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు) (ఆర్&బి) డివిజన్, ములుగు**

DIPR No.2896-DP/CL/ADVT/1/2023-24

# 'డబుల్' కష్టాలు

- గత ప్రభుత్వంలో మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ కల్పన సున్నా
- ఎన్నికల హడావిడిలో మంజూరైన లబ్దిదారులకు షాకిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మంజూరైన ఇళ్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు..
- అయోమయంలో లబ్ధిదారులు
- ఇందిరమ్మ ఇండ్లకోసం తిరిగి దరఖాస్తు చేసుకున్న వైనం



**బయ్యారం, మార్చి 4 (జనంసాక్షి) :** పేదల సొంతింటి కల నెరవేరాలంటే కష్టసాధ్యమనే చెప్పాలి ప్రస్తుత రాష్టంలోని పల్లెల పరిస్థితి.అదృష్టం వరించినట్లే చేసి వెక్కిరించినట్లైంది గృహలక్ష్మి అర్హుల పరిస్థితి.చేసేదేమీ లేక మళ్ళీ కొత్త ప్రభుత్వం లో దరఖాస్తు సమర్పించి ప్రభుత్వం ఇచ్చే ఇళ్ళు కోసం ఎదురుచూస్తున్నారు.ఇలా బయ్యారం మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకోసం డబుల్ కష్టాలు పడుతున్నవారి నిరీక్షణ పై జనంసాక్షి ప్రత్యేక కథనం...పదేళ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అంటూ ఊరించారే తప్ప బయ్యారం మండల కేంద్రంలో ఒక్కటంటే ఒక్కటి కూడా రెండు పడకల ఇళ్ళు మంజూరవలేదంటే స్థానిక నాయకుల పనితీరు ఏ స్థితిలో ఉందో అర్ధమౌతుంది.ఈలెక్కన బయ్యారం మండల కేంద్రంలో పేదవారే లేరని నిర్ధారించారేమోగానీ బయ్యారం,జగ్గు తండా ఇంకా కొన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ మంజూరవకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే మండలంలోని రామచంద్రపురం, గౌరారం,జగత్రావ్ పేట,బాలాజీపేట, వెంకట్రాంపురం తదితర గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల హడావిడి లో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం క్రింద మంజూరైన ఇళ్ళను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసింది. గృహలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా అర్హులకు కాకుండా వారి అనుచరులకే ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నుండి వెలువడిన మంజూరు ఉత్తర్వులను సైతం నిలిపివేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.అయితే సొంతింటి కల సాకారమైందని సంతోషించిన లబ్దిదారులకు ఆనందం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రాకరాక ప్రభుత్వం నుండి వచ్చిన లబ్ధిని లాక్కున్నారని ఆరోపిస్తున్నారు.గృహలక్ష్మి పథకం లో క్షేత్ర స్థాయిలో ఎన్నో అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలకే గృహలక్ష్మి పథకం వర్తించేలా చేశారనే ఆరోపణలు ఎదురైన నేపథ్యంలో మండలంలోని పలువరి లబ్ధిదారులు మంజూరు పత్రాలు రద్దయ్యాయి.కాగా గత ప్రభుత్వం లో ఉన్న గ్రామస్థాయి నాయకులే ప్రస్తుత అధికార పక్షం వైపు ఉన్నప్పుడు ఇప్పుడు మాత్రం అవకతవకలు జరగవనే హామీ ఏంటని బాధితుల నుండి ఆవేదన కనబడుతుంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల అర్హులను ఎంపిక చేయడానికి గ్రామ కమిటీ లను నియమించి తద్వారా ఇందిరమ్మ గృహ కల్పనకు మార్గం సుగుమం అయ్యేలా పక్కా ప్రణాళిక లో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి కేవలం మూడులక్షలే చెల్లిస్తారని,ఇందిరమ్మ ఇళ్ళు పథకం లో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు చెల్లిస్తారంటూ ప్రచారం చేసి కాంగ్రెస్ అభయ హస్తం లో ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించి అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు అధికారులు. అయితే మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో గత ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్ నుండి మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు తిరిగి అభయ హస్తం పేరుతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ మరొకసారి తమకు అదృష్టం వరిస్తుందో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా రెండు రెండు సార్లు దరఖాస్తు చేసుకుంటూ డబుల్ కష్టాలు పడుతున్నారానడంలో అతిశయోక్తి లేదు.



# నర్సింగ్ ఆఫీసర్స్ వేతన స్కేళ్లను స్థిరీకరించాలి

**తెలంగాణ నర్సస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయమ్మ, మరియమ్మ**



**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** నర్సింగ్ ఆఫీసర్స్ వేతన స్కేళ్లను స్థిరీకరించాలని తెలంగాణ నర్సస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయమ్మ, మరియమ్మ కోరారు. సంఘం ఆధ్వర్యంలో వేతన సవరణ సంఘం చైర్మెన్ శివశంకర్‌ను కలిసి రాష్ట్రంలోని నర్సింగ్ ఆఫీసర్స్‌కు, వివిధ హోదాల పరంగా అందరూ స్కేలు పొందే విధంగా వేతన స్థిరీకరణ చేయాలని వినతి పత్రం సమర్పించారు. వైద్యారోగ్య శాఖలో నర్సింగ్ ఆఫీసర్స్ వివిధ హోదాలలో పనిచేస్తున్నారని, నర్సింగ్ ఆఫీసర్స్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, డిప్యూటీ నర్సింగ్ సుప్రిండెంట్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్, మిడ్వైఫరి టుటర్, సిస్టర్ టుటర్, నర్సింగ్ టుటర్ గ్రేడ్-2,నర్సింగ్ టుటర్ గ్రేడ్-1, అసిస్టెంట్ ప్రొటసర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ప్రిన్సిపాల్ నర్సింగ్ టుటర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్, హెల్త్ నర్సింగ్ ( అడ్మిన్), డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్, గెజిటెడ్ హోదా ఉన్న డిప్యూటీ నర్సింగ్ సుప్రిండెంట్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్‌కు రవాణా సౌకర్యం అలవెన్స్ కల్పించాలని కోరారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించాలని, రిస్క్ అల్వెన్స్, గత పీఆర్సీ లో ఏ అలవెన్స్ కూడా పెంచలేదని, కనీస నిత్యావసర ధరలు, ఇంటి అద్దెలు పెరినందువలన ప్రస్తుత పరిస్థతుల అనుగుణంగా అలవేన్స్ పెంచాలి అని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నర్సింగ్ ఆఫీసర్ సుబ్బమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సురేఖ, నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మన్ రూడవత్, నర్సింగ్ ఆఫీసర్ క్రిష్ణ బానవత్, నర్సింగ్ ఆఫీసర్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ భోజనం



**మల్లాపూర్, మార్చి 4 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికాల పాఠశాలలో సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలోని మౌలిక వసతులని పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలతో వసతుల గురించి వివరంగా తెలుసుకుని అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ చేశారు. ఆయన వెంట జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

# పద్మజ సంతాన సాఫల్య కేంద్రాన్ని సీజ్ చేయండి

- మోసపోయిన బాధితుల డబ్బులు తిరిగి చెల్లించాలి
- ఆసుపత్రి పై సమగ్ర విచారణ జరిపించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణ పెల్లి యుగంధర్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనం సాక్షి) :** అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో ఉన్న ఐవిఎఫ్ సెంటర్ లను తనిఖీలు చేయాలనీ, పద్మజ సంతాన సాపల్య కేంద్రాన్ని సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఫమేళ సత్పతికు ఏఐవైఎఫ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణ పెల్లి యుగంధర్‌లు మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ఐవీఎఫ్ సెంటర్‌లపై, వారి అక్రమాలపై జిల్లా వైద్యాధికారి సమక్షంలో తనిఖీలు చేయాలనీ, పద్మజ సంతాన సాపల్య కేంద్రాన్నిసీజు వేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా పేరుపాలెం గ్రామ వాసి తిరుమని నాగలక్ష్మి వైద్యం కోసం పద్మజ ఆసుపత్రికి వస్తే నిలువు దోపిడీ చేసి లక్షల రూపాయలు తీసుకుని బెదిరించి పంపడం పట్ల ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

పద్మజ సంతాన సాఫల్య కేంద్రం యాజమాన్యం సంతానం లేని వారికి పిల్లలు సంతానం కల్పిస్తామని చెప్పుతూ 2లక్షల నుండి 10లక్షల వరకు బాధితుల నుండి వసులు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క నెల రోజుల పార్మసి మందులకు 50వేల నుండి 70వేలు బిల్లు తీసుకోవడం దుర్మార్గమని ఇంత దోపిడీ రాష్ట్రములో ఎక్కడ లేదని విమర్శించారు. కనీస అర్హత లేని కొంత మంది డాక్టర్లు, సిస్టర్లు ఇతర సిబ్బంది ఉన్నారని హాస్పటల్ ఫార్మసీలో కనీస అనుభవం లేని వ్యక్తిని పెట్టుకుని మందులు ఇస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మజ సంతాన సాఫల్య కేంద్రం హాస్పిటల్ భర్త వినయ కుమార్ మాజీ నక్సలైట్ ను నా గురించి మీకు తెలియదు మీ అంతు చూస్తాను అంటూ బెదిరిస్తున్నారని ఆక్రోసం వ్యక్తం చేశారు. ఇలాంటి బెదిరింపులకు ఎవ్వరు భయపడరని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పద్మజ సంతాన సాఫల్య కేంద్రం మోసపోయిన బాధితులందరు జిల్లా వైద్యాధికారి కి పిర్యాదు చేయాలనీ, పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టాలని పిలుపునిచ్చారు. పిల్లలు అవడానికి ఐవిఎఫ్ టెస్ట్ కోసం, ల్యాబ్, ఫార్మసీ ఇతర ఖర్చులు ఎంత అవుతున్నాయో సమగ్రంగా విచారణ చేయాలనీ ప్రభుత్వ యంత్రంగానికి సూచించారు. పిల్లలు లేని వారికి పిల్లలు అయ్యేలా చేస్తామని ఆశ పెట్టడం ఆర్ఎంపీలు, పిఆర్ ల ద్వారా బాధితులను హాస్పటల్‌కు తెప్పించుకొని డబ్బులు కట్టించుకోవడం అన్యాయమన్నారు. పద్మజ హాస్పటల్ అనుమతులు తీసుకునే ముందు, తనిఖీలప్పుడు లేదా హాస్పటల్ రెన్యువల్ చేసుకునే ముందు హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బందిని డాక్టర్లని ఇతరులని సర్టిఫికెట్లు డీఎంహెచ్ఓ సబ్మిట్ చేస్తామని అన్నారు.

# రామగుండం మేయర్ కాంగ్రెస్‌లో చేరిక


- మరికొందరు కార్పొరేటర్లు కూడా..

**గోదావరిఖని, మార్చి 4, (జనం సాక్షి):** రామగుండం కార్పొరేషన్ మేయర్ (టీఆర్ఎస్) డాక్టర్ బంగి అనీల్ కుమార్, 18 మంది కార్పొరేటర్లు (టీఆర్ఎస్) గాంధీభవన్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ఐటీ అండ్ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ,ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి దీపాదాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 13.65 కిలోల బంగారం పట్టివేత





**శంషాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** విదేశాల నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకున్న ప్రయాణికుల నుంచి సోమవారం కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించిన భారీ ఎత్తున బంగారం స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 28 మంది కి సంబంధించిన వివిధ రకాల కేసులలో 13. 65 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ 6.03 కోట్ల విలువ ఉంటుందని అధికారులు అంచనా. నిందితులు బంగారాన్ని వివిధ రూపాల్లో స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డారు కడుపులో మలద్వారం హార్డ్ వేర్ సామాగ్రిలో మెర్క్యూరీ కోటెడ్ చైన్స్ లా మార్చుకుని ఎయిర్పోర్టుకు తీసుకొని వస్తుంటే తనిఖీల్లో పట్టుబడ్డారు . నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కస్టమ్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు

- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ
- 84.32 కోట్లతో 2024 - 25 బడ్జెట్ అంచనాలు




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించిన 2024-25 ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో పలు పనులకు సంబంధించిన అంశాలకు సమావేశం ఆమోదం తెలిపిందని జిందం కళ అన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు మంచినీటి సరఫరా నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధుల కేటాయింపు జరిగినట్లు తెలిపారు. కేటాయింపుల్లో మిగిలిన నిధులను విలీన గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఖర్చు చేయరున్నామని అన్నారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ పి. గౌతమి అర్థవంతమైన బడ్జెట్ రూపకల్పన చేసిన పాలకవర్గాన్ని అభినందించినట్లు చైర్ పర్సన్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# భవ్య, వైష్ణవి హత్యల బాధ్యులను శిక్షించే వరకూ పోరాటం

- నేడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

**హైదరాబాద్, మార్చి 4 (జనంసాక్షి) :** భవ్య, వైష్ణవి హత్యలకు బాధ్యులను శిక్షించే వరకూ పోరాడుతామని చైతన్య మహిళా సంఘం కన్వీనర్ బి.జ్యోతి అన్నారు. గత నెల 3న భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో భవ్య, వైష్ణవి మృతిని ప్రభుత్వం ఆత్మహత్యగా చిత్రీకరించి అనుమానస్పద మృతి కేసుగా నమోదు చేసిందని, విద్యార్థినులు నిజంగా ఆత్మహత్య చేసుకుని ఉండి ఉంటే సూసైడ్ నోట్‌లో 'మా వార్డెన్' అని పలుమార్లు ఎందుకు రాశారని ప్రశ్నించారు. ఆత్మహత్య చేసుకునే వాళ్ళు ఎవరైనా తల్లిదండ్రులను క్షమించమని రాస్తారని, అలా కాకుండా వార్డెన్ శైలజ ఏమీ అనొద్దని ఎందుకు రాశారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ లెటర్ అమ్మాయిలు రాయలేదని, ఎవరో రాయించి పెట్టారని, ఇది నూటికి నూరుపాళ్లు ఆత్మహత్యకాదని, హ్యాండ్ రైటింగ్ వారిది కాదని తెలిపారు. ఆత్మహత్య చేసుకుని ఉంటే భవ్య, వైష్ణవి శరీరాలపై గాయాలు ఎందుకుంటాయని ప్రశ్నించారు. సిగరెట్‌తో కాల్చిన గుర్తులు, పళ్లతో కొరికిన గుర్తులు వీరి శవాలపై చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయని, చనిపోయే రోజు సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు వీరు హాస్టల్ లో లేరని, ఆ సమయంలో వీళ్ళపై లైంగిక దాడి కూడా జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నింటిని సమగ్ర న్యాయ విచారణ జరిపి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తోనే నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బహుజన సేన నాయకులు వాసు కె యాదవ్ అధ్యక్షతన జరిగే ఈ మహాధర్నాలో రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, ఎమ్మెల్సీ కోదండరాం, హైకోర్ట్ అడ్వకేట్ కదిరే కృష్ణ, పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య పాల్గొంటారని తెలిపారు. ఈ ధర్నాలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు ,మహిళా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, దళిత సంఘాలు పాల్గొంటాయని, ప్రజలందరూ ఈ ధర్నా లో పాల్గొనాల్సిందిగా కోరారు.

# ప్రజావాణి అర్జీదారులకు పరిష్కార మార్గాలు చూపాలి

- జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 4 (జనం సాక్షి) :** ఎంతో బాధ, ఆవేదనతో వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదీదారులను ప్రేమ, ఆప్యాయతతో పలకరించి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి 72 వినతులను స్వీకరించారు. ఇందులో భూ సమస్యలకు సంబంచించి 35 ఇళ్లకు సంబంధించి 7, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 13 వినతులు వచ్చాయని. అదేవిధంగా ఉద్యోగాల కోసం 5, పోలిసు, మునిసిపాలిటీ శాఖలకు సంబంధించి 3 చొప్పున, గిరిజన సంక్షేమం, మద్య నిషేధం, డీఆర్డీ ఓ, లీడ్ బ్యాంక్ లకు సంబంధించి ఒక్కొక వినతిని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ కొలతలు, ధరణి, భూ సమస్యలకు సంబంధించి అధికంగా వినతులు వస్తున్నాయని, మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి తక్షణమే పరిష్కరించాలని, వాజ్యానికి సంబంధించిన సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని అంతేగాని తరచూ అదే సమస్యలకు ప్రజావాణికి వచ్చేలా చేయరాదని హితవు చెప్పారు.పిల్లలు తమ సంరక్షణ చూడడంలేదని, బ్యాంకు లోన్ మంజూరు చేయాలని, స్కూటీ కావాలని దివ్యంగులు వినతిపత్రాలు సమర్పించారు.

# డీ - 83 కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ డీ - 83 కాల్వ క్రింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా పెద్దపల్లి మండలం రంగాపూర్, కమాన్ పూర్ మండలం గుండారం , రామగిరి మండలం బేగంపేట గ్రామాల్లో ఉన్న డీ 83 కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. నీరు వృధా కాకుండా సమర్ధవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. డి 83 కాల్వ కింద 5వ తడి సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు ప్రాంతాలైన మంథనికి సాగునీరు అందకపోవడంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి చొరవచే మరింత నీరు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం సాగునీరు మంథని ప్రాంతానికి చేరిందని, రానున్న 18 గంటల పాటు వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరు అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు తడులలో సైతం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రైతుల పొలాలు ఎక్కడా కూడా ఎండి పోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈలు మంథని - బల రామయ్య, పెద్దపల్లి -శ్రీనివాస్, డి ఈ లు రమేష్, రాజేందర్, రామగిరి మండల వ్యవసాయ అధికారి భూక్య మోహన్ తో పాటు కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్టాలిన్ ఓ సోషలిస్ట్ శక్తి



*రష్యాలో కమ్యూనిస్టు విప్లవజ్వాలలని రగిలించి, రష్యన్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం చేసిన విప్లవ యోధుడు. మార్క్ లిస్ట్ సిద్ధాంతాలను అధ్యయనం చేసి రష్యాలో సామ్యవాద సిద్ధాంతాన్ని అమలుపరచిన అపారమైన పరిపాలన అనుభవజ్ఞుడు స్టాలిన్. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థకి ప్రవేటీకరణకి స్వస్తి చెప్పి, కమ్యూనిజం స్వామివాదం సిద్ధాంతాలకు పునాదులేసినటువంటి పరిపాలకుడు స్టాలిన్.*

జోసెఫ్ విస్సారియోనోవిచ్ స్టాలిన్ 1878 సంవత్సరంలో జార్జియాలోని గోరిలో ఒక పేద కుటుంబంలో జన్మించాడు. తల్లి ప్రోత్సాహంతో అతను ఒక సెమినార్లో క్రిస్టియన్ ఆధ్యాత్మిక విద్యను చదువుకున్నప్పటికీ అతనికి మతానికి సంబంధించిన విద్య ఇష్టం లేకపోతే 1899వ సంవత్సరంలో సెమినార్ నుంచి బయటకు వచ్చి కార్లు మార్క్స్ బుక్స్ ని బాగా చదివి సామ్యవాద భావాలను వృద్ధి చేసుకొని రష్యన్ సోషలిస్టు ఉద్యమంలో భాగస్తుడయ్యాడు. 1905లో స్టాలిన్ మొదటిసారిగా రష్యన్ జార్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధంలో పాల్గొన్నారు. 1906 కెటేవాన్ స్వానిజే యువతని వివాహం చేసుకున్నప్పటికీ ఆమె మరణానంతరము 1907 నుంచి స్టాలిన్ పూర్తి జీవితాన్ని రష్యా విప్లవానికి రష్యాని పరిపాలించడానికి అంకితం రష్యన్ సివిల్ వార్ స్టాలిన్ నేతృత్వంలో రష్యన్ కమ్యూనిస్టు విప్లవం విజయవంతమై రష్యా మొదటి ప్రపంచ యుద్ధం నుంచి తప్పుకొని రష్యా ఆర్థిక ఎదుగుదలకు బాటలు వేసిన లెనిన్ బాటలోనే నడిచాడు స్టాలిన్.లెనిన్ మరణం తరువాత, స్టాలిన్ తన ప్రత్యర్థులను ఓడించి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ యొక్క నాయకుడిగా అవతరించాడు. అతను వేగవంతమైన పారిశ్రామికీకరణ సమిష్టికరణ కార్యక్రమాలను ప్రారంభించాడు, దీని ఫలితంగా లక్షలాది మంది ప్రజల మరణం సంభవించింది. అతను రాజకీయ అణచివేతలను కూడా ప్రారంభించాడు. దీనిలో లక్షలాది మంది ప్రజలు శిబిరాలకు పంపబడ్డారు. కొంతమంది కాల్చివేయబడ్డారు. 1924 రష్యా అధ్యక్షుడిగా పదవి చేపట్టిన తర్వాత మార్క్స్ సిద్ధాంతాన్ని బలంగా ప్రచారం చేశారు. సోవియట్ యూనియన్‌ను బలంగా చేయడమే తన లక్ష్యమని భావించాడు. స్టాలిన్ రష్యాలో ఉన్న భూమి మొత్తాన్ని సమీకరించి సమిష్టి వ్యవసాయాన్ని ప్రోత్సహించాడు. అనేక పరిశ్రమలను స్థాపించి బొగ్గు ఇంధనం స్టీలు ఉత్పత్తులను పెంచి రష్యాన్ని అత్యంత వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేశాడు. 1930 వ సంవత్సరంలో పరిపాలనాపరమైన విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ రష్యా అభివృద్ధిలో స్టాలిన్ తనదైన చరిత్ర సృష్టించాడు 1940 కాలంలో ప్రపంచం మొత్తం ఆహార ఉత్పత్తిలో 40% సోవియ్రస్య భాగస్వామ్యం అంటే రష్యాని వ్యవసాయపరంగా ఏమేరకు అభివృద్ధి చేశారు స్టాలిన్ పరిపాలనబట్టి అర్థం అవుతుంది. 1939-45 మధ్యకాలంలో జరిగిన రెండో ప్రపంచ యుద్ధాన్ని విజయవంతంగా ఎదుర్కోవటంలో స్టాలిన్ ప్రముఖ పాత్ర వహించారు నాటి నాజీ సైన్యాన్ని ఎదుర్కొని నాజీలో రష్యన్ పంట భూములు మీద చేసిన విధ్వంసక దాడులను తిప్పి కొట్టి రష్యా పంట భూములను పరిరక్షించుటలో ప్రముఖ పాత్ర వహించాడు స్టాలిన్. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలోనే ఒక సూపర్ పవర్ ఆర్థిక వ్యవస్థగా రష్యాని తీర్చిదిద్దాడు స్టాలిన్. 1945 నుంచి 1991 వరకు నాలుగు దశాబ్దాలుగా రష్యా ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా సూపర్ పవర్ ఉన్న స్వామివాద దేశంగా ప్రపంచంలో నిలబడిందంటే అందుకు పునాదులు వేసింది స్టాలిన్ అని చెప్పుటలో ఎలాంటి సందేహము లేదు.

స్టాలిన్ సోవియట్ యూనియన్ ను ఒక వ్యవసాయ సమాజం నుండి ఒక శక్తివంతమైన పారిశ్రామిక శక్తిగా మార్చడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు. అతను రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాల విజయానికి కూడా కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని పాలన భయానకమైన హింస మరియు అణచివేతలతో ముడిపడి ఉంది.వివాదంస్టాలిన్ చరిత్రలో అత్యంత వివాదాస్పద వ్యక్తులలో ఒకడు. అతని పాలన యొక్క హింస, అణచివేతలను చాలా మంది ఖండిస్తున్నారు. అయితే, ఇతరులు అతన్ని సోవియట్ యూనియన్ ను ఒక ఆధునిక శక్తిగా మార్చడంలో ఒక ముఖ్యమైన నాయకుడిగా చూస్తారు.స్టాలిన్ 20వ శతాబ్దంలో ఒక ముఖ్యమైన వ్యక్తి. అతను సోవియట్ యూనియన్ మరియు ప్రపంచంలో శాశ్వత సామ్యవాద దేశంగా రష్యాని తీర్చిదిద్దరు స్టాలిన్ చిరస్మ రణీయుడు. నేటికీ రష్యా పెట్టుబడి దారి ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలతో పోటీ పడు తూ అభివృద్ధి పథంలో నడుస్తుంది అంటే దీనికి కారణం స్టాలిన్ చేసిన పరిపాలనాపరమైన విధానాలు రష్యాతోపాటు అనేక ప్రపంచ దేశాలు గుర్తించటం రష్యాన్ సామ్యవాదానికి కమ్యూనిజానికి కార్లు మార్క్స్ సిద్ధాంతాలకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఒక సోషలిస్ట్ శక్తి స్టాలిన్.


**(మార్చి 5 స్టాలిన్ వర్ధంతి సందర్భంగా..)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# సింగరేణి 'వీరుడు'

*ఇటీవల పి. చంద్ రాసిన 'వీరుడు 'నవల చదువుతుంటే గతం గుర్తుకు వచ్చి కళ్ళలో నీళ్లు తిరిగినవి. కాసేపటి దాకా మనిషిని కాలేకపోయాను. ఎందుకంటే ఆనాటి సంఘటనకు నేను ఎందరో ప్రత్యక్ష సాక్షుల్లో, ఒక సాక్షిని.సంఘటనకు యధా తధాంగా అప్పుడు 'ఆంధ్రజ్యోతి' లో రాసిన విలేఖరి ని, పలు మార్లు ఆ వీరుడి ఇంటర్వ్యూ లు రాసినవాడిని! అందుకే 'వీరుడు' నవల మీద సమీక్ష రాయాలనిపించింది!చందు రచనల్లో వక్రీకరణలకు తావు లేదు! ఆ రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోలీస్ ల అరాచక చర్య, రాక్షస చర్య అది!సింగరేణి కార్మిక సమాఖ్య నాయకుడు రమాకాంత్ ఎన్ కౌంటర్ సంబంధించిన సంఘటనకు అక్షర రూపం చారిత్రక వాస్తవం ఆ సంఘటన జరిగి అప్పటికే 20 సంవత్సరాలు గడిచింది.*




23 జూన్ 1996లో సింగరేణిలోని శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కాలనీలో ఒక కార్మికుని ఇంట్లో రక్షణ తీసుకున్న సికాస నాయకుడు మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ అశోక్ అలియాస్ రమాకాంత్ ఉన్నాడని సమాచారం తెలిసి ఎస్పీ నాయకత్వంలో వంద మంది సాయుధ పోలీసులు చుట్టుముట్టి దాదాపు 16 గంటల పాటు దాదాపు 30 వేల జనం ముందు సుదీర్ఘంగా ఎన్ కౌంటర్ సాగింది. జర్నలిస్టులుగా మేము ఎన్ కౌంటర్ ఆపడానికి చేసిన ప్రయత్నం విఫలమైంది. లొంగదీసుకునేందుకు అవకాశం ఉండి కూడా పోలీసులు ఆయన్ని చంపటమే లక్ష్యంగా కాల్పులు జరిపిండ్లు. ఇంట్లో బందీ అయిపోయిన రమాకాంత్ విరోచితంగా ప్రతిఘటించి ఇద్దరు పోలీసులను హతమార్చి మరో ఇద్దరిని తీవ్రంగా గాయపరిచిండు చివరికి పోలీసులు ఇంటిపై కప్పుకు రంధ్రాలు చేసి వేలాదిమంది జనాల కోపవేశాలతో నినదిస్తుండగానే డ్రమ్ముల కొద్దీ పెట్రోల్ పోసి రమాకాంత్ ను సజీవ దహనం చేసిండ్లు.

## విలేఖరి దృష్టి కోణం!

వీరుడు నవల చదువుతుంటే ఆనాటి సంఘటనలు ప్రత్యక్షంగా పాల్గొన్న అనుభూతి కలుగుతుంది నవలంతా ప్రత్యక్ష సాక్షి అయిన ఒక విలేఖరి దృష్టి కోణంలో సాగుతుంది. ఇంట్లో చిక్కుబడిపోయిన రమాకాంత్ చుట్టే కదంతా సాగుతుంది. ఆయన ఎక్కడ ఒక మాట అయినా మాట్లాడు ఒకవైపు ఎన్ కౌంటర్ జరుగుతున్నా ప్రత్యక్షంగా వారిస్తూనే మరోవైపు శకలాలు శకలాలుగా వచ్చే జ్ఞాపకాల రూపంలో విప్లవోద్యమ నేపథ్యాన్ని సమ్మిరెడ్డి త్యాగమయ విప్లవ జీవితాన్ని ఆవిష్కరిస్తాడు. ఆనాటి సంఘటనకు ప్రత్యక్ష సాక్షులైన జనం ఆవేదనలు ఆక్రోషాన్ని కోపంతో చేసే నినాదాల హోరులో మనం కలగలిసిపోతాం నవల చదవడం ప్రారంభించింది మొదలు ముగింపు వరకు గుక్కతిప్పుకొనివ్వదు. ఇది రచయిత సాధించిన పరిణతికి నిదర్శనం.

135 ఏండ్ల సింగరేణి చరిత్రలో బొగ్గు పెల్లలకు కార్మికుల నెత్తురంటని రోజుందా! భూమి పొరల్లో వందల అడుగుల లోతున ఊపిరి ఆడని గర్మి ప్లేసుల్లో గుక్కెడు గుక్కెడు నీళ్ల తాగుతూ బొగ్గు చేసి లోకానికి వెలుగు పంచే కార్మికుల బ్రతుకు మాత్రం చీకట్లో గడిచిపోతాయి. చాలీచాలని జీతాలు మురికి కూపాలాంటి బస్తీలలో వసతులు నోచుకోకుండా తెల్లారిపోతుంది.

ఈ దుర్భర పరిస్థితిలో సింగరేణి కార్మికులను పోరాట పథంలో నడిపించింది. అది నిజాం కాలం నాటి తొలినాట కార్మిక ఉద్యమం. స్వాతంత్ర్య అనంతరం కూడా మారని బ్రతుకుల గురించి 70వ దశకంలో సాగిన విప్లవ కార్మికోద్యమం లేదా నిన్న, మొన్నటి తెలంగాణ ఉద్యమం వరకు సింగరేణి కార్మికులు తరతరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు. కార్పొరేట్ దోపిడీ తీవ్రమైపోయి కార్మికుల హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నా ప్రస్తుత తరుణంలో వారి పోరాటం ఇంకా మిగిలే ఉంది.

వీరుడు నవలలోని కథానాయకుడు మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ రమాకాంత్ కళ్యాణిఖనీ 5ఏ ఇంక్లైన్ లో మాతోపాటు కార్మికుడిగా పనిచేసేవాడు. అన్యాయాన్ని సహించని ఆయన వ్యక్తిత్వం కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసే స్వభావం క్రమంగా అతని సికాస నాయకున్ని చేసింది. విప్లవోద్యమంపై ప్రభుత్వ నిర్బంధకాండ తీవ్రమైన నేపథ్యంలో ఆయన పూర్తి కాలం కార్యకర్తగా భార్య పిల్లలను వదిలి అజ్ఞాత జీవితంలోకి వెళ్లిపోయాడు. అలా ఆయన దాదాపు 13 సంవత్సరాలు విప్లవోద్యమ నాయకునిగా తీవ్ర నిర్బంధాల మధ్య చావు అంచున నిలబడి అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. 4, 5వ వేజ్ బోర్డు సాధన కోసం సికాస నిర్వహించిన చారిత్రాత్మక సమ్మె పోరాటాలకు ఆయన ప్రత్యక్షంగా నాయకత్వం వహించాడు.

## అసమాన్యుని చరిత్ర

విప్లవోద్యమం సామాన్య మానవులను అసమాన్యులుగా చేస్తుంది. సమస్త అన్యాయాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసే యోధులుగా తీర్చిదిద్దుతుంది. మాదిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ రమాకాంత్ ఒక పేద రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన వాడు బ్రతుకుతెరువు వెతుక్కుంటూ వచ్చి బొగ్గు గని కార్మికులుగా మారిన వేలాది మంది యువకుల్లో అతను ఒక్కడు. ఒక సామాన్య కార్మికుడు అసమాన పోరాట యోధుడుగా సింగరేణి కార్మికుల ప్రీతిపాత్రమైన నాయకునిగా ఎలా పరిణితి చెందాడో ఈ నవల మనకు తెలియజేస్తుంది. కార్మికులు కుక్కిన పెనుల అణిగిమనిగి పనిచేసినంత కాలం ఎవరికీ ఏ బాధ లేదు. ఎప్పుడైతే కార్మికులు వాస్తవాలు తెలుసుకొని చైతన్యవంతులై తమ హక్కుల కోసం తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడడం మొదలు పెట్టిండ్లో అప్పుడు పాలకులకు మేనేజ్మెంట్ కు చివరికి కొన్ని యూనియన్ నాయకులకు తమ కాళ్ళ కింద భూమి కదిలిపోయినట్టు... అందరూ కుమ్మక్కై కార్మికులను అణచటానికి దేశంలోని సమస్త సైనిక బలగాలను మోహరించి రక్తపుటేరులు పారించారు!

కాలరీ ప్రాంతంలో రక్తపుటేర్లు పారించారు. దాదాపు 100 మంది కార్మికోద్యమ నాయకులను బూటకపు ఎన్ కౌంటర్ లో హత్య చేసి సింగరేణి విప్లవ కార్మిక ఉద్యమాన్ని అణిచివేశారు. అయితేనేమీ సింగరేణి కార్మికులు అసమాన త్యాగాలతో భారత కార్మికోద్యమ చరిత్రకు నూతన అధ్యాయాన్ని జోడించారు. కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితి సింగరేణి కార్మికుల అనుభవం తప్పక మార్గదర్శకంగా నిలుస్తుంది. తెలుగు సాహిత్యంలో కార్మిక వర్గం మీద రావలసినంత సాహిత్యం రాలేదు. ఇప్పుడిప్పుడే ఆ లోటు తీరుతుంది. ఇటీవల కాలంలో ఒక సింగరేణి నేపథ్యంలో దాదాపు 30 దాకా నవలలు, జీవిత చరిత్రలు వచ్చాయి. అందులో నేను రాసిన 'అమ్మ తుజే సలాం 'అన్న నవల కూడా ఉంది. ఈ మొత్తం సాహిత్యంలో సగానికి పైగా చంద్ రాసినవే ఉన్నాయంటే ఆయన ఎంతగా కార్మికులతో మమేకం అయ్యారో, ఎంత స్టడీ చేసారో,అర్థం చేసుకోవచ్చు.

## 40 ఏండ్ల దోస్తానా!

పి. చంద్ నాకు 40 ఏళ్లుగా మిత్రుడు. ఆయన మొదట మందమర్రిలోని జిఎం ఆఫీస్ లో క్లర్క్ గా 15 సంవత్సరాలు పని చేసినప్పుడు ఆ రోజుల్లో మేము కలుసుకోని రోజు ఉండేది కాదంటే అతిశయోక్తి కాదు. కార్మికుల పట్ల ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ నిబద్ధత నన్ను ఆశ్చర్యపరిచేది. బహుశా ఆయన కార్మిక కుటుంబం నుండి రావడం వల్లనేమో ఆయనకు కార్మిక ఉద్యమాల మీద ఆ ప్రేమ ఏర్పడి ఉండవచ్చు! తీవ్ర నిర్బంధ కాలంలో కూడా ఆయన అనేక మారుపేరులతో విప్లవోద్యమంపై అనేక నవలలు కథలు రాశారు. 90వ దశకంలో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి తొలినాటి సింగరేణి కార్మిక ఉద్యమాన్ని 'శేషగిరి' నవలగా రాశారు. ఆ నవల మొదట స్థానిక దినపత్రిక చర్చలో సీరియల్ గా వచ్చినప్పుడు కార్మికులు ఆ పత్రిక కోసం ఎదురు చూసేవారు. గుంపులు గుంపులుగా చదువుకునేవారు అంతగా కార్మికుల ఆదరణ పొందింది. సింగరేణి విప్లవోద్యమం పై ఆయన దాదాపు పది నవలలు రాశారు. సింగరేణి కార్మికుల మీద ఇంత అంకితభావంతో రాసిన రచయిత మరొకరు కనిపించరు. ఆ నవలలు చదివితే సింగరేణి కార్మికోద్యమాలను అర్థం చేసుకోవచ్చు. చరిత్ర సాహిత్య రూపంలో మన ముందు నిలుస్తుంది.

## పోరాడే వీరులకు స్ఫూర్తి!

అనేక కారణాల వలన దేశవ్యాప్తంగా కార్మికోద్యమాలు వెనుక పట్టు పట్టిన ప్రస్తుత పరిస్థితుల్లో మహోన్నత త్యాగానికి సాహసానికి ప్రత్యేకగా నిలిచిన కార్మికవర్గ యోధుడు రమాకాంత్ మీద వచ్చిన 'వీరుడు' నవల పోరాడే యోధులకు స్ఫూర్తినిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. తప్పక చదవవలసిన నవల. అటువంటి మంచి నవలను అందించి కార్మిక వర్గానికి ప్రేరణనిచ్చిన రచయితకు అభినందనలు.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# వ్యవసాయ సంక్షోభం- రైతు ఉద్యమాలు!



వ్యవసాయాన్ని ఆహారాన్ని అందించే భారీ పరిశ్రమగా భావించిన రోజు, ప్రస్తుత సమాజానికి తిండి దొరకని రోజు ఆలోచిస్తే సరిపోదు. అప్పటికే వ్యవసాయం చేసే వ్యక్తులు తమ వ్యవసాయాన్ని విడనాడితే అప్పుడు అర్థమవుతుంది వ్యవసాయం అంటే ఏమిటో రైతు కష్టం ఏమిటో తెలిసిపోతుంది.

సామ్రాజ్యవాదం యుద్ధాలు పెట్టుబడిదారీ విధానం వలన ఆయా దేశాల్లో సంక్షోభాలు ఏర్పడుతున్నాయన్న దానికి నేటి యూరప్ దేశాల్లో రైతుల ఆందోళనలే నిదర్శనం. రెండు ప్రపంచ యుద్ధాల వల్ల సామ్రాజ్యవాద దేశాలతో పాటు ఆయా కూటములో ఉన్న దేశాలు ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురయ్యారు. నేటి ఉత్తరేణి రష్యా యుద్ధం వల్ల రష్యా తో పాటు యూరోపియన్ యూనియన్(ఈయు) చాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఆయా దేశాల రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనవి పంటలకు న్యాయమైన ధరలు వాటి విక్రయాలు! రష్యా యుద్ధం ఫలితంగా ఉగ్రేన్ నుంచి ఆహార ధాన్యాలు ఎగుమతులు చాలా దేశాలకు ఆగిపోయిన సందర్భంలో అమెరికా సూచనల మేరకు యూరప్ దేశాలు ఉగ్రేన్ నుంచి పెద్ద ఎత్తున చౌకగా హార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి నష్టాలకు గురవుతున్నారు. ఆహార దినుసులలోపాటు ఈయు పర్యావరణాన్ని బంధనలు రైతాంగంలో తీవ్ర అభ్యర్థుల కథ రేకెత్తిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతు నాలుగు శాతం మినీ శాశ్వతంగా ఖాళీగా వదిలేయాల్సిన నిబంధన యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి. ప్రతి ఏడాది పంట మార్పిడి తప్పనిసరి చేశాయి. ఫలితంగా రైతాంగం సాగువేయం విపరీతంగా పెరుగుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు యూరప్‌లో అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ ఫ్రాన్స్ రైతాంగం తమ ప్రాలకుల విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోర్చుగల్ నుంచి చౌకగా వచ్చి పడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు పుట్టి ముంచుతాయని స్పెయిన్ రైతాంగం భయపడుతుంది. ఈ సంవత్సరాలుగా ఈ దేశాలలో వాతావరణ పరిస్థితులు సేద్యానికి అనుకూలంగా లేవు. నదుల్లో నీటిమట్టం తగ్గి సేద్యానికి నీటి లభ్యత తగ్గింది. నెదర్లాండ్స్ లో బాల్ నాది నీటిమట్టం గణనీయంగా పడిపోయింది. స్పెయిన్ ప్రధాన నదుల్లో ఒకటే నదిలో సాధారణ నీటిమట్టం నాలుగవ వంతు మీరు మాత్రమే ఉంది. స్పెయిన్ లో వ్యవసాయం విస్తృతంగా ఉండడంతో నీటి అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటలీలో నీటి లభ్యత తగ్గింది. ఇదే సమయంలో ఇతర దేశాల నుంచి పాలకులు దిగుమతులు పెంచడంతో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వేగంగా క్షీణిస్తున్నాయి. ఫ్రాన్స్ లో 10 నుంచి 15% పొలాలపై ఒక బిలియన్ యూరోపియన్లకు మించి రుణాలు ఉండడంతో రైతులు దివాలా స్థితిలో ఉన్నారని శాఖ మంత్రి అంచనా వేశారు. పాల ధరల పతనంపై 28 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం ప్రధానంగా చర్చించింది. ఈ యూత్ దేశాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ కింది డిమాండ్ల పై రైతాంగం ఆందోళన బాట పట్టారు.

ఆహార ఉత్పత్తుల దిగుమతులను ఈయు అరికట్టాలి. ఆరు ఉత్పత్తులను ఆసియా దేశాలకు మళ్లించేలా చేయాలి ఉగ్రేన్ నుంచి పౌల్ట్రీ గుడ్లు చక్కర దిగుమతులు నిలిపివేయాలి, సాగుపై ప్రభుత్వపరంగా పనుల భారాన్ని తగ్గించాలి నాలుగు శాతం భూమిని ఖాళీగా బదలాలన్న నిబంధనను ఎత్తివేయాలి. పర్యావరణ నిబంధనలు సడలించాలి పెట్రోల్ డీజిల్ పై సాగు సబ్సిడీలలో కొనసాగించాలి పంటల బీమా పథకం ప్రీమియం నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి. ఇక డిమాండ్లతో జర్మనీ ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం ,పోలాండ్ స్పెయిన్ రొమేనియా, అంగేరి ,గ్రీస్ ,పోర్చుగల్ , స్లోవేకియా లిటివేనియా బలిగేరియా దేశాల్లో రైతులు ఆందోళన బాట పట్టారు. జర్మనీ అధిక ఇంధనతరులకు వ్యతిరేకంగా వారం రోజుల నిరసన కార్యక్రమం తమ ట్రాక్టర్లతో పదివేల మంది రైతులు సెంట్రల్ బెర్లిన్ వీధుల్లో వచ్చి ఆర్థిక మంత్రి క్రిస్టియన్ బ్లెండర్న్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫిబ్రవరి 2న ఉక్రెయిన్ తాజాగా నిధులు మంజూరు చేయడానికి పియు నాయకులు సమావేశం నిర్వహించగా బెల్జియం పార్లమెంట్ ఆవరణ వెలుపల వందలాది మంది రైతులు నిరసన తెలియజేశారు. గ్రీస్లో రెండవ అతిపెద్ద నగరమైన ఏడెన్స్ లోనికి రైతులు ట్రాక్టర్లతో కవాతుపక్కారు ఫ్రాన్స్ లో నిరసన తెలుపుతున్న రైతులు ప్యారిస్ వెలుపల లియోన్ తౌలెస్ నగరాల్లో రోడ్లను బ్లాక్ చేశారు. పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా సంక్షోభానికి మినహాయింపు కాదని అమెరికా ప్రపంచ ఆధిపత యువాత్మక విధానం వలన పెట్టుబడిదారీ దేశాలు కూడా సంక్షోభానికి గురవుతున్నాయని గుర్తుతెరగాలి.

సముద్రాల అవతల ఐరోపాను, మనదేశంలోని ఇప్పుడు చోటు చేసుకుంటున్నది దేశ రాజధాని న్యూఢిల్లీ బాట పట్టిన అన్నదాతలు తమ ట్రాక్టర్లతో హైవే లను దిగ్బంధం చేస్తున్నారు. వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగాయి. వాటికి తోడు వాతావరణ వైపరీత్యాలు అనునిత్యం కల్లోల పరుస్తున్నాయి. పంట పండించిన రైతుకే తిండి లేకుండా పోతున్న దుస్థితి దాపురించింది. కనుక సాగు గేయాలు తిరిగి దక్కేలా తమ పలసాయానికి చట్టబద్ధతమైన కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నదాతలు కోపంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. వాతావరణం మార్పు వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు యూరోపియన్ యూనియన్ సభ్య దేశాల్లో ప్రవేశపెట్టిన కొత్త చట్టాలు అక్కడ రైతులను ఆందోళనకు పురిగొలిపాయి. ఆ కొత్త చట్టాల ప్రకారం క్రిమిసంహారక మందుల వాడకాన్ని సగానికి ఎరువుల వినియోగాన్ని 20 శాతం మేరకు తగ్గించాలి. సేంద్రియ సాగు ఉత్పత్తులను రెట్టింపు చేయాలి వ్యవసాయ యాత్ర ఉపయోగాలకు ముఖ్యంగా జీవ వైవిధ్య పరిరక్షణకు మరింత భూమిని వదిలివేయాలి. యూరోపియన్ దేశాలలో వ్యవసాయ రంగం ప్రపంచవ్యాప్తంగా ఇతర ఖండాలలో వలె హరితగృహ వాయువుల ఉద్గరాల కు పెద్ద ఎత్తున కారణం అవుతుంది. ఐరోపాలు వార్షిక ఉద్గరాలలో పదో వంతు వ్యవసాయ రంగానికి కావడం గమనాభం ఈ ఉత్కరాలను తగ్గించేందుకు అయ్యేవేయాలు యూరియాని సంపన్న రైతులకు అయ్యో ఖర్చులు యూరోపియన్ సంపన్న రైతులకు భరించరానివే అయినప్పుడు కేవలం జీవనాధార వ్యవసాయం చేస్తున్న ఆసియా ఆఫ్రికా దేశాలు రైతులు ఆయా ఖర్చులను భరించగలుగుతారు. అధునాతన సేద్య తీరుతనుల్ని యూరోపియన్ వ్యవసాయ రంగంలో మనకు కనిపిస్తాయి. భారీ సబ్సిడీల ఆలంబనగా ఆ వ్యవసాయం వర్ధిల్లుతుంది. 1962 నుంచి యూరోపియన్ యూనియన్ ఉమ్మడి వ్యవసాయ విధానం రైతులకు విశేషంగా ఆర్థిక తోడ్పాటును సమకూరుస్తుంది. అయితే దీనిపై పలు విమర్శలు రావడం ఆర్థిక మందగమనను గణనీయంగా తగ్గించడం అనివార్యంగా మారింది. నేడు యూరోపియన్ యూనియన్ దేశాలు వ్యవసాయ రంగానికి సమకూరుస్తున్న ఆర్థిక మద్దతు ఇయ్యి బడ్జెట్లో 40 శాతం మేరకు ఉంటుంది. యూరోపియన్ యూనియన్ రైతుల సమాచారం ప్రతి రైతుకు 2021లో 6700 యూరోపియన్( ఇంచుమించు 50,000) నేరుగా అందుకున్నాడు. ఈ సహాయంతో పాటు వ్యవసాయ రంగా అభివృద్ధికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం కూడా జరుగుతుంది. అనేక సంవత్సరాలుగా వ్యవసాయ స్వరూప స్వభావాలు మారుస్తూ వస్తున్నాయి. వ్యవసాయ కమతాలు విస్తీర్ణంలో పెరుగుతున్నాయి. మరింతగా సమీకృత మవుతున్నాయి. ఉత్పతకాల ఖర్చులు భారీగా పెరగడంతో చిన్న రైతుల మనుగడ కష్ట సాధ్యమవుతోంది. సాగు వేయాలి పెరగడంతో పెద్ద రైతులు సైతం రుణగ్రస్తులు అవుతున్నారు. దీనికి తోడు వాతావరణ పసవ్యంతో పంటల సాగు ఖర్చులు తడిసి మోపడుతున్నాయి.

ఆహార ధరల పెరుగుదలను అరికట్టేందుకు చౌక దిగుమతులపై ఆధారపడాలి. వీటి వల్ల ధరలు తగ్గుతాయి నిజమే అయితే తమ ఉత్పత్తులకు సరైన ధర లభించకపోతే రైతులు నష్టపోతారు. ఈ పరిస్థితుల్లో భూసార పెంపుదల నీటి సదుపాయాలు మెరుగుదల జీవవైవిధ్య పరిరక్షణ రైతులు ఏమి ఖర్చు చేయలేకపోతున్నారు. ఈ సమస్యను అధికమించడం ఎలా అంటే పర్యావరణ భద్రతకు అయ్యే ఖర్చులు మీనాయించ కోవడానికి వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే ఉత్పదక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన ఉంటుంది. ఐరోపాలో ఇచ్చిన స్థాయిలో మనదేశంలో రైతులకు సబ్సిడీలను ఇవ్వడం సాధ్యం కాదని ప్రభుత్వాలు చెబుతున్నాయి. రైతులకు ఆర్థిక మద్దతు సమకూర్చడం అవసరం. ప్రజల అవసరాలను తీర్చగల ఆహారం ప్రపంచంలో సమృద్ధిగా ఉన్నది సమస్య ఏమిటంటే ఆ హారంలో అత్యధిక భాగం పశుగణాలకు వినియోగం అవుతుంది. లేదా వర్ధమవుతుంది. లభ్యమవుతున్న ఆహారం ప్రజల అవసరాలకు వినియోగించుకునే విధంగా మార్కెట్ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మార్కెట్లో దళారి వ్యవస్థను నివారించడంలో ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు కేవలం నామ మాత్రం అవుతున్నాయి. రైతులను నిట్ట నిలువ దోసుకుంటున్న దళారుల ను, దళారీ వ్యవస్థను పక్షాలను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

# 'వెనిజులా విప్లవ వేగుచుక్క' హ్యూగో చావెజ్



(మార్చి 5 హ్యూగో చావెజ్ వర్ధంతి)

ప్రపంచంలో సంభవించిన విప్లవోద్యమ పరిణామాల్లో హ్యూగో చావెజ్ నేతృత్వంలో కొనసాగిన 'వెనిజులా విప్లవ ప్రయోగం' విప్లవాలకు 'దశ - దిశ'ను నిర్దేశించింది. ఆయన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని అడుగడుగున ప్రతిఘటించి విప్లవ చోదక శక్తిగా ప్రభవించి ప్రత్యామ్నాయ సారధిగా ప్రభవించారు. లాటిన్ అమెరికాలో సైమన్ బొలివర్, ఫెడల్ కాస్ట్రో, చేగువేరాల తర్వాత విప్లవోద్యమ స్ఫూర్తిని రగిలించిన విప్లవ వీరుడు హ్యూగో చావెజ్. ఆయన అందించిన స్ఫూర్తితో నేడు ఆయా లాటిన్ అమెరికా దేశాలు సామ్యవాద సంక్షేమ రాజ్యాలుగా నిత్యనూతనంగా వెలుగొందుతున్నాయి.

సామాన్య మధ్య తరగతి ఉపాధ్యాయ కుటుంబంలో ఇలెనా ఫ్రియాస్ డి చావెజ్, హ్యూగో డి లాస్ రేయాస్ చావెజ్ అనే దంపతులకు 1954, జూలై 28 నాడు హ్యూగో చావెజ్ జన్మించారు. ఆయన సైనిక అకాడెమీలో చేరి 1975 లో పట్టభద్రులయ్యారు. చావెజ్ గెరిల్లా నిరోధక కార్యకలాపాల నిమిత్తం నియమింపబడడమే కాకుండా అధ్యాపకులుగా విధులు నిర్వహించి సైనిక విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపి కొత్తతరం సైనికులను మరియు అధికారులను తీర్చిదిద్దారు. పేద వర్గాల నుంచి వచ్చిన సైనికాధికారుల ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రతిరూపంగా 1987 డిసెంబర్ 17 నాడు 'బోలివర్ విప్లవోద్యమం - 200' ని చావెజ్ స్థాపించి విశేషంగా కృషి చేశారు.

1989, ఫిబ్రవరి 27 న ప్రభుత్వం ధరలు పెంచడంతో ప్రజలు ప్రతిఘటించడంతో మార్చి 4 నాటికి 400 మంది మృత్యువాత పడిన 'కరాకాజో దమనకాండ'కి చలించిన హ్యూగో చావెజ్ బృంద సభ్యులు ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని కూలదోసి 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ'కు పిడికిలి బిగించారు. 'విప్లవాన్ని సమర్థిస్తూ ముందుకు వచ్చిన వారంతా ఆకలితో ఉన్నవారేనని, విప్లవక్రమం సాధించకుండా వెనిజులా ఎదుర్కొంటున్న సంక్షోభం నుండి బయటపడదు' అని చావెజ్ గ్రహించి విప్లవ లక్ష్యాలను సాధించడానికి సైన్యాన్ని ఒక వాహకంగా ఎంచుకొని ముందుకు సాగారు. ప్రజాస్వామిక కార్యాచరణ (ఎ. డి) పార్టీ మరియు ప్రజాస్వామిక రాజకీయ ఎన్నికల సంఘటనా మండలి ( కోపి) పార్టీలు ప్రజా విశ్వసనీయతను కోల్పోవుతున్న నేపథ్యంలో 'ఎన్నికల పంథా'ను ఎంచుకోవడం మేలు అని ఉద్యమ నాయకత్వం భావించింది. చావెజ్ తో పాటు ఇతర విప్లవ ఉద్యమ నాయకులు దేశమంతా పర్యటించి ఆయా సముదాయాలతో చర్చలు జరిపి 'రిపబ్లిక్ ఉద్యమాన్ని' స్థాపించి దానికి రాజకీయ వేదికను కల్పించారు. 1998 డిసెంబర్ లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో చావెజ్ 56 శాతం ఓట్లు తెచ్చుకొని విజయం సాధించి అధ్యక్షుడుగా ఎన్నిక కావడంతో వెనిజులాలో విప్లవక్రమం మొదలైనది.

అధ్యక్షుడుగా విజయం సాధించిన చావెజ్ వెనిజులా రిపబ్లిక్‌గా ఉన్న దేశం పేరును 'బొలివియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా'గా ఆధునీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, గృహవసతి, మరియు ఆహార వసతి లను ప్రజలందరికీ మౌలిక హక్కులుగా రాజ్యాంగంలో పొందుపరిచారు. మళ్ళీ 2000 జూలై నెలలో జరిగిన ఎన్నికల్లో చావెజ్ అనుకూల శక్తులు విజయం సాధించడంతో చావెజ్ తిరిగి రెండవసారి అధ్యక్షుడుగా ఎన్నిక య్యారు. 2001 నవంబర్‌లో ప్రజోపయోగ భూసంస్కరణలు, చమురు వనరుల స్వాధీనం, సూక్ష్మ వనరుల స్వాధీనం తదితర కీలకాంశాల ఉత్తర్వులను పార్లమెంట్ లో నెగ్గించుకున్నారు చావెజ్. యూనివర్సిటీ స్థాయి వరకు ఉచిత విద్యావకాశాలు కల్పింపజేశారు. ప్రధాన పదవులు అన్నింటిలోనూ విప్లవ చైతన్యం గల అధికారులను నియమించి చమురు, బంగారు గనులు మొదలైన ప్రకృతిపరమైన సహజ వనరులను అన్నింటినీ ప్రభుత్వ అధీనంలోకి తీసుకువచ్చి ఆయన ప్రజలకు అంకితం చేశారు.

చావెజ్‌ను 2002, ఏప్రిల్ 11 న సైనికావాసాల నడుమ టియునా కోటలో 20 మందితో కూడిన సైనిక ముఠా నిర్బంధిననూ కొందరు అధికారుల చొరవ, ప్రజాబలం అయిననూ సురక్షితంగా రక్షించగలిగింది. 2002, ఏప్రిల్ 11 సైనిక ముఠా తిరుగుబాటుతో అన్యాయంగా గద్దెదింపబడిన చావెజ్ కేవలం 48 గంటల్లోనే తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన సంఘటనగా నిలిచింది. 2005 లో చావెజ్ మొదటిసారిగా '21 వ శతాబ్ది సోషలిజం' అన్ని నినదించిననూ తాను 'మార్క్సిస్ట్' అని, 'కమ్యూనిస్ట్' అని చెప్పుకోలేదు. ఆయనపై సైమన్ బొలివర్ ప్రభావం అత్యధికంగా ఉండడంతో తానొక 'బొలివేరియన్' నని, ఒక 'విప్లవకారుడు' నని మాత్రమే ఆయన ప్రస్తావించుకున్నారు.

2006 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో చావెజ్ 63 శాతం ఓట్లు తెచ్చుకొని తిరిగి మూడవసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే వామపక్ష శక్తులన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి 'యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనిజులా' ని చావెజ్ స్థాపించారు. అలాగే మరోసారి 2012 లో జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్షాల కుట్రలు, మీడియా విష ప్రచారాలు అన్నింటిని చావెజ్ అవలీలగా అధిగమించి 53 శాతం ఓట్లు సాధించి తిరిగి నాల్గవసారి అధ్యక్షుడుగా ఎన్నిక కాబడి విజయధంకా మ్రోగించారు. చావెజ్ నాలుగు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగిననూ ఆయన తనెప్పుడు అధ్యక్షుడుగా భావించుకోలేదు. ఆయన అతి నిరాడంబర జీవితాన్ని గడిపారు. చావెజ్ వెనిజులా స్థితిగతులను సునిశితంగా అధ్యయనం చేసి సరైన విప్లవ క్రమాన్ని అనుసరించడంలో కృతకృత్యులై విజయాన్ని సాధించారు. ప్రపంచీకరణ విధానాలకు ప్రత్యామ్నాయ బాటను చూపి ఆచరించి తన పద్నాలుగు ఏళ్ల పాలనను జనరంజకంగా తీర్చిదిద్దిన 'బొలివేరియన్ సోషలిస్ట్' గా చావెజ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయారు.

వెనిజులాలో అమెరికన్ వలసవాద ఆధిపత్యాన్ని అంతమొందించి పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రత్యామ్నాయ నేతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న హ్యూగో చావెజ్ ని కాన్సర్ వ్యాధి కబళించడంతో 2013, మార్చి 5 న తుదిశ్వాస విడిచారు. నేడు చావెజ్ లేని వెనిజులా, చావెజ్ లేని లాటిన్ అమెరికా, చావెజ్ లేని ప్రపంచాన్ని ఊహించు కోవడం ఎంత మాత్రం సాధ్యం కాదు. చావెజ్ మరణించిననూ, తరాలు అంతరించిననూ ఆయన చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజా హృదయాలలో మెదలాడుతూనే ఉంటాయి.

ఆఖరి క్షణం వరకు జనహితం కోసం కృషి చేసిన చావెజ్ ప్రపంచ చరిత్రలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని ఆదర్శ నేతగా కీర్తి పతాకాలు అందుకొని జయకేతనంతో ప్రభవించారు. హ్యూగో చావెజ్ కాన్సర్ వ్యాధితో కనుమూసిననూ ఆయన నేడు ప్రజా హృదయాలలో చిరస్మరణీయంగా 'వెనిజులా విప్లవ వేగుచుక్క'గా వెలుగొందుతూనే ఉన్నారు.



**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
9493319690

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి 4 జనం సాక్షి:**
మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హోటల్ దసపల్లాలో శేరిలింగంపల్లి కమ్యూనిటీకి చెందిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పరిచయం చేశారు. ఈ వేదిక స్థానిక సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కరించడంపై దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. ఈ సెషన్‌లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘం కోసం తన విజన్‌ను ఆవిష్కరించారు. గేటెడ్ కమ్యూనిటీలకు దగ్గరగా కమ్యూనిటీ పాఠశాలలు, క్లీనర్ లేక్స్,



మెరుగైన వాకింగ్ ట్రాక్‌లు, మెరుగైన విద్యుత్, నీటి వనరుల నిర్వహణపై మాట్లాడారు. ఈ చర్చలో బీజేపీ ప్రధాన సూత్రాలను వివరించారు. వ్యక్తిగతంగా సభ్యులతో సంబంధం లేకుండా పార్టీని ఎలా నడిపిస్తాయో కూడా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక విధానాలు, పురపాలక పాలనపై వాటి ప్రభావంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పట్టణ వాసుల అవసరాలను తీర్చడంలో తనకున్న నిబద్ధతను తెలియజేశారు. మెరుగైన పట్టణ భవిష్యత్తే తన లక్ష్యమన్నారు. అందుకోసం మేనిఫెస్టోను వచ్చే వారంలోపు విడుదల చేస్తానన్నారు. విద్యుత్ మీటరింగ్, నిర్వహణ వ్యూహాలు, ఖర్చులు ఎలా తగ్గించాలో వివరించారు. నీటి నిర్వహణ విధానాలపై తాను విస్తృతమైన పరిశోధనలు చేశానని, ఆచరణాత్మక పరిష్కారాలను అమలు చేయడానికి జలవనరుల శాఖతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.




## జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

### సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం

**కుత్బుల్లాపూర్ మార్చి 4 (జనం సాక్షి)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసు రత్నం అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ నాయకులతో కలిసి జగద్గిరిగుట్టలో రోడ్లను వెడల్పు చేయాలను కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ జగద్గిరిగుట్టలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి చివరి బస్ స్టాప్ వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా షెడ్ల ను నిర్మించుకొని దర్జాగా రోడ్డుని కబ్జా చేసి వ్యాపారాలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉదయం సాయంత్రం సమయంలో జగదిగుట్ట ప్రధాన రహదారి గుండా వెళ్లాలంటే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా షెడ్లను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటిసి అధ్యక్షులు చర్లపల్లి రాములు, సెక్రటరీ శ్రీనివాసులు, సిపిఐ నాయకులు బాబు, ఎండి ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్ల అభ్యున్నతికి కృషి చేస్తా..

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కాప్రా, మార్చి 4 (జనం సాక్షి)**
తెలంగాణ ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫస్ట్ ఎయిడ్ ఓం నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన కార్యాల యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్లపై గత ప్రభుత్వం వివక్ష చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. నామ మాత్రపు ఫీజులు తీసుకుంటూ గ్రామీణ ప్రాంతాలలో తాము చేస్తున్న సేవలను గుర్తించి తమను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. సాను కూలంగా స్పందించిన మంత్రి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్ ఎంపి, పిఎంపి డాక్టర్లను ఆదుకుంటామని పొందపరచామన్నారు. సంబ ంధిత శాఖ మంత్రితో మాట్లాడి ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్ల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు, స్టేట్ కన్వనర్ పబ్బా చంద్ర శేకర్, కూచన సమ్మయ్య, జనరల్ సెక్రెటరీ యోగిస్వర్, ప్రవీణ్ సింగ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ విష్ణు, పల్లేపాటి దామోదర్, వెంకటేశం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో ఎమ్‌ఎస్‌ఎమ్ ఈ-ఎక్స్‌పో-2024 ప్రారంభం

**కాప్రా, మార్చి 4 (జనం సాక్షి)**
చెర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం (సిఐఏ) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే ఎమ్ ఎస్ ఎమ్ ఈ - ఎక్స్ పో-2024 చర్లపల్లి పారిశ్రామిక వాడలోని సిఐఏ భవనంలో సోమవారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్ఐడిబిఐ బ్యాంక్ జనరల్ మేజర్ రాజేంద్ర ఆస్థాన, సుధీర్ రెడ్డి, గోవిందా రెడ్డి, రోషి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మియపురం రమేష్ లతో కలిసి ప్రారంభించారు. చర్లపల్లి పరిశ్రమలే కాకుండా జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, తదితర ప్రాంతాల పరిశ్రమిక వేత్తలు ఔత్సాహికంగా తయారు చేస్తున్న సోలార్, ఇవి చార్జెస్, మైనింగ్ అండ్ డ్రిల్లింగ్, ఎక్విప్మెంట్ ,ఇంజనీరింగ్ అండ్ హెవీ మెషినరీ, ఫ్యాబ్రికేషన్, ఫోర్జింగ్, ఫార్మా అండ్ కెమికల్, ఫుర్నిచర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, టెలి కమ్యూనికేషన్ తదితర ఉత్పత్తులను విదేశాలలో ఎగుమతులు దిగుమతులు చేస్తున్న వస్తువులను మూడు రోజుల పాటు సి ఐ ఏ భవనం లో ప్రదర్శన జరుపుతున్నారని చెర్లపల్లి పారిశ్రామిక వేత్తలసంగం అధక్షులు డాక్టర్ కే. గోవిందా రెడ్డి తెలిపారు. అదేవిదంగా ఎమ్ఎస్ఎమ్




ఈ-ఎక్స్ పో-2024లో నాణ్యమైన వస్తువులు మార్కెట్ రేటు కంటే తక్కువకు దొరుకుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి, మిరూపాల గోపాల్ రావు, జి స్ రెడ్డి, మోహన్, మూర్తి, ఎస్ ఆర్ సి రెడ్డి, గంగాధర్ బాబు, వినోద్ కుమార్, దత్త, రమేష్ కృష్ణ, రాము, ఆర్ ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్రామి రెడ్డి, పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంసి పల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శామీర్ పేట్ మార్చి 04 (జనం సాక్షి):**
మూడు చింతలపల్లిలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షల తోపాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరి తిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరెడ్డి, కారోబార్ భాను చందర్, గ్రామ ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 36 మందిని రిఫర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి పేర్కొన్నారు. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు దేవిక, జాహ్నవి, కుషలు, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, కవితలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో కొలువుల జాతర

### 5,192 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించిన సీఎం

### సీఎం రేవంత్ రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటాం

### జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన కల్లూరి సత్యవేణి

**వరంగల్, మార్చి 4 జనం సాక్షి:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 90 రోజుల్లోనే ప్రజలు మెచ్చే విధంగా తన పరిపాలన కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన విషయంలో ఒక అడుగు ముందుకు వేసి 5192 మందికి జూనియర్ లెక్చరర్, గురుకుల టీచర్లు గా ఉద్యోగ నియామక పత్రాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఇదే కాకుండా ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు మెగా డీఎస్సీని ప్రకటించి త్వరలోనే వారికి కూడా ఉద్యోగాలు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉండడం నిరుద్యోగుల్లో ఆనందం వెల్లులిస్తుంది.

### జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది

**కల్లూరి సత్యవేణి**



తాను వైశ్య కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకున్నానని రేవంత్ రెడ్డి సర్కార్లో నాకు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని సత్యవేణి తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నో రోజుల నుండి ఎదురుచూసిన ఉద్యోగ నియామకాలు లేక నిరుత్సాహంగా ఉన్న మాకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రం అందించడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

## మల్లాపూర్ ఎన్‌ఎఫ్‌సి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన చేపట్టాలి




**కార్పొరేటర్ పన్నాల**

**నాచారం మార్చి 04 (జనం సాక్షి)**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ఎన్.ఎఫ్.సి (రైలు ఓవర్ బ్రిడ్జి) పనులను, అశోక్ నగర్ మెయిన్ రోడ్డు కొరకు మంజూరయిన హెచ్ఆర్‌డిసి పనులను వేగవంతం చేయాలని కోరుతూ సోమవారం జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మికి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. గత 45 సంవత్సరాల క్రితం అప్పటి అవస రాల కోసం ఎన్ఎఫ్సి బ్రిడ్జిని ఏర్పాటు చేశారని ప్రస్తుతం వాహ నాల రద్దీ పెరగడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని మే యర్‌తో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల కొరకు తగిన చొరచూపి సమస్యను పరిష్క రించాలని కోరారు. అశోక్ నగర్, నెహ్రూ నగర్ ప్రధాన రహ దారి వానాకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు చాలా గుంతల మయంగా మారిందని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా రని, ప్రధాన దారాల్ని హెచ్ఎల్‌డిసి నిధులచే అభివృద్ధి చేయాలని కోరారు. డివిజన్ పరిధిలో ప్రధానమైనటువంటి భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. మాన్ హెూల్ లో నుంచి తీసిన మట్టిని ఎత్తడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తు న్నారని సంబంధిత జలమండలి అధికారులతో సిబ్బందితో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, మార్చి 4 (జనం సాక్షి)**
శంషాద్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో ఏకే టౌన్షిప్, గ్రీన్ అవెన్యూ నార్త్ గేట్, గోల్డెన్ టౌన్షిప్, ఏ వన్ టౌన్షిప్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిండి రోడ్లపై పొంగిపొల్లడంతో స్థానిక కౌన్సిలర్ జాంగిర్ ఖాన్, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అతి త్వరలో 4వ వార్డులోని పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పలు కాలనీలకు సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ కావాలనే కల నెరవేరింది

### ప్రణాళిక, పట్టుదలతో చదివి గురుకుల టీచర్‌గా ఉద్యోగం పొందిన మంథని మంజుల

**ఇబ్రహీంపట్నం మార్చి 4 (జనం సాక్షి):**



మంచాల మండలంలోని జాపాల గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మంథని మల్లేష్.. పార్వతమ్మ లకు నలుగురు (ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు) సంతానంలో పెద్ద కూతురు మంజుల ఇంటర్ చదివే సమయం 2006లో ఆరుట్ల గ్రామానికి చెందిన చీమల రవితో వివాహం జరిగింది. పెళ్ళైన తర్వాత కూడ మంజుల చదువుకోవాలన్న శ్రద్ధతో, భర్త రవి సహకారం మరియు ప్రోత్సాహంతో డిగ్రీ, బిఎడ్ మరియు పిజి పూర్తి చేసింది, 2012లో డీఎస్సీ, 2017 లో టిఆర్టి లో టీచర్ ఉద్యోగం కోసం పరీక్ష రాసి విఫలమైన ఆ తర్వాత జడ్పిహెచ్ఎస్ ఆరుట్ల మరియు జెడ్‌పిహెచ్‌స్ తాళ్లపల్లి గూడలో విద్యా వాలంటీర్‌గా పనిచేస్తు అక్కడ విద్యార్థులకు బోధిస్తూ మరియు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు స్వీకరించి టీచర్ కావాలనే తన కోరికను నెరవేర్చుకోవడం కోసం గురుకుల పరీక్షలకు సిద్ధం అయ్యి పరీక్షలు రాసి, ఇటీవలే విడుదలైన ఫలితాలలో గురుకుల టీచర్ టీజీటీ-బయో సైన్స్‌గా సెలెక్ట్ అయ్యింది. గురుకుల టీచర్‌గా సెలెక్ట్ కావడం ఎంతో ఆనందంగా ఉందని తన సంతోషంను మీడియాతో పంచుకుంది.

## ప్రజారంజక పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, మార్చి 04 (జనం సాక్షి) :**




ప్రజా రంజక పాలనను అందించడం ద్వారా రాష్ట్రం లోని నిరు పేద వర్గాలకు బాసటగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయ మని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు హాఫీజ్పేట్ డివిజన్ రామకృష్ణ నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సోమ వారం అయిన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మిస్టర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీకి చెందిన దాదాపు 50 మంది యువకులు, నాయకులు కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీ సందర్భంగా వారికి పార్టీ కండు వాను కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనుకుంటే పదవులే అక్కరలేదని, పదవులు ఉన్నా, లేకున్నా తాను ఎప్పటికీ ప్రజల మనిషి నేనని, దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతూ శేరిలింగంపల్లి ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నానన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నది స్వచ్ఛమైన కాంగ్రెస్ ప్రభుత్వమని, పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ప్రధాన ఆశయంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఎన్నికల మేని ఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల హామీ పథకాన్ని అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తున్న ప్రభుత్వం మును ముందు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెడుతుందని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మనెపల్లి సాంబశివ రావు, శ్రీనివాస్ గౌడ్, రాంబాబు, నాగేశ్వర రావు, వీరభద్రరావు, విష్ణు, ఆన ంద్ రావు, కేన్నడీ, రామసుబ్బారెడ్డి, ప్రకాష్, విష్ణు, వెంకట్రామిరెడ్డి, ఉపేందర్, నారాయణ, చంద్రమోహన్, కోటేశ్వర రావు, సత్యనారాయణ, శ్రీని వాస్ రావు, గాంధీ, నరేష్, శివ, కళ్యాణ్, సుమన్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల రెడ్డి, శశిధర్ రెడ్డి, రంగారావు, ప్రభాకర్, దశరధ్ రామ్, బాషా, అలీ, సాదిక్, రమేష్ బాబు, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, నరేందర్ కుమార్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# గోపనపల్లి ఎడ్లవానికుంట అన్యాక్రాంతం కాకుండా లేక్స్ అధికారులు చర్యలు



**హైదరాబాద్ సిటీ, మార్చి04(జనం సాక్షి):**
శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో ఎడ్లవానికుంట అన్యాక్రాంత చర్యలను లేక్స్ అధికారులు అరికట్టారు. జిహెచ్ఎంసి పరిధిలో 5.300 ఎకరాల ఎఫ్‌టిఎల్ విస్తీర్ణంలో ఉన్న నోటిఫై వాటర్ బాడీ చెరువుపై కొందరు పట్టేదారులు అన్యాక్రాంతం కోసం ప్రయత్నించారు. వారు హైకోర్టును కూడా ఆశ్రయించారు. కోర్టు అదేశాన్ని ఆసరా చేసుకొని వారు మొత్తం చెరువును ఆక్రమించుటకు చెరువు కట్టను తెగకొట్టడంతో చెరువులో శిథిలాలు, బండరాళ్ల డంపింగ్ చర్యలను అరికట్టి చెరువును అన్యాక్రాంతం కాకుండా లేక్స్ అధికారులు నిరోదించారు.





శేర్లింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలో ఉన్న జిహెచ్ఎంసి నోటిఫై చేసిన వాటర్ బాడీ ఇటీవల లేక్స్ డిపార్ట్మెంట్ చెరువు పునరుద్ధరణ, వివిధ అభివృద్ధి పనులైన ప్రధాన బాండ్ నిర్మాణం, ఇన్ లెట్ పునరుద్ధరణ ఫెన్సింగ్, మొదలైన పనులను నిర్వహిస్తుండగా చెరువు పైన గల సర్వే నంబర్ 71/1, 71/2 సంభందించిన పట్టేదారులు ట్యాంక్ బెడ్ లోని భూమి తన ఆస్తి అంటూ పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించారు. అట్టి సర్వేనంబర్ లో గల భూములు వ్యవసాయ భూములు ఇరిగేషన్ శాఖ చేస్తున్న తవ్వకాలను నిలిపివేసి సాగుచేయుటకు అనుమతించాలని కోర్టును ఆశ్రయించారు. హై కోర్టు డబ్ల్యు పి నెం.345/2024 తేదీ 5.6.2024 పేరా 6లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పట్టేదారు భూముల్లో జోక్యం చేసుకోకుండా పనులను చేసుకోవచ్చునని న్యాయ స్థానం లేక్స్ విభాగానికి ఆదేశాలు జారీ చేసింది. ఆస్తి, వ్యవసాయ భూములకు భంగం కలగకుండా అప్పటికే 95 శాతం పనులు పూర్తయ్యాయి. క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తుండగా పట్టేదార్లు నిర్మాణ సామగ్రి బండరాళ్లు చెరువులో డంపింగ్ చేస్తుండగా పసి గట్టిన లేక్స్ అధికారులు గచ్చిబౌలి పోలీసుస్టేషన్ లో తేదీ 05.07.2023న పట్టేదారులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. సర్వే నంబర్ 71/1,71/2 ప్రకాష్, రాజు ఎడ్లవానికుంట ప్రభుత్వ ఆస్తిని దెబ్బతీసినందున ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ రంగారెడ్డి నివేదించగా జిల్లా కలెక్టర్ వారికి నోటీస్ జారీ చేశారు.

### సిఎస్ఆర్ పద్ధతితో చెరువుల అభివృద్ధి

ఈ విషయంలో వివిధ కార్పొరేట్ కంపెనీలు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సరస్సుల పునరుజ్జీవనం, అభివృద్ధి సిఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద దత్తత తీసుకున్న చెరువుల అభివృద్ధికి ముందుకు వచ్చాయి. ఆమోదించబడిన ప్రణాళికలు, డిజైన్‌ల ప్రకారం నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో సిఎస్ఆర్ ఏజెన్సీలు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టాయి. ఫెన్సింగ్‌తో ఎఫ్ టీ ఎల్ సరిహద్దులను రక్షించడానికి చెరువు చుట్టూ చేపట్టే పనులు, ల్యాండ్‌స్కేపింగ్, బ్యూటిఫికేషన్‌తో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి, ఇన్‌లెట్‌లు, అవుట్‌లెట్‌లను మెరుగుపరచడం, చెరువులను శుభ్రపరచడం, డీసిల్టింగ్ మొదలైనవి చేయడం జరుగుతుంది. పెద్దచెరువు నల్లగండ్ల ఎఫ్‌టీఎల్ భూముల్లో సరస్సుల అభివృద్ధి జరగలేదు. ఇంకా పెద్ద చెరువు గంగారం, పటేల్ చెరువు గోపి చెరువు మరియు గోపనపల్లి ట్యాంకుల అభివృద్ధి కార్యకలాపాలు కూడా నిబంధనల ప్రకారం చెరువు బఫర్ జోన్‌లలో ఉన్నాయి. జంగంకుంట రెవెన్యూ అధికారులతో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. జిహెచ్ఎంసి కమీషనర్ అభివృద్ధిని సరైన రీతిలో నిర్ధారించడానికి అన్ని సిఎస్ఆర్ సరస్సులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తూ అవరమైన సూచనలు జారీ చేస్తూ పనులను పూర్తి చేసేందుకు లేక్స్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు.



# పరిశీలన కాదు శాంతి కుమార్‌కే ఎంపి టికెట్ ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ భాను చందర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పాలమూరు బిజెపి ఎంపీ టికెట్ పున పరిశీలనలో బీసీ నేత బండారి శాంతికుమార్ పేరు ఉండడం హర్షణీయం అని జిల్లా బిసి సంక్షేమ సంఘం, భాను చందర్ అన్నారు.పాలమూరు పార్లమెంటు పరిధిలోని బిసి గళం ఢిల్లీకి చేరిందని ఎంపీ టికెట్ పరిశీలనలో బిసి నేత బండారి శాంతి కుమార్ పేరు పరిశీలనలో ఉండడంతో బిసి సంఘాల నేతలు బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంట్ పరిధిలో 65 శాతం బిసి ఓటర్లు ఉన్నారని గత కొంత కాలంగా బిసిలకు టికెట్ కేటాయించాలని బిసిలు గళం విప్పడంతో బిసి గళం ఢిల్లీకి చేరిందని బీజేపీ అధిష్టానం బిసి అభ్యర్థి టికెట్ పరిశీలనలో ఉంచడంతో బిసి సంఘాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కచ్చితంగా టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు యాదవ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తాం

- కాంగ్రెస్ అంటేనే సంక్షేమం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అనే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశి చంద్ రెడ్డి చేపట్టిన పాలమూర్ న్యాయయాత్రలో భాగంగా సోమవారం కోటకదిర, పోతన్ పల్లి, మాచన్పల్లి గ్రామాలలో జరిగిన సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చసిన 48 గంటల్లోనే 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీ లను మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పేరుతో ప్రభుత్వ మరియు ప్రైవేటు హస్పిటల్‌ల్లో పది లక్షల వరకు ఉచిత వైద్యం పథకాలను అమలు చేయడమే కాక పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గస్ సిలిండర్‌ను అందిస్తున్నామని ఈ నెల 11 వ తేదీ నుండి ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు పథకం కింద 5 లక్షల రూపాయలను అందజేయబోతున్నామని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 25 వేల ఉద్యోగాలు ఇస్తే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నిరుద్యోగులకు మూడు నెలల లోనే 35 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పాలమూరు యూ నివర్సిటీకి వంద కోట్ల రూపాయల నిధులను తెచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గొర్రెల కోసం గొల్ల కురుమలు డీడీలు కట్టారని వాటిని వీలైనంత త్వరలో వారి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని ఆయన చెప్పారు. కొన్ని రోజుల క్రితం ప్రజాపాలన పేరుతో ఒక్కొక్కరి వివరాలు సేకరించడం జరిగిం దని, నిజమైన పేదలను గుర్తించి అర్హులైన పేదలకు పథకాలు అందించ డానికి ప్రభుత్వం కృతనిశయంతో ఉందని బీసీ కులగనగా చేస్తున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం పోతన్ పల్లి గ్రామంలో 50 మంది మాచన్ పల్లిలో 60 మంది బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షులు బెక్కరి అనిత, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, సత్తూర్, చంద్రకుమార్ గౌడ్, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఎంపీటీసీ మానెమ్మ, మాజీ జెడ్పిటిసి శేఖర్ నాయక్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, భరత్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, సీజే బెలహర్, లింగం నాయక్, మాధవరెడ్డి, గోవింద్ యాదవ్, ఖాదర్, మమ్మద్ ఖాజా, మాచన్ పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల హాజరుకు బయోమెట్రిక్ తప్పని సరి



కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ప్రతి అధికారి తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేసుకోవడం తప్పని సరి అని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ప్రజావాణి రద్దు సందర్భంగా ప్రజావాణి హాల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు వేయాలని అలాగే తమ సిబ్బంది ద్వారా కూడా హాజరు వేయించాలని అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు.జిల్లా వెబ్ సైట్ అప్ డేట్ చేయడం కోసం అధికారులు తమ వివరాలు కలెక్టరేట్ ఏవోకు అందజేయలని పేరు, సిబ్బంది హెూదా వారి ఫోన్ నెంబర్‌లను ఏవోకు ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించినచో ఆయా కార్యక్రమాల ఫోటోలను వెబ్ సైట్‌లో పొందు పర్చా లన్నారు.పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు ఎవ్వరికీ సెలవులు ఉండవన్ని కలెక్టర్ తేల్చి చెప్పారు. మన జిల్లా నుంచి ఇతర జిల్లాలకు డిప్యూటేషన్ వేయించుకుంటున్నారని, అలాంటి వాటికి అనుమతులు ఇవ్వనన్ని చెప్పారు.సమీక్ష సమావేశం కంటే ముందు కలెక్టరేట్‌లో సెక్షన్‌లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా ఎన్నికల నియమావళి( కోడ్) నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేసినట్లు ముందే ప్రకటించినా కూడా కొంత మంది తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి గది ముందు ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వారిని ప్రజావాణి గదిలోని పిలిపించి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి, వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఎవ్వరూ కూడా ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని, ఇక్కడికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు. ఎన్నికల అనంతరం తిరిగి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పియస్ నాగేంద్ర ప్రసాద్, ఏఓ నరసింగ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జనగర్జన మహాసభను విజయవంతం చేయండి

- బీసీ జనగర్జన మహాసభ పోస్టర్‌ను విడుదల చేసిన బీసీ కుల సంఘ ప్రముఖులు
- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 10వ తేదీ ఆదివారం నిర్వహించనున్న బీసీ జనగర్జన మహాసభ పోస్టర్ ను వివిధ కుల సంఘల నేతలతో కలిసి బీసీ సమాజ్ కార్యాలయంలో సోమవారం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సగర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల10వ తేదీ ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీజన గర్జన మహాసభను జిల్లా నలుమూలల నుంచి అన్ని బిసి కుల సంఘులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు విచ్చేసి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీసీలు రాజ్యాధికార దిశగా ఎలా ముందుకు సాగాలని , పార్లమెంట్ ఎన్నికల్లో తదుపరి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల పాత్ర ఎలా ఉండాలో భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై సమావేశం ఉంటుందని అందుకుగాను బీసీలు పెద్ద సంఖ్యలో ఈ సభలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. వివిధ బిసి కుల సంఘ ప్రముఖులు మాట్లా డుతూ ఓట్లు మనది అధికారం వాళ్లదా, బిసి ప్రజల ందరూ చేయి చేయి కలిపి బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు పోరాడవలసిన సమయం ఆసన్నమైం దన్నారు. జనాభాలో 60 శాతం మించి ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కల్పించాలన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయ పార్టీ లకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అ న్నారు. బీసీ కులగణన పై దృష్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో పద్మశాలి సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డీకే. నాయి, జాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మ హేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, మహబూబ్ నగర్ రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ శేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. సత్యం, రజక సంఘ నాయకులు సాయిలు, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా దీవెన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పాలమూరు జిల్లా కేంద్రంలో ఈ నెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే పాలమూరు ప్రజా దీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సివిఆర్ భవన్ లో సభకు సంబంధించి వాల్ పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సి.డబ్ల్యూ సి. ప్రత్యేక ఆహ్వానితులు,డాక్టర్ సి.వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శంఖారావం పురిస్తూ,ప్రజా దీవెన సభ నిర్వహించడం జరుగుతుందన్నరు.నారాయణపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి, మరియు మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి వార్డ్, గ్రామం నుండి అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డి, దామర్ గిద్ద మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీమ్,సభ కోర్డినేటర్లు జనార్దన్ రెడ్డి, మహమ్మద్ ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ శరణప్ప, మహమ్మద్ ఖాజా,జనార్దన్ గౌడ్, శివకుమార్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 05 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సైలకు సూచించారు.భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.



# ప్రజల్లో పోలీసులపై గౌరవం పెరిగే విధంగా పోలీసులు వ్యవస్థ కృషి చేయాలి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జిల్లా ప్రజల్లో పోలీసులపై గౌరవం పెరిగే విధంగా పోలీసు వ్యవస్థ కృషి చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు వచ్చి సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జిలను సమర్పించారు . ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు. శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా వివరించాలా ఆయన సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకున్నా వారు పోలీసు స్టేషన్ లో నిర్భయంగా ధరాఖాస్తు చేసుకోవాలని, పోలీసులు తమకు న్యాయం చేస్తారని ఆయన పేర్కొన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని తమ ద్రుష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని కోరారు. ఇలాంటి సమాచారాలు అందజేస్తే వారి పేర్లను గోప్యగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే సహకారంతో పరీక్షల కిట్ల అందజేత

**చేర్యాల మార్చి 04 (జనం సాక్షి) :**
విద్యార్థులకు ప్రోత్సాహకరంగా తన వంతుగా పరీక్షలకు ఉపయోగపడే విధంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల కిట్లను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలుపు తున్నారు. కాగా ముఖ్యంగా పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని, త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు. సోమవారం చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో, మద్దూర్ మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ధూళ్మిట్ట మండలంతో పాటు మద్దూర్ మండలంలోని మిగిలిన పాఠశాలలో పరీక్ష సామాగ్రిని మంగళవారం అందచేయడం జరుగుతుందన్నారు.








# మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా శ్రీశైల మల్లన్న దారి చూపగా రావా పాట ఆవిష్కరణ

**వీపనగండ్ల, మార్చి 4 (జనం సాక్షి).**
మీసాల రామన్న స్టూడియో ఆధ్వర్యంలో శ్రీశైల మల్లన్న స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మీసాల రామన్న దర్శకత్వంలో శ్రీశైలం మల్లన్న దారి చూపగా రావా స్వామి ఆడియో పాటను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీపనగండ్ల గ్రామస్థాయి నుండి వచ్చిన మీసాల రాము ఎంతో కష్టపడి, శ్రమించి తన ఆటపాటలతో తెలంగాణ ప్రజలకు సుపరిచితుడైన మీసాల రాము ఆధ్వర్యంలో స్టూడియో స్థాపించి నేడు ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. స్టూడియో ఎంతో అభివృద్ధి చెంది యువతీ యువకులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక రకమైన ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి జీవితంలో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ పాటను మీసాల రాము మరియు సంధ్యారాణి పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకర ఆసుపత్రిలో నిలువు దోపిడీ


### ఆపరేషన్ పేరుతో అడ్డగోలు వసూళ్లు



**చేర్యాల మార్చి 04 (జనం సాక్షి) :**
హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్డులో ఉన్న శ్రీకర హాస్పిటల్‌లో పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తూ దోచుకుంటున్న డాక్టర్, ఎండీపై చర్యలు చేపట్టాలని చేర్యాల పట్టణానికి చెందిన మల్యాల వేణు మోహన్ అన్నారు. తన మోకాలు బొక్క అరగడం వల్ల ఆస్పత్రిలో చేరడంతో అఖిల్ దాడి అనే ఎండి డాక్టర్ హడావిడి చేసి ఇప్పుడే ఆపరేషన్ చేయాలని తొందర పెట్టి 2 లక్షల ఎనభై వేలు తీసుకొని ఆపరేషన్ చేశారు. మూడు నెలలు గడవకముందే ఆ మోకాలు గతంలో మాదిరిగానే ఉండడంతో ఆందోళన చెందిన బాధితుడు డాక్టర్‌ను సంప్రదించగా ఫ్రీగా ఆపరేషన్ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసి మళ్లీ రెండు లక్షల ఎనభై వేల రూపాయలు మొత్తం 5లక్షల అరవై వేల రూపాయలు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ డాక్టర్, ఎండీపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇలాంటి శ్రీకర ఆసుపత్రిని పేద ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు.

# భూ సమస్య పరిష్కరించాలని పురుగుల మందు డబ్బాతో మహిళ హల్‌చల్

**గద్వాల నడిగడ్డ, మార్చి 4 జనం సాక్షి:**



జోగులాంబ గద్వాల రెవెన్యూ అధికారులు తన భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులో ఎక్కించారని, దాని తొలగించాలని కోరుతూ ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో కలెక్టరేట్‌లో హల్‌చచేసింది. గమనించిన పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామపురం చెందిన గోకారి బికి సర్వే నంబర్ 416 లో ఎరం భూమి ఉంది. అయితే దానిని ప్రభుత్వ భూమిగా రికార్డులోకి అధికారులు ఎక్కించారు. తన భూమిని అధికారులు తప్పుగా ప్రభుత్వ భూమిగా రాశారని, దానిని నా పేరు మీద మార్చాలని ఎన్నిసార్లు తహసిల్దార్, అదనపు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తన భూమిని తన పేర ఎక్కించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని అదనపు రెవెన్యూ కలెక్టర్ కార్యాలయం ముందు గోకార్ బి పురుగుల మందును సేవించడానికి ప్రయత్నించారు. గమనించిన పోలీసులు అడ్డుకున్నారు. బాధిత మహిళకు న్యాయం చేస్తామని అధికారులు చెప్పారు.

# తునికాకు సేకరణ ఎప్పుడు..?

- ఉపాధి కోల్పోతున్న గిరిజనులు..
- ఆందోళనలో ఆదివాసీలు..
- ప్రారంభం కాని కొమ్మకొట్టుడు పనులు..
- 26 యూనిట్లకే టెండర్లు ఖరారు..
- పెండింగ్‌లో 168 యూనిట్లు..
- సకాలంలో ప్రారంభిస్తేనే మేలు..



**ములుగు ప్రతినిధి,మార్చి 04(జనంసాక్షి):**
రాష్ట్రంలో లక్షలాది మంది ఆదివాసీలు,గిరిజనులు,పేదలకు తునికాకు సేకరణ ఉపాధిని కల్పిస్తున్నది. ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేది ఈ ఏడాది మాత్రం ఆ ప్రక్రియ నత్తనడకను తలపిస్తున్నది. ఇప్పటిదాకా టెండర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదు.

రాష్ట్రంలో 194 తునికాకు సేకరణ యూనిట్లు ఉంటే ఇప్పటి వరకు కేవలం 26 యూనిట్లకే టెండర్లు పూర్తిచేశారు. కొమ్మకొట్టుడు(ప్రూనింగ్) ప్రక్రియనూ మొదలుపెట్టలేదు. టెండర్లను, ప్రూనింగ్ ప్రక్రియలను సకాలంలో చేపట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముంది. తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారు.

మన రాష్ట్రంలో ప్రతి ఏటా కాళేశ్వరం, మంచిర్యాల, బాసర, రాజన్న, భద్రాద్రి, చార్మినార్, జోగులాంబ సర్కిళ్ల పరిధిలోని 14 జిల్లాల్లో (భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్, కొమ్రంభీమ్, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, వికారాబాద్, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్) తునికాకు సేకరణను చేపడతారు. దీనిపై ఆధారపడి ప్రత్యక్షంగా ఐదు లక్షలకుపైగా ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతర పేదలు లబ్ది పొందుతున్నారు.

పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నది. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్మకొట్టుడు(ప్రూనింగ్)పనులను ప్రారంభిస్తారు. ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుంది.సకాలంలో, ఎక్కువ ప్రాంతంలో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశముంటుంది. తద్వారా ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధి ఎక్కువగా దొరుకుతుంది. అయితే,తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం నెలకొంది. ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార?ండ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో టెండర్లు 90 శాతం దాకా పూర్తయ్యాయి. ఇక్కడ అటవీ శాఖ చొరవ తీసుకుని సరిగా స్పందించడం లేదని దీనిని బట్టే అర్థమవుతున్నది. సకాలంలో కొమ్మకొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున ఉపాధిని కార్మికులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.తునికాకు సీజన్‌లో ఒకొక్క కుటుంబం 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు సంపాదించుకుంటుంది.అంతే మొత్తాన్ని బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తుంది.
ఈ తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకునే ఆదివాసీ గిరిజనులు పెండ్లి, తదితర శుభకార్యాలను పెట్టుకుంటారు. దీనిపై ఆధారపడే సంతల్లో, మార్కెట్‌లో ఆర్థిక కార్యకలాపాలు బాగా పుంజుకుంటాయి. ట్రాన్స్‌పోర్టు రంగంలో గోడౌన్ల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ పనులు ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. ఇదంతా ఒక గొలుసుకట్ట చర్య.ఇలా తునికాకు సేకరణపై ఆధారపడి రాష్ట్రంలో ఐదు లక్షలకు పైగా కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. టెండర్ల సమయంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కాంట్రాక్టర్లు చెల్లించిన మొత్తాన్ని ఖర్చులు పోనూ మిగతా డబ్బును కార్మికులకే తిరిగి బోనస్ రూపంలో చెల్లించడం ఆనవాయితీ, దీన్ని 2006 నుంచి అమల్లోకి తెచ్చారు.

అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వమూ బోనస్ విషయంలో తీవ్ర అన్యాయం చేసింది. 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆదివాసీ, గిరిజన సంఘాల పోరాటల తర్వాత జిల్లాలకు అమౌంట్ విడుదల చేశామని సీసీఎఫ్ ప్రకటించారు.కానీ, జిల్లా, రేంజ్ అధికారుల నుంచి తునికాకు సేకరణ కూలీలకు మాత్రం అందలేదు, 50 శాతానికిపైగా కార్మికులకు ఇంకా బోనస్ చెల్లించలేదు.

**రాష్ట్ర ప్రభుత్వం, ఆటవీశాఖ చొరవ చూపకుంటే తునికాకు సేకరణ కూలీలకు అన్యాయం..**
**ఆదివాసీ, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు రవికుమార్.**
రాష్ట్ర ప్రభుత్వం,అటవీశాఖ జాప్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తునికాకు సేకరణ కార్మికుల్లో ఆందోళన నెలకొంది.
రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే సీజన్‌లో జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మార్చి ఆరో తేదీన జరిగే టెండర్ల ప్రక్రియలోనైనా జాప్యం లేకుండా మిగిలిపోయిన 168 యూనిట్ల అన్నింటిలోనూ ఖరారయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లింపులు కూడా వేగవంతం చేయాలి. ఇప్పటిదాకా 50 ఆకుల తునికాకు కట్టకు రూ.3 మాత్రమే ఇస్తున్నారు ఇది సరికాదు కనీసం కట్టకు రూపాయినైనా పెంచి రూ 4 చెల్లించాలి. తునికాకు సేకరణ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి.

# హస్తం గూటికి తొర్రూరు సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు

- అవిశ్వాసానికి ముందే దూకుడు పెంచిన కాంగ్రెస్
- ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేరికలు



**పాలకుర్తి, మార్చి 04 (జనంసాక్షి) :**
మండలంలోని ఎల్లారాయని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డిని తొలగించేందుకు తొమ్మిదిమంది డైరెక్టర్లతో కలిసి అవిశ్వాసానికి తీర్మానం చేయించి డిసిఒకు ఫిర్యాదు చేయించాడనే ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు చేసి వారం గడవకముందే అవిశ్వాసం వీగిపోవాలని లక్ష్యంతో ఝాన్సీ రెడ్డి కారు పార్టీలో ఉన్న చైర్మన్ తో వైస్ చైర్మన్, డైరెక్టర్లను సోమవారం హస్తం గూటికి చేర్చుకున్నారు. అవిశ్వాసానికి ముందే దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ టి..బిఆర్ఎస్ ను మట్టి కరిపించేలా వ్యూహరచనలు చేశారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాలకుర్తి నియోజకవర్గం లో ఆట మొదలుపెట్టిన ఝాన్సీ రెడ్డి బిఆర్ఎస్ నేతలపై దృష్టి సాధించారు. పాలకుర్తి నియోజకవర్గం లో మాజీ మంత్రి పేరు వినపడకూడదనే లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేశారు. తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చాడనే అభియోగంతో అవిశ్వాసానికి శ్రీకారం చుట్టారు. అవిశ్వాసానికి డైరెక్టర్లు హాజరు కాకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి సహకరించిన చైర్మన్ గోనె మైసిరెడ్డిని చైర్మన్ గానే కొనసాగించాలని దృఢ సంకల్పంతో ఝాన్సీ రెడ్డి రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల మెజారిటీ స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో మరింత మెజారిటీ తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని సామాజిక వర్గాలకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

**హస్తం గూటికి సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి**
మండలంలోని తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి తో పాటు వైస్ చైర్మన్ బానోతు రందన్ నాయక్, డైరెక్టర్లు దామర అంజయ్య, పులి ప్రభాకర్ గౌడ్, ముస్కు కేశవ రెడ్డి, బిఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు ఏనుగు అంజి రెడ్డిలు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైసిరెడ్డి మాట్లాడుతూ అవిశ్వాసం పేరుతో చైర్మన్గా తొలగించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్ర చేశాడని విమర్శించారు. కుట్రలకు ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ తీరు మారలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బోబ్బాల రమణారెడ్డి, , మాజీ సర్పంచ్ లు పోగు శ్రీనివాస్, పసులాది వెంకటేష్, బక్క పుల్లయ్య, మాచర్ల పుల్లయ్య, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బిర్రు సోమన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరలో ఆపద్బాంధవులుగా నిలిచిన 108 అంబులెన్స్ అత్యవసర సేవలు ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్

**తాడ్వాయి - మేడారం, మార్చి 04(జనంసాక్షి).**



తెలంగాణ కుంభమేలాగా ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజనుల జాతర గా ప్రపంచ స్థాయికి చేరిన ఆదివాసుల సాంస్కృతిక సంప్రదాయాల పండుగ సమ్మక్క సారక్క మహా జాతర రెండేళ్లకు ఒక్కసారి నిర్వహించే జాతరను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కోటిన్నర భక్తులకు జాతర లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర సేవల కోసం 40 బైక్ అంబులెన్స్ లను,16 అంబులెన్స్ లను జాతరలో భక్తులకు అత్యవసర సేవలు అందించడానికి అందుబాటులో ఉంచి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా విజయవంతం చేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108, 102 కార్యనిర్వహణాధికారి పాటి శివకుమార్ తెలిపారు. ఈ జాతరలో భక్తులు అధికంగా ఉన్న చోట నలుమూలల చిన్నపాటి అత్యవసర సేవల కొరకు బైక్ అంబులెన్స్ లను రద్దీగా ఉన్నచోట ఏర్పాటు చేశామని, జంపన్నవాగు, గుడి ప్రధాన ద్వారం, చిలకలగుట్ట, కన్నెపల్లి సారాల్లమ్మ ఆలయం వద్ద, ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తొక్కిసలాటలు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదాలను వెంటనే స్పందించేలా 130 మంది సిబ్బంది తో సిగ్నల్ సమస్య రాకుండా వాఖీ టాఖీల సహాయంతో 24 గంటల పర్యవేక్షణ లో పూర్తి అత్యవసర సేవలు అందించినట్లు ప్రోగ్రామ్ మేనేజర్ తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆక్సిజన్ సదుపాయం, జ్వరం, వాంతులు, విరేచనాలు, షుగర్, బిపి, శ్వాస కోశ సంబంధిత బాధితుల నుండి మొదలుకొని ప్రతి ప్రమాదం నుండి బయటపడేసినట్లు అన్నారు. ఫిబ్రవరి17 న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ చే 40 బైక్ అంబులెన్స్ లను ప్రారంభించి 25 వ తేదీ వరకు 2978 అత్యవసర కేసులకు సేవలు అందించి రికార్డు సృష్టించారని, 16 అంబులెన్స్ లతో 965 ప్రమాద కేసులను ఛేదించినట్లు ఈ సేవలు ఫిబ్రవరి 20 నుండి 25 వరకు పూర్తి స్థాయిలో24 గంటలు అందుబాటులో ఉంచామని అన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన, జంపన్న వాగులో తొక్కిసలాటలో గాయపడి కోన ఊపిరితో ఉన్న బాధితులు, షుగర్, జ్వరం, బిపి వివిధ రకాల 100 మంది ప్రమాద భాదితులను మెరుగైన వైద్యసేవల కోసం జిల్లా ఆసుపత్రికి, మరియు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రులకు తరలించడంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురైనప్పటి పూర్తి అవగాహన ఉన్న108 సిబ్బందితో ప్రధమ చికిత్స అందిస్తూ చేరవేశామని అన్నారు.

**కొనసాగుతున్న అంబులెన్స్ సేవలు**
**ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్..**
మేడారం సమ్మక్క సారక్క జాతర నిర్వహణ తేదీల నుండి తిరుగువారం మొదలుకొని నేటి వరకు భక్తులు వస్తుండడంతో మేడారం మెడికల్ క్యాంపు వద్ద అంబులెన్స్ ని అత్యవసర సేవలు అందించడానికి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అంబులెన్స్ సేవలు మార్చి6 వరకు అందుబాటులోఉంటుందని భక్తులు ఈఉచితసేవలువినియోగించుకోవాలని అన్నారు.

## నూతన సి సి రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**కొడకండ్ల, మార్చి 04 (జనంసాక్షి)**



కొడకండ్ల మండల కేంద్రంలో,మొండ్రాయి గ్రామంలో నూతన సీసీ రోడ్డు మరియు సేడ్ కాలువల ఎమ్మెల్యే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. అనంతరం యశస్విని రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని, నిర్లక్షపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు, పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలను ఆదార్శ గ్రామలుగా తీర్చిదిద్దడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ జీ ఎస్ ఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యకయ్య, స్థానిక యం పి పి జ్యోతి, కొడకండ్లకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ , జిల్లా నాయకులు సోమనర్సయ్య ,అబ్దుల్లా, రవీందర్ ,పాలకుర్తి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మండల ముఖ్యనాయకులు, బిక్షపతి, రమేష్ ,కలీం, మురారి శెట్టి అంజయ్య, వెంగళరావు, అధికారులు, యూత్ నాయకులు, దూదిమెట్ల యాకేష్ యాదవ్ మార్గం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

### జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ బ్యూరో (జనంసాక్షి ):**



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 112 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తు లను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాంజిపేట గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన బిట్ల నరేష్ భూమికి సంబంధించి తమ ఆస్తిని అమ్మినట్టు ఎటువంటి ఆధారం లేకపోవడంతో సాధా బైనామా రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కన్నెబోయిన గూడెం గ్రామం, నర్మెట మండలానికి చెందిన జయరాజు తన భూమిని అక్రమంగా తన అన్న పేరు మీదకు రాయించుకున్నాడని, చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జనగామ ఆర్డీఓకు దరఖాస్తు చేసియున్నారు. పసరమడ్ల గ్రామానికి చెందిన ప్రజలు తమ ఇండ్ల స్థలాలను ఊరి సర్పంచి భయభ్రాంతులకు గురిచేసి 10 మంది ఇళ్ళ స్థలాలను గుంజుకున్నారని, తమ ఇళ్ల స్థలాలను తమకు ఇప్పించాలని జనగామ డిపిఓ కు ఆర్జీ ద్వారా కోరారు. షాపల్లి గ్రామం, జఫర్గడ్ మండలానికి చెందిన అమరేందర్ రెడ్డి తమ భూమి పై విచారణ చేసి తమకు వచ్చే భాగాన్ని ఇప్పించి తమ పేరును నమోదు చేయవలసిందిగా ఎంఆర్ఓ జఫర్గడ్ కి వినతిపత్రం సమర్పించనైనది. చిన్న రామంచర్ల గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన అందె మల్లేశం అక్రమ పట్టా భూమి రద్దు కొరకు బచ్చన్నపే తహసిల్దార్ కు దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యం కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి

### వరంగల్ జిల్లా కలెక్టర్ లో వినతులు స్వీకరణ..

**వరంగల్ ప్రతినిధి మార్చి 4 (జనంసాక్షి) :**



ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై స్వీకరించిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను బట్టి వారికి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాదు ముఖ్య మంత్రి పేషి ప్రజావాణిలో జిల్లా కు చెందిన అర్జీలు సంబంధిత శాఖల అధికారులకు ఆన్లైన్ లో పంపించడం జరిగిందని, వాటిని పరిశీలించి పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అదనపు కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.నేటి ప్రజావాణి లోమొత్తం 148 దరఖాస్తులు స్వీకరించి నట్లు అధికారులు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించి 114, శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.ఈ ప్రజావాణిలో నర్సంపేట ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసెల్య దేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళ ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి, మార్చి 04 (జనంసాక్షి):**



సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనం లో "మార్చి, 8న " అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా మహిళ ఉద్యోగుల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 4వ మరియు 5వ తేదీలలో ములుగు జిల్లా మహిళా ఉద్యోగులందరికీ చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, మరియు టగఫ్ వార్ క్రీడా పోటీలు జిల్లాలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లా మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో పాల్గొనాలని ఉద్యోగులకు విధులలో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిడబ్లుఓ స్వర్ణలత లేనినా, జిల్లా మైనారిటీ అధికారి ప్రేమలత,కలెక్టరేట్, ఆర్డీవో,జిల్లా లోని మహిళ ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

**ములుగు ప్రతినిధి,మార్చి04(జనం సాక్షి):**
ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ,అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం మూడు (35)దరఖాస్తులు రాగా (30) రెవెన్యూ ,(05)ఇతర శాఖ కు చెందినవి ఉన్నాయి.వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తేది.7 మార్చి 2024 న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి చే ములుగు జిల్లా, నియోజక వర్గం సమావేశం నిర్వహించనున్నOదున, వివిధ శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసి మంగళ వారం కలెక్టరేట్ లో అప్పగించలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డి ఓ శ్రీనివాస్ కుమార్, వైద్య అధికారి అలేం అప్పయ్య,డిఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, ఎల్డిఎం రాజ్ కుమార్,డిడబ్లుఓ స్వర్ణ లత లేనిన,డిపిఓ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థల విధ్వంసం

● ప్రజా వ్యతిరేక విధానాలపై మాస్లైన్ పోరాటం ● ఖమ్మంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ

**ఖమ్మం బ్యూరో, మార్చి 4 (జనంసాక్షి):**
మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థలు విధ్వంసానికి గురయ్యాయని ఆయన పాలన నియంతలను తలపిస్తున్నదని సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ నేతలు పేర్కొన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, ప్రజాస్వామికంగా వ్యవస్థలను ఇబ్బంది పెడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్లు ఇష్టానుసారంగా -వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, పిసిసి, సిపిఐ (ఎంఎల్) ఆర్బి పార్టీలు రాజకీయ సైద్ధాంతిక చర్చల తర్వాత సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ పార్టీ పేరుతో ఒకే వేదిక మీదకు వచ్చాయి. ఈ సందర్భంగా ఖమ్మంలో ఆదివారం భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహించారు. రవన్న.. "సంతోష్ రాణా మైదానం (పెవిలియన్ మైదానం) లో కెచ్చల రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ నేత ప్రదీప్ సింగ్ ఠాగూర్ -మాట్లాడుతూ ఐక్యతకు ముందు గతంలో జరిగిన ఓ పెద్ద తప్పిదాన్ని విప్లవ పార్టీలు గుర్తించాయని ఆ తప్పిదాన్ని సరి చేసేందుకు భవిష్యత్తులో బలమైన -విప్లవోద్యమ నిర్మాణం కోసం మాస్లైన్ అవతరించాయని ఇక ముందు రాజకీయ సైద్ధాంతిక అవగాహనతో ముందుకు పోవడమే గాక పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఖమ్మం నగరంలో విప్లవ పార్టీల ఐక్యత మహాసభ జరగడం సంతోషకరమని ఈ ప్రాంతం అనేక ప్రజా ఉద్యమాలకు వేదికగా నిలిచిందని ఠాగూర్ తెలిపారు. సిపిఐ ఆ తర్వాత సిపిఎం ఏర్పడిందని సీపీఎం నుంచి నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, సంద్ర పుల్లారెడ్డి లాంటి వారు చీలిన తర్వాత రాను రాను విప్లవ పార్టీలు బలహీనపడ్డాయని చీలికే ఈ బలహీనతకు కారణమన్నారు. మొట్టమొదటి సారి విప్లవ పార్టీలు కలిసి అతిపెద్ద కమ్యూనిస్టు పార్టీగా అవతరించాలనే లక్ష్యంతో సభలు నిర్వహిస్తున్నామని ఇది ఒక చారిత్రాత్మకమైన రోజని ఠాగూర్ పేర్కొన్నారు. పెట్టుబడిదారి -సమాజం నుండి సోషలిజం సమాజం వైపు ప్రజలను మళ్లించేందుకు సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ పని చేస్తుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, ప్రజాస్వామికంగా -వ్యవస్థలను ఇబ్బందులు పెడుతున్న ప్రస్తుత పాలకుల తీరుపై అన్ని విప్లవ పార్టీలు ఒక వేదికగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అది కూడా ఆర్ఎస్ఎస్, బిజెపి, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా జరగాలని ఠాగూర్ తెలిపారు. ఐక్యత ఉద్దేశం, లక్ష్యం ఫాసిస్టు వ్యతిరేక పోరాటమేనన్నారు. పాలకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మెజార్టీ, మైనార్టీ ప్రతిపాదికన మతాన్ని వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పుడిప్పుడే ఆర్ఎస్ఎస్, బిజెపిలను ప్రశ్నిస్తున్నారని దీనికి మాస్లైన్ పార్టీ మరింత ఉతమిస్తుందన్నారు. నితీష్ కుమార్ రంగు దేశ ప్రజలు గ్రహించారని ఇదే సమయంలో ప్రశ్నించే గొంతులపై -బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగిస్తూ భయపెడుతుందని, జైళ్లకు పంపుతుందని ప్రదీపకుమార్ ఠాగూర్ ఆరోపించారు. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ "ఇండియా వేదిక వస్తుందని కానీ అది రాజకీయ ప్రత్యామ్నాయమే కానీ మరోకటి కాదన్నారు. కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అధికారానికి మాత్రమే కాని బిజెపి -వ్యతిరేక విధానాలకు కాదన్న ఠాగూర్ కమ్యూనిస్టులు అధికారంలో ఉంటే సరళికర విధానాలను అమలు చేస్తున్నారని విపక్షంలో ఉంటే వ్యతిరేకిస్తున్నారన్నారు. -ఈ దేశంలో సంక్లిష్ట స్థితి నెలకొందని ఇటువంటి పరిస్థితులలో సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ మూడు విధానాలతో ముందుకు సాగుతుందన్నారు. ఒకటి విప్లవ పార్టీల ఐక్యత, రెండవది బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలపై పోరాటం, మూడవది ప్రజా హక్కుల రక్షణ తదితర విషయాలపై ప్రజా పోరాటాలని ఠాగూర్ -తెలిపారు. ఈ దేశంలో నక్సలైట్ ఉద్యమాలు ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నాయని ఆయన తెలిపారు. సిపిఐ (ఎంఎల్) మాస్లైన్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ నరహంతక మోడీ పాలనలో దేశంలో ఒక భయానక పరిస్థితి నెలకొన్నదన్నారు. మోడీ హిట్లర్కు వారసుడని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం సెక్యులర్ శక్తులపైన మైనార్టీల పై నిర్బంధాన్ని అమలు చేస్తుందని దీనితో ఈ దేశానికి పాడు కాలం దాపురించిందన్నారు. సోషల్ మీడియా ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని రంగారావు ఆరోపించారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడి చేస్తుంటే మోడీ ఇజ్రాయిలు మద్దతిచ్చారని -ఆరోపించిన రంగారావు మణిపూర్లో అమానుష దాడులు జరుగుతుంటే మహిళలను వివస్త్రలను చేస్తుంటే మోడీ కనీసం మణిపూర్ రాష్ట్రంలో పర్యటించలేదన్నారు. కార్పొరేట్ మీడియా, వాట్సప్ యూనివర్సిటీలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అయోధ్య రాముడు, మసీదుల కూల్చివేతలే తమకు అధికారాన్ని ఇస్తాయని ఫాసిస్టు శక్తులు భావిస్తున్నాయన్నారు. రామ రాజ్యమంటే హింస కాదని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించడమన్నారు. ఢిల్లీలో మద్దతు ధర కోసం రైతులు పోరాడుతుంటే కనీస భరోసా ఇవ్వలేని ఈ ప్రభుత్వం మైనార్టీలపైకి కొందరిని రెచ్చగొడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రజాస్వామిక తెలంగాణ రూపుదిద్దు కోలేదని కేసిఆర్ పాలన నిజాం పాలనను తలపించిందన్నారు. కబ్జాలు, దాడులకు నిలయంగా మారిందని ,సచివాలయం ముఖం చూడని ముఖ్యమంత్రిగా కేసిఆర్ పనిచేశారన్నారు. కేసిఆర్ పాపాలే కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చాయని కాంగ్రెస్ పాలన కొత్తేమి కాదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ హామీని కూడా అమలు చేయాలన్నారు. ఈ సభలో సిపిఐ(ఎంఎల్) మాస్ నేతలు ,సుభాల్దేవ్, సంజయ్ సింఘ్వీ, దినిష్ గోహైన్, కెజి రాంచందర్, కె.రమ, ఆర్, చంద్రశేఖర్, గుమ్మడి నర్సయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు. పూజారి,జీవన్ కుమార్, రవిబాబు, నెట్కార్, త్రివేది తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి హ్యాట్రిక్ అవకాశం లేదు

## పేదరికానికి కారకులు పాలకులే

## కమ్యూనిజమే నిజమైన ప్రత్యామ్నాం

## ఖమ్మం సహా, ఐదింటిలో ఏదోఒకస్థానం నుంచి పోటీ




**ఖమ్మం బ్యూరో,మార్చ్ 4 (జనంసాక్షి):**
సి.పి.ఐ పార్లమెంటరీ సదస్సులో కూనంనేని ఖమ్మం 4 మార్చి : దేశంను అన్ని రంగాలలో వెనుకబాటు తనానికి గురిచేసిన మోడీ మూడోసారి ప్రధాని అయ్యే అవకాశం లేదని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాముడు, మతం వేరని పాలన పై ప్రజల అభిప్రాయం వేరని ఆయన స్పష్టం చేశారు. రామ భక్తులందరూ బీజేపీ కార్యకర్తలుకదన్న విషయాన్ని బీజేపీ ఆర్. ఎస్. ఎస్లు తెలుసుకోవాలన్నారు. ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సి.పి.ఐ సదస్సు సోమవారం స్థానిక ఎం. బి. గార్డెన్స్ జరిగింది. సి.పి.ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అహుతులను వేదిక మీదకు ఆహ్వానించగా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్పాషా అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు మరింత పేదలవుతున్నారని పాలకులు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితిపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మారిన జీవన పరిస్థితులలో నెలకు రూ.20 వేలు ఖర్చు చేయగలిగేవారు కూడా పేదలేనని ఆయన తెలిపారు. ప్రజల మధ్య అగాదాలు సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదని హిందూ మతం బీజేపీతో రాలేదని బీజేపీ ఓటమి తర్వాత పోదని బీజేపీ అనుబంధ మతసంస్థలు ఉన్మాదాన్ని రెచ్చగొడు తున్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ ప్రభ మసక బారుతుందని అనేక రాష్ట్రాలలో ఇండియా కూటమి పక్షాల మధ్య అవగాహ కుదరడంతో బీజేపీ బెదరింపులకు పాల్పడుతుందని సాంబశివ రావు తెలిపారు. రామాలయం నిర్మించినా ఏటా 2 కోట్ల ఉద్యోగా లివ్వలేదని, రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని, కార్మికులకు హక్కులు దక్కలేదని దీనితో మోడీ ఏమిచేశారని ప్రశ్న ఉద్భవిస్తుందని అదే మోడీ ఓడిస్తుందన్నారు. నితీష్ కుమార్ తిరిగి ఎన్డీఏలో చేరిన తరువాత బీహార్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మిగిలిన ఉత్తరాధి రాష్ట్రాలలో గత ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మళ్ళీ బీజేపీకి రాబోవన్నారు. తెలంగాణలో బి.ఆర్. ఎస్ ఓటమి తర్వాత మరింత బలహీనపడింది. సెంట్ మెంట్ పునాదులపై గెలిచిన టి.ఆర్.ఎస్. సెంటిమెంట్తో పాటు క్యాడర్ కూడా పోయిందన్నారు. రానున్న పార్లమెంట్ఎన్నికల్లో ఖమ్మం, నల్లగొండ, భవనగిరి, వరంగల్, పెద్దపల్లి స్థానాలలో ఏదొకస్థానాన్ని కేటాయంచాలని కాంగ్రెస్కు ప్రతిపాదిం చామని ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కమ్యూనిస్టులు బలంగా వుండి టి.ఆర్.ఎస్.పై పోరాడిన చోట దక్కిందని, ఇప్పటికీ కమ్యూనిస్టులు బలంగా ఉన్నారన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గెలుపు ఓటములను బేరేజ్ వేసే క్రమంలో కొన్ని సందర్భాలలో ఓట్లు తగ్గిఉండవచ్చు కాని కమ్యూనిస్టుల పునాదులు బలంగానే ఉన్నాయని సాంబశివరావు తెలిపారు. బి.ఆర్.ఎస్, బీజేపీలను మరోసారి ఓడించాలంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేయక తప్పదన్నారు. సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని బలమైన శాఖల నిర్మాణం జరగాలన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఓడించాలని సాంబశివరావు పిలుపు నిచ్చారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా ఈ సదస్సులో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్చైర్మన్ మహ్మద్ మౌలానా, కార్యవర్గసభ్యులు బి. అయోధ్య, సి.పి.ఐ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు మిర్యాల రంగయ్య, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, మున్నాలక్ష్మికుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కె.సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కొండపర్తిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.




## ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం అర్బన్, మార్చి,04(జనంసాక్షి)
మార్చి,01 నుండి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్లో దరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండల తహశీల్దారు కార్యాలయంలో దరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయా విస్తరణ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆర్ఐలు, డిటిలతో కూడిన బృందం అర్జిదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం రూరల్ తహశీల్దారు పి.రాంప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మార్చి 4 (జనంసాక్షి) :**
ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ధరణి పర్యవేక్షకులతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మార్చి 1 నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ కు ముందు 10265 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు క్షేత్ర, రికార్డ్స్ నమోదు పరిశీలనల అనంతరం ప్రత్యేక డ్రైవ్ లో 1300 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. వీటిలో 800 దరఖాస్తులను ఆమోదించి, రైతులకు పాస్ బుక్ ల జారీకి సిఫారసు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ఆదివారం కూడా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు, ఆదివారం కలెక్టర్ సుమారు 510 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపడుతున్నట్లు ఆయన అన్నారు. మండలాల్లో అధికారులతో బృందాలు ఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, డిటి లతో బృందాలు ఏర్పాటుచేసి, మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా స్థాయిలో కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు ప్రతి దరఖాస్తు నమోదు చేస్తూన్నట్లు ఆయన అన్నారు. రికార్డుల ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు గ్రామస్థాయిలో అర్జీదారుల భూముల వరకు బృందాలు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకుని, రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. మండలాల నుండి వచ్చిన దరఖాస్తులు, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లోని పర్యవేక్షకులచే పరిశీలన చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో పర్యవేక్షకునికి 5 మండలాల చొప్పున బాధ్యతలు అప్పగించినట్లు ఆయన అన్నారు. తహసీల్దార్ల నుండి ఆర్డీవో, అదనపు కలెక్టర్ ల ద్వారా కలెక్టర్ కు సమర్పించిన ఫైళ్లు, పర్యవేక్షకులు క్షుణ్ణ%శీ%గా పరిశీలించి, ఆంగీకారం/తిరస్కరణ విషయమై తగు నివేదికతో కలెక్టర్ కు సమర్పించి, కలెక్టర్ ఆమోదం పిదప ధరణిలో అప్లోడ్ చేస్తారని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, ఓఎస్డీ నాగేశ్వరరావు, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 11 వరకు పోలీస్ యాక్ట్ అంక్షాలు

### యధావిధిగా అమలు.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో, మార్చి 04(జనంసాక్షి)**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మార్చి 11వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ యధావిధిగా అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.పోలీస్ యాక్ట్, 2015 సెక్షన్ 22 (3) హైదరాబాదు సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఎఫ్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలుల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు ,ఊరేగింపులు,డీజే లు నిర్వహించరాదని సూచించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు .ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

**డీజే లకు అనుమతి లేదు**
నివాస, వాణిజ్య ప్రాంతాలలో,బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న %ణజీ% లతో ఊరేగింపులు చేస్తూ..పిల్లలు, వృద్ధులు, రోగులు మరియు విద్యార్థులు,సాదారణ ప్రజలకు,తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న %ణజీ% లకు అనుమతి లేదని తెలిపారు.ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్, 2016 ఐపిసి 188 మరియు U/S 76 శిక్షకు బాధ్యత వహిస్తారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ

● ఈ మేరకు చర్చించి, ప్రకటించిన కేసీఆర్ ● పార్టీ శ్రేణుల హర్షం - వాడవాడలా సంబురాలు

**ఖమ్మం జిల్లా బ్యూరో, మార్చి 04(జనంసాక్షి) :**
అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి, ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీ తో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు . ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళు తూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ , కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు.నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.



**హర్షం - సంబురాలు**
నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షధ్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.



## ఇంటర్ మీడియట్ పరీక్షల సరళిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం అర్బన్, మార్చి,04(జనంసాక్షి)
ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.



## సంకల్పం, ప్రణాళిక, పట్టుదల, విజయానికి సోపానాలు

**కామారెడ్డి మార్చ్ 4 (జనంసాక్షి):**
సంకల్పం, ప్రణాళిక, పట్టుదల విజయానికి సోపానాలని కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పోతాయిపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు హేమంత్ కుమార్ ,కమ్మరి అజయ్, రాజశేఖర్,సంద బాలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గట్టి సంకల్పబలంతో, ఆత్మవిశ్వాసంతో, ప్రణాళికతో కృషి చేస్తే విజయాన్ని పొందుతామన్నారు. 10వ తరగతి తరువాత అనేకమైన అవకాశా లు ఉంటాయని వాటిని వినియోగించుకుని ఉన్నత శిఖరా లను చేరి దేశ సేవలో ముందుండాలని తెలిపారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, పోతాయిపల్లి ప్రత్యేక అధికా రి అంజల్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ సంస్థ చేస్తున్న సేవలు అద్భుతమైనవని విద్యార్థుల భవిష్యత్తును మార్చడా నికి వారు చేస్తున్న కృషిని అభినందించారు. 10వ తరగతి విద్యా ర్థులకు ఆకుల ప్రవీణ్, కమ్మరి అజయ్ లు కలిసి పరీక్ష ప్యాడ్స్ ను బహుమతిగా అందించారు. హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణాకర్ రావు, సి ఆర్ పి సంఘాగౌడ్, ఆకుల ఆనంద్, గణేష్, సాహిత్ గ్రామస్తులు సంద బాలయ్య, తోట పోశయ్య, లక్ష్మీనారాయణ, రామలింగం, డాక్టర్ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి శివరంజని, బాబు, రాజేశ్వర్, సంతోష్ రెడ్డి, జావిద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింత

**రామగిరి,(జనంసాక్షి):**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ జమీల్ దాదాపు 3 నెలల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్ పోయినది అని అఇఎఖీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసినారు. వారి యొక్క మొబైల్ ఫోన్ను ,(సాంసంగ్ ఫోను) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. వాటిని వెంటనే ఈ రోజు మొబైల్ ఫోన్ బాధితుని పిలిచి పోలీస్ స్టేషన్లో అందజే యడం జరిగింది.

# లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాలి

**వేసవిలో మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్త చర్యలు ● రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**

**అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి ● ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మధు**

**గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి) :**
ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.సోమవారం ఎన్టిపిసి మిలీనియం హాల్‌లో నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగు నీటి, మైనింగ్,పశు సంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఒక్క అర్హుడు సైతం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా ఉండవద్దని ఆయన అధికారులకు సూచించారు.రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ డి-83, డీ-86 కాలువల కింద చివరి ఆరికట్టు



వరకు సాగునీరు అందాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.గొర్రెల పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇప్పటికే డీడీలు చెల్లించి గొర్రెల యూనిట్ల రాని వారికి డిడీ సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు .గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు నిబంధన మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ఇసుక డంపుల నుంచి లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు.గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు, పెద్దపల్లి జిల్లా నివాసుల సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తీసుకువెళ్లే అవకాశం ఉందని, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, డం పుల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు.సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములు పలు అంశాల పై ప్రశ్నలు లేవనెత్తారు. జిల్లాలో నూతనంగా మినీ అంగన్వాడి కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ, ఇంట్రా పనుల నాణ్యత, చెల్లించిన బిల్లులు తదితర అంశా లపై విచారణ జరపాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్ట ప్రకారం జరగాలని, గ్రామసభ నిర్వహించి పనులు గుత్తేదా రులకు అప్పగించాలని ఆయన పేర్కొన్నారు.జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సీఈవో కె.నరేందర్, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు,ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పీఎఫ్ ఫ్లాగ్ మార్చ్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 03 (జనంసాక్షి)**
ఫెమిలైజేషన్ ఎక్ససైజ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో సోమవారం కరీంనగర్ రూరల్ డివిజన్ లోని మొగ్ధంపూర్, చొప్పదండి, రామడుగు మండల కేంద్రం లలో గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్



నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌నందు ఆర్ఏఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు, రూరల్ ఏసీపీ వెంకటరమణ, ఇన్స్పెక్టర్ లు రూరల్ ప్రదీప్ కుమార్, ప్రకాష్ గౌడ్ (చొప్పదండి) రవి రోషన్ (ఆర్.ఏ.ఎఫ్) లలితగోప్ నారాయణ్ (ఆర్ఏ.ఎఫ్), సురేష్ (ఆర్.ఐ.అడ్మిన్)ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించండి

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనంసాక్షి) :**ధరణి పెండింగ్ కేసులను తహసీ ల్దార్లు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ కేసులపై జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి పెండింగ్ ఫైల్లను త్వరగా క్లియరెన్స్ చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజావాణి, ప్రజాదర్బార్ విన్నపాలను వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి తహసీల్దార్ లందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. ఎప్పటి సమస్యలను అప్పుడే పరిష్కరించాలని, నెలల తరబడి ఉంచుకోవద్దని సూచించారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉంటూ, లేనిపోని ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. ఫైల్స్ క్లియరెన్స్, పలు అంశాలపై




సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డి.ఆర్.ఓ పవన్ కుమార్, డిపిఓ రవీందర్, ఆర్డిఓ కె.మహేశ్వర్, వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## పొన్నంకు ఆత్మీయ సన్మాన సభ

**కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనంసాక్షి) :**కులగణన కోసం తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా మంత్రి పొన్నం అభినందన సభ 7న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ కరపత్రాలను సోమవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... బీసీల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లతో పాటు బీసీల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే బీసీ కులగణన బిల్లుకు నాయకత్వం వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఈనెల 7వ తేదీన ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని కరీంనగర్ ఇందిరా గార్డెన్, పద్మనగర్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల సభ్యులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్ తో పాటు, పలు బీసీ కుల సంఘాల ప్రతినిధులు పురమల్ల శ్రీనివాస్, మెతుకు సత్యం, కర్ర రాజశేఖర్, రవి ముదిరాజ్, ఎ.కిరణ్ కుమార్, కేశపెద్ది శ్రీధర్ రాజు, బొల్లం లింగమూర్తి, వీర దేవేందర్ పటేల్, మిసా బీరయ్య, బీర్ల బీరయ్య, ఆది మల్లేశం నాంపల్లి శ్రీనివాస్, మహేందర్ రాజు, బోనాల శ్రీనివాస్, ఆలకుంట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సానిటేషన్ డ్రైవ్..



**గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి) :**
రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని బస్‌స్టాండ్ ఎదుట స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు జెసిబి యంత్రం, అదనపు సిబ్బంది సేవలను ఉపయోగించుకొని ఎల్లప్పుడూ రద్దీగా ఉండే మున్సిపల్ ఆఫీసు టి జంక్షన్ నుండి బస్ స్టాండ్ వరకు చెత్తా చెదారం తొలగించడంతో పాటు రోడు ప్రక్కన బండ రాళ్ళను తొలగించి ఎత్తు పల్లాలను చదును చేశారు.పారిశుధ్య సేవకులకే చెత్త ఇవ్వాలని రోడ్డు ప్రక్కన ఫలహార శాలలు, టీ స్టాల్ తదితర దుకాణదారులకు అవగాహన కల్పించారు. అవసరమైన పక్షంలో ఉపయోగించడానికి స్థానిక పారిశుద్ధ్య సేవకుల ఫోన్ నెంబర్ ముద్రించిన కరపత్రం వారికి అంద జేశారు.ఇక నుండి చెత్త బయట పడ వేసిన వారికి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## సింగరేణి 'సేవా' ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి) :**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి రామగుండం ఏరియా-1 సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు వివిధ ఆటల పోటీలు, వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.జీఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో మహిళలకు ఆటల పోటీలు చేపట్టారు. సోమవారం జరిగిన ఈ పోటీలను ఆర్‌జీ-1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి-శ్రీనివాస్ జెండా ఊపి పారంభించారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాసు మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.మహిళలకు ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు.ఈ పోటీలకు ఆధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.గెలుపొందినవారికి ఈనెల 7న మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా సేవా భవన్‌లో బహుమతుల ప్రదానం చేస్తామని తెలిపారు.సేవా కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, సేవా మహిళలు పాల్గొన్నారు.

## 8న మెట్రో రెండో దశ

మేర అందుబాటులో ఉంది. మియాపూర్ నుంచి ఎల్బీనగర్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్, నాగోల్ నుంచి రాయదుర్గం వరకు కనెక్టివిటీ ఉంది. కొత్తగా నిర్మించే 5.5 కి.మీ. అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా నేరుగా ఫలక్‌నుమాకు చేరుకోవచ్చు. కారిడార్ 4, 5, 6, 7 మార్గాల్లో రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసిన ప్రభుత్వం.. వాటి నిర్మాణానికి శంకుస్థాపన ఎప్పుడనేది వెల్లడించాల్సి ఉంది. ఈ మార్గం రాకతో నిత్యం రద్దీగా ఉండే ఏరియాలో ట్రాఫిక్ తిప్పలు తప్పించడానికి మెట్రో ట్రైన్ మంచి మార్గం సుగమం కానుంది.. మూడు లైన్లుగా గ్రేటర్ హైదరాబాద్ లో 2017 నుంచి మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం 69కి. మీటర్ల పొడవు ఉన్న లైన్ మార్గాన్ని మొదటి దశ విస్తరణలో భాగంగా 74 కి. మీటర్లుకు పెంచుతున్నారు. ఎన్నో ఎళ్లుగా హైదరాబాద్ లో పాత బస్తీ ప్రాంతంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అయితే హైద్రాబద్ మెట్రో రైల్ సంస్థ తీసుకున్న నిర్ణయంతో పాతబస్తీకి మెట్రో మోక్షం కలగనుంది. జేబీఎస్ నుండి ఎంజిబిఎస్ వరకు ఉన్న గ్రీన్ లైన్ మెట్రో మార్గాన్ని ఓల్డ్ సిటీ మీదుగా ఫలక్ నుమా వరకు పొడిగించ నున్నారు. ఈ మేరకు మార్చి 8న ఓల్డ్ సిటీలో 5 కి.మీ మెట్రో లైన్ నిర్మాణ ప్రాజెక్టుకు భూమి పూజ చేయనున్నట్లు హైద్రాబద్ మెట్రో రైల్ సంస్థ వెల్లడించింది. ఇది పూర్తి అయితే ఓల్డ్ సిటీ, ఫలక్ నుమా వైపు వెళ్లే ప్యాసింజర్స్ కు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

## 4 ఎంపీ స్థానాలకు భారాస అభ్యర్థులు

ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల నేతలతో ఇవాళ ఆయన సమావేశమయ్యారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, కవిత పాల్గొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ ఉంటుందని నేతలకు కేసీఆర్ స్పష్టం చేశారు. "రాబోయే కాలం మనదే. నేతలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలి" అని సూచించారు.

## న్యాయ అవసరాలకు కేటాయించిన స్థలంలో కార్యాలయాలను సరికాదు

**వెంటనే వాటిని ఖాళీ చేయండి:కేజ్రీవాల్ పార్టీకి సుప్రీం ఆదేశాలు**

**దిల్లీ(జనంసాక్షి):** న్యాయ అవసరాలకు కేటాయించిన స్థలంలో ఉన్న కార్యాలయాలను ఖాళీ చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం జూన్ 15 వరకు గడవు విధించింది.న్యాయ అవసరాలకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు దిల్లీ హైకోర్టుకు స్థలాన్ని కేటాయించారు. అందులోనే ఆప్ కేంద్ర కార్యాలయం ఉంది.దిల్లీ హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆప్ కార్యాలయం ఉందన్న విషయాన్ని సుప్రీం పరిశీలించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ.. ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని అన్నారు. 'ఒక రాజకీయ పార్టీ అక్కడ ఎలా కార్యకలాపాలు నిర్వహిస్తుంది..? అక్రమ కట్టడాలన్నింటిని తొలగిస్తాం. ప్రజలకు ఉపయోగపడే భూమిని హైకోర్టుకు తిరిగి స్వాధీనం చేయాలి. అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని నిర్ధారించేందుకు తదుపరి వాయిదాలోగా దిల్లీ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సమావేశం కావాలి' అని ఆదేశించింది.

# ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు



**● నేర ప్రవర్తన మార్చుకోవాలి..సత్ప్రవర్తనతో ఉండాలి**
**● రౌడీషీటర్స్‌కు కౌన్సెలింగ్‌లో ఏసీపీ రమేశ్**

**గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి) :**ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని..నేర ప్రవర్తన మార్చుకోవాలని.. సత్ప్రవర్తనతో ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ తెలిపారు.గోదావరిఖని మోడల్ పోలీసుస్టేషన్‌లో సోమవారం రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ కేడీఎస్, డీసీఎస్ సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ చేతన పర్యవేక్షణలో ఏసీపీ రమేశ్ రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంతో పాటు, ప్రస్తుత కుటుంబం స్థితిగతులను అడిగి తెలుసుకున్నామన్నారు.గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు.శాంతి భద్రతలకు,ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ, దాడులకు పాల్పడితే సహించేది లేదన్నారు. తీరుమారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం,వారిపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు.కదలికలు, ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుందన్నారు. బైండొవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడినట్లు తెలిస్తే జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా పడడంజరుగుతుందని, లేదా 2 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని రమేశ్ హెచ్చరించారు. కౌన్సెలింగ్‌లో వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్‌టౌన్-2 ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ సమ్మయ్య, సుగుణాకర్, క్రైమ్ టీం సిబ్బంది, పాల్గొన్నారు.



## పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్సు

**గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి):**
రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్సు పోలీసులు శ్రీనివాస్, ప్రకాష్, అఖిల్లోద్దీన్, మల్లేష్ కళ్యాణ్‌నగర్ వద్ద తనిఖీ నిర్వహించారు.మంచిర్యాల జిల్లా కేంద్రం ఎన్టీనగర్‌కు చెందిన చింతల రాజేందర్, చిప్పకుర్తి ప్రవీణ్ టాటా ఏస్‌లో తీసుకెళ్తున్నారు.ట్రాలీని ఆపి తనిఖీ చేయగా బ్యాగ్‌లలో బియ్యం సుమారు 25 క్వింటాళ్ల గుర్తించారు.వాటిని స్వాధీనపరుచుకొని ట్రాలీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ తరలించారు.

## స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

రామగిరి, మార్చి 4, (జనంసాక్షి):ఈరోజు కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్వచర్ల వాస్తవ్యులు గుండా సుధాకర్ వారి కూతుర్లు గుండా మౌనిక, గుండా మానస గారు దాదాపు 35 వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ ని వారి తండ్రి గారి చేతుల మీదుగా స్కూల్ విద్యార్థులకు అందివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి గారు మాట్లాడుతూ వృత్తిరీత్యా విదేశాల్లో నివసిస్తూ ఉన్న సొంత ఊరు పై మమకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని వారికి స్కూల్ యజమాన్యం ,పిల్లల తల్లిదండ్రుల తరఫున మరియు గ్రామస్తులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,గుండా శంకర్ లింగం, కోలిపాక సత్తయ్య,విరబోయిన రాజమౌళి ,ధోంతుల సురేష్,బుస కనకయ్య, అసం రాజు పింగిలి సుధాకర్ , స్కూల్ సిబ్బంది సత్యనారాయణ,సుమలత పాల్గొన్నారు.



# మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి



ఆర్ జీ -1 జీఎం చింతల శ్రీనివాస్..

గోదావరిఖని, మార్చి 4, (జనంసాక్షి):రామగుండం కార్పొరేషన్ పరిధి 33వ డివిజన్ లోన్ మద్దెల దినేష్ అధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని, మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై వుందని అర్జీ వన్ జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు.గోదావరిఖని లోని 5వ ఇంక్లైన్, పరుశురాం నగర్ లోని 33వ డివిజన్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని దినేష్ తెలిపారు.33వ డివిజన్ లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న అంగన్ వాడి టీచర్లు మరియ, ఆయాలు, సింగరేణి, మున్సిపల్ పారిశుద్ధ్య మహిళ కార్మికులు, రిసోర్సెడ్ పర్సన్స్ (ఆర్పిలు) ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు, మరియు డాక్టర్ గారి తో పాటు స్థానిక డివిజన్ లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్న మహిళలకు జిఎం చింతల శ్రీనివాస మరియు ఎన్వారాన్మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగ సత్కరించడం జరిగిందన్నారు.అనంతరం జిఎం చింతల శ్రీనివాస్‌మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా అంతర్జతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించ చారన్నారు.సుమారు 15 వేల మంది మహిళలు మహిళాహక్కుల ఉద్యమ నేత క్లారా జెట్కిన్ నేతృత్వంలో ఈ ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.దీంతో పాటు మహిళలు ఓటు వేయాలనే డిమాండ్‌ను కూడా ఇందులో చేర్చారన్నారు.మహిళలు తమ హక్కుల ను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహన తోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజని, ప్రభుత్వ రంగ సంస్థలు,పలు సామాజిక సంస్థలు వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక,రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు.కరోన సమయంలో పారిశుద్ధ కార్మికులైతే వారి ప్రాణాలను ఘనంగా పెట్టి పనులు చేశారని గుర్తు చేశారు పరిశుద్ధ కార్మికులు కనిపించే దేవుళ్ళని వారిని కొనియాడారు. అదే విధంగా అంగన్వాడీలో పార్టీలు హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధించిన వారు ఇప్పుడు సన్మాన గ్రహీతలందరూ కూడా కరోనా సమయంలో చేసినటువంటి పనులను వెలకట్టలేనివని అనంతరం ఇంత మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మద్దెల దినేష్‌కుఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులకు అన్ని శాఖల విభాగాల ఉద్యోగులకు 33వ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు యువకులు మహిళలు డాక్టర్ స్వప్న గారు, మేదరి శ్రీనివాస్, పేర్క శ్రీనివాస్, ఇందురి రాజేశ్వర్ రావ్, బుజ్జి రవి, గోసిక నరేష్, శానిగరపు ప్రసాద్, పోలు కిరణ్, రెనికుంట్ల నరేంద్ర, తలపల్లి సురేంద్ర, రమేష్, ఆకాష్, చిన్న శ్రీనివాస్, రామస్వామి, రోజా, శ్రీలత, లలిత, లత రవి పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## నేను క్యాన్సర్ బారినపడ్డాను:సోమనాథ్

కోలుకున్నట్లు చెప్పారు. 'చంద్రయాన్-3 ప్రయోగం సమయంలోనే ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ఆ సమయంలో దాని గురించి నాకు స్పష్టమైన అవగాహన లేదు. కానీ, ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగించిన ఉదయమే వైద్య పరీక్షలు చేయించుకున్నా. కొద్ది సమస్య ఉన్నట్లు గుర్తించారు. ప్రయోగం ముగిసిన తర్వాత చెన్నై వెళ్లి మరిన్ని స్కాన్‌లు చేయించాను. అప్పుడే నాకు అర్థమైంది. నా కడుపులో కణితి పెరిగిందని. మరో రెండు, మూడు రోజుల తర్వాత నిర్ధరణ అయ్యింది. అది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి' అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులతో పాటు సహోద్యోగులు షాక్‌కు గురయ్యారన్నారు. 'సెప్టెంబర్ 2, 2023న ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అనంతరం శస్త్రచికిత్స తోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నా. అలా అవన్నీ భరించాల్సి వచ్చింది. అయితే, మొత్తంగా నాలుగు రోజులే ఆసుపత్రిలో ఉన్నా. ఐదోరోజు నుంచి ఇస్రోలో రోజూవారీ బాధ్యతల్లో నిమగ్నమయ్యా. తొలుత కాస్త కంగారు పడినప్పటికీ క్యాన్సర్‌కు పూర్తి పరిష్కారంగా చికిత్స ఉందన్న విషయంపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చింది' అని ఇస్రో చీఫ్ పేర్కొన్నారు.

## యాదాద్రి అడిషనల్ కలెక్టర్‌పై సస్పెన్షన్ వేటు

నుంచి విధులు నిర్వహిస్తూ.. ఇంకా మూడేళ్లు పూర్తి కాలేదని తప్పుడు నివేదిక ఇవ్వడంతో విచారణ జరిపిన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది.

## ఇండియా, ఇంగ్లండ్ ఐదో టెస్టు జరిగేది అనుమానమే



ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనున్న సిరీస్ చివరి మ్యాచ్‌లో భారత్ , ఇంగ్లండ్ జట్లు మళ్లీ తలపడనున్నాయి. భారత్ ఇప్పటికే ఒక గేమ్ మిగిలి ఉండగానే 3-1 ఆధిక్యంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి మ్యాచ్ మార్చి 7 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ జరగడం అనుమానంగానే ఉందని అంటున్నారు. ధర్మశాల వాతావరణమే ఇందుకు కారణం. ఇండో-ఇంగ్లండ్ ఐదో టెస్టు మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశముందని, దీనికి తోడు నగరంలో చాలా చల్లని వాతావరణం ఉందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. ది టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం 'వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. వర్షం పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత 1 డిగ్రీల సెల్సియస్ , కనిష్ట ఉష్ణోగ్రత -4 డిగ్రీల కంటే తక్కువగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిసే అవకాశం ఉంటుంది. వర్షంతో పాటు హిమపాతం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపవచ్చని నివేదిక పేర్కొంది. ఇక మ్యాచ్ కోసం ఇంగ్లండ్, భారత్ జట్లు ఆదివారం ధర్మశాల చేరుకోగా.. సోమవారం (మార్చి 4) నుంచి ప్రాక్టీస్ సెషన్‌ను ఏర్పాటు చేశారు. ధర్మశాల స్టేడియంలో ఫాస్ట్ బౌలర్లు కీలక పాత్ర పోషించే అవకాశముంది. అలాగే టాప్ ఆర్డర్ బ్యాటర్లు వికెట్లు పడకుండా చాలా జాగ్రత్తగా ఆడాలి. టాస్ గెలిచినప్పుడు భారీ స్కోర్ చేయడం కష్టం కాబట్టి, టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్ చేయడం ఉత్తమ ఎంపిక. కాంగ్రా లోయలోని ధౌలాధర్ శ్రేణిలో 1,457 ఎత్తులో, గంభీరమైన హిమాలయ పర్వత శ్రేణుల ఒడిలో క్రికెట్ స్టేడియం ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన క్రీడా మైదానం. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌పిసిఏ) స్టేడియంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరగనున్న ఐదో టెస్టు రవిచంద్రన్ అశ్విన్ కి వందో టెస్టు మ్యాచ్. దీంతో 100 టెస్టు మ్యాచ్‌లు ఆడిన 14వ భారత, రెండో భారత స్పిన్నర్‌గా రికార్డులకెక్కనున్నాడీ సీనియర్ స్పిన్నర్.



## భారత్, పాక్ మ్యాచ్ టిక్కెట్ ధర
# రూ.1.86 కోట్లు?

ప్రస్తుతం భారత్‌లో ఐపీఎల్ ఫీవర్ మొదలైంది. మరికొద్ది రోజుల్లో ప్రపంచ క్రికెట్‌లోని స్టార్ క్రికెటర్లు 10 జట్లతో ఆడుతున్నారు. ఈ మిలియన్ డాలర్ల టోర్నీ ముగిసిన వెంటనే అభిమానులకు మరో ట్రీట్ లభించనుంది. అదే టీ20 వరల్డ్ కప్ . ఈ టీ20 ప్రపంచకప్‌నకు వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ పోట్టి ఫార్మాట్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. దీని ద్వారా యావత్ ప్రపంచం ఎదురు చూస్తున్న భారత్-పాకిస్థాన్ ప్రపంచకప్ ఫైట్ మ్యాచ్ తేదీ కూడా తెలిపోయింది. ఇప్పుడు ఆ రోజు కోసం ఎదురుచూస్తున్న కోట్లాది అభిమానులకు ఈ మ్యాచ్ టిక్కెట్ ధర పెద్దగా షాక్ ఇవ్వనుంది. 2024 ప్రపంచకప్ ప్రారంభానికి ఇంకా నెలరోజుల సమయం ఉంది. విడుదలైన షెడ్యూల్ ప్రకారం, ఈ పొట్టి ఫార్మాట్‌లో మొదటి మ్యాచ్ జూన్ 1న జరగనుండగా, ఫైనల్ మ్యాచ్ అదే నెల 29న జరగనుంది. దీని ద్వారా ఈ ప్రపంచ యుద్ధానికి తెర పడనుంది. జూన్ 1 నుంచి ప్రపంచకప్ ప్రారంభమైనప్పటికీ, అభిమానులకు ప్రపంచకప్ భారత్-పాకిస్థాన్ మధ్య మరో మ్యాచ్. ఈ మ్యాచ్ జూన్ 9న జరగనుండగా, ఈ మ్యాచ్‌కి న్యూయార్క్ ఆతిథ్యం ఇస్తోంది. అలాగే రెండు జట్లూ ఒకే గ్రూపులో ఉన్నాయి. దీంతో లీగ్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు నెలకొంది. ఐతే ఈ మ్యాచ్ చూసేందుకు హడావుడి ఇప్పటికే మొదలైంది. మరోవైపు టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల టిక్కెట్ల విక్రయాన్ని ఐసీసీ ప్రారంభించింది. దీని ప్రకారం భారత్-పాకిస్థాన్ మ్యాచ్ మినహా మిగిలిన మ్యాచ్‌ల టిక్కెట్ల ధర సామాన్యులకు అందుబాటులో ఉన్నాయి. ఎన్‌సిఏ ఈ మ్యాచ్‌లకు అత్యల్ప ధరను 6 డాలర్లు అంటే 500 భారతీయ రూపాయలుగా నిర్ణయించింది. అత్యంత ఖరీదైన టిక్కెట్ ధర 25 డాలర్లు అంటే 2071 భారత రూపాయలుగా



నిర్ణయించింది. ఈ టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉండడంతో మొదట్లో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ భారత్, పాకిస్థాన్ మ్యాచ్ టిక్కెట్ ధర మాత్రం అభిమానులకు కాస్త భారీగానే కనిపిస్తోంది. సాధారణ మ్యాచ్‌లకు సరసమైన ధరలను నిర్ణయించిన ఐసీసీ.. భారత్-పాక్ మ్యాచ్‌కి కనీస టిక్కెట్ ధరను 175 డాలర్లు అంటే 14,450 రూపాయలుగా నిర్ణయించింది. అయితే గరిష్ట టిక్కెట్ ధర 33,000 రూపాయలుగా ఉంచింది. ఈ మ్యాచ్ టిక్కెట్ల రీసేల్ ధర ఈ మొత్తం ఖరీదైనదని భావించిన క్రికెట్ ప్రేమికులకు భారీ షాక్ తగిలింది. ఇండియా-పాక్ మ్యాచ్ టిక్కెట్‌లను మళ్లీ విక్రయించిన స్టబ్‌హబ్, సీట్‌గీక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఈ టిక్కెట్‌ల ధరలను పెంచాయి. దీని ప్రకారం, ఒక టికెట్ అధికారిక ధర 400 డాలర్లు అయితే, దాని రీసేల్ ధర 40 వేల డాలర్లు అంటే 33 లక్షల రూపాయలకు పెరిగింది. దీనికి ఇతర ఛార్జీలు కలిపితే ఒక టికెట్ ఖరీదు మొత్తం 41 లక్షల రూపాయలు అవుతుంది. భారతదేశం వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కోసం అత్యంత ఖరీదైన టిక్కెట్ \$1,75,000లుగా పేర్కొంది. అంటే భారతీయ రూపాయలలో దీని ధర దాదాపు రూ. 1.4 కోట్లు. దీనికి మరికొన్ని చార్జీలు కలిపితే మొత్తం ధర 1.86 కోట్లకు చేరింది. ఇంత డబ్బు వస్తే జీవితాంతం హాయిగా జీవించొచ్చు అనేది చాలామంది అభిప్రాయం. ఎంత ఖర్చయినా సరే ఆ టికెట్ కొని మ్యాచ్ చూడాలని భావించే వారి సంఖ్య కూడా పెరిగిపోయింది. దీంతో టిక్కెట్ల ధర భారీగా పెరిగిపోయింది. మరి రానున్న రోజుల్లో ఈ రేటు ఎంత వరకు పెరుగుతుందో చూడాలి.

## కోలుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కేఎల్ రాహుల్

క్వాడ్రిసెప్స్ గాయం కారణంగా ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి మూడు టెస్టులకు దూరమైన కేఎల్ రాహుల్ కోలుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. పూర్తిగా ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నారు. ఐపీఎల్ 2024 మార్చి 22 నుంచి ప్రారంభం అవనున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో తమ మొదటి మ్యాచ్ ఆడనున్న లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ ఉన్నారు. ఈ మ్యాచ్ మార్చి 24న జైపూర్‌లో జరగనుంది. అతని కుడి తొడ కండరాలలో తేలికపాటి నొప్పి, వాపు ఉంది. ఈ గాయం కోసం నిపుణుల సలహా తీసుకోవడానికి అతను లండన్ వెళ్ళాడు. 'అతను లండన్‌లోని అత్యుత్తమ వైద్య నిపుణులను సంప్రదించాడు,' అని ఒక టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది. అతను ఆదివారం భారతదేశానికి తిరిగి వచ్చాడు. పునరావాసం కోసం బెంగళూరులోని ఎన్‌సిఏఆధ్వర్యంలో నడిచే నేషనల్ క్రికెట్ అకాడమీకి చేరుకున్నాడు. అతను త్వరలో రివ్యూ తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎన్‌సిఏ తిరిగి ఆడటానికి సర్టిఫికేట్ అందించనుంది. అతను తన ఫిట్ నెస్‌ను నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్నాడు. అతను ఐపీఎల్లో కీపర్-బ్యాట్స్‌మెన్‌గా అలాగే, టీమిండియా టీ20 ప్రపంచ కప్ జట్టులో ఎంపిక కోసం వరుసలో ఉన్నాడు.



## టార్గెట్ చేశాడు.. చివరికి బ్రేక్ చేశాడు?

టీమిండియా జట్టులో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్న రవిచంద్రన్ అశ్విన్ గురించి ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేస్తే.. అది అతిశయోక్తి అవుతుంది అని చెప్పాలి. ఎందుకంటే తన ఆట తీరుతో ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు అశ్విన్. ముఖ్యంగా టెస్ట్ ఫార్మట్ లో అశ్విన్ సాధించిన రికార్డులు అయితే అసమాన్యమైనవి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఎంతోమంది దిగ్గజాలు సాధించిన రికార్డులను అలవోకగా బద్దలు కొట్టి తనకు తిరుగులేదు అని నిరూపించుకున్నాడు అశ్విన్. అందుకే టెస్ట్ ఫార్మట్ లో ఎవరైనా కొత్త ఆటగాడు రికార్డులు సాధించాడు అంటే అతన్ని భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తో పోల్చి చూడడం చేస్తూ ఉంటారు. అయితే నేటి తరంలో టెస్ట్ ఫార్మట్ లో అశ్విన్ కు గట్టి పోటీ ఇస్తూ ఇక అతని రికార్డులకు ఎసరు పెడుతున్న మరో బౌలర్ ఎవరైనా ఉన్నారు అంటే అతను ఆస్ట్రేలియా బౌలర్ నాథన్ లియోన్ మాత్రమే అని చెప్పాలి. ఇక అశ్విన్ తో పాటుగానే అతను కూడా రికార్డుల వేట కొనసాగిస్తూ అదరగొడుతూ ఉంటాడు. ఇక జట్టు విజయాలలో ఎప్పుడు కీలక పాత్ర వహిస్తూ ఉంటాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇక అశ్విన్ రికార్డులను ఇప్పటివరకు ఎన్నోసార్లు బద్దలు కొట్టిన నాథన్ లియోన్ ఇక ఇటీవలే మరో రికార్డులు కూడా దాటేసాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు న్యూజిలాండ్తో టెస్ట్ సిరీస్ ఆడుతుంది అన్న విషయం తెలిసిందే. నువ్వా నేనా అన్నట్లుగానే హోరాహోరీగా ఈ టెస్ట్ సిరీస్ సాగుతుంది. అయితే ఇటీవలే ముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్ లో ఏకంగా 5 వికెట్ల హాల్ సాధించాడు నాథన్ లియోన్. ఇక ఈ ప్రదర్శనతో అశ్విన్ రికార్డును బద్దలు కొట్టాడు అని చెప్పాలి. వరల్డ్ టెస్ట్ చాంపియన్షిప్ లో మొత్తం పదిసార్లు ఐదు వికెట్ల హాల్ సంపాదించాడు నాథన్ లియోన్. ఈ క్రమంలోనే 9సార్లు ఐదు వికెట్లు తీసిన అశ్విన్ పేరిట ఉన్న రికార్డింగ్ ఇప్పుడు లియోన్ బదులు కొట్టాడు. అయితే ఇటీవల ముగిసిన మ్యాచ్ లో ఏ కేవలం ఐదు వికెట్లు మాత్రమే కాదు ఏకంగా లియోన్ 10 వికెట్లు తీశాడు అని చెప్పాలి.

## ఫ్యాన్స్‌కు విందు ఇచ్చిన నటుడు సూర్య

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నాడు. గతంలో మిగ్‌జాం తుపాను సమయంలో సూర్య ఫ్యాన్స్ వేలమంది బాధితులకు సాయం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వారికి సూర్య విందును ఏర్పాటు చేశారు. గత ఏడాది మిగ్‌జాం తుపాను కారణంగా తమిళనాడు అల్లకల్లోలం అయిన విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని చెన్నై తదితర ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. దీంతో ప్రజల జీవనోపాధిపై ప్రభావం పడింది. వరద నీటిలో ఎంతో మంది పేద ప్రజల గృహాలు కొట్టుకుపోయాయి, ఎంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. వేలాది మంది అన్నం, నీళ్లు లేక ఇబ్బంది పడ్డారు. అయితే ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు సూర్య, కార్తీలు వెంటనే రూ. 10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఇక ఈ వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజలకు



అండగా ఉండాలని సూర్య తన ఫ్యాన్స్ కు పిలుపునిచ్చాడు. దీంతో మరో ఆలోచన లేకుండా ఫ్యాన్స్ అందరూ వచ్చి సాయం చేశారు. అయితే అభిమానుల సేవలు గుర్తించిన సూర్య.. వారందరినీ ఒక్కసారి కలుసుకోవాలని విందు ఏర్పాటు చేశారు. ఇక ఈ విందులో తన అభిమానులకు స్వయంగా సూర్యనే వడ్డించడం విశేషం. అలాగే గత రెండేళ్లలో పెళ్లి చేసుకున్న దాదాపు 50 మంది అభిమానులను కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భీమా విజయం సాధిస్తుంది: గోపీచంద్

ఇప్పుడు మంచి విజయం కోసం ఎదురు చూస్తున్న నటుల్లో గోపీచంద్ ఒకరు. అతనిప్పుడు ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు, కె కె రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ విడుదల వేడుక హన్మకొండ వరంగల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కథానాయకుడు గోపీచంద్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత మిమ్మల్ని అందరినీ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇన్నేళ్ళ నుంచి నన్ను మీ గుండెల్లో పెట్టి చూసుకుంటున్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని చెప్పారు. 'భీమా' సినిమా గురించి చెపుతూ, ఈ సినిమా మొదలుపెట్టడానికి మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు కారణం. ఆయనే దర్శకుడు హర్షని నాకు పరిచయం చేశారు. 'భీమా' అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది, ప్రతి సన్నివేశం చాలా బావుటుంది అని చెప్పారు గోపీచంద్. 'నేను సాధారణంగా ఇలా చెప్పాను... కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధమోహన్ గారికి ధన్యవాదాలు,' అని చెప్పారు గోపీచంద్. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రవి బస్రూర్



అద్భుతమైన సంగీతం ఇచ్చారని అతన్ని కొనియాడారు గోపీచంద్. ఈ 'భీమా' సినిమాకి వేరే లెవల్ లో సంగీతం కొట్టాడు. అలాగే యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్ ట్రార్డినరీ ఫైట్ సీక్వెన్స్ ఇచ్చారని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు అని తన సినిమా ఈసారి విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా చెప్పారు గోపీచంద్.

## శ్రీలీలను పక్కనబెట్టిన వెంకీ

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది.



## 19 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న తమన్నా

తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి తమన్నా. ఆమె సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 19 ఏళ్లు పూర్తయింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు అభినందన లు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు ఎడిట్ చేసిన తమన్నా పోస్టర్లను షేర్ చేశారు. దీనికి తమన్నా రిప్లై ఇచ్చారు. 'థాంక్యూ కాజు. ఇన్ని సంవత్సరాల నుంచి నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేనిప్రేమను పంచావు. నీ లాంటి స్నేహితు రాలు ఉండడం వల్లే నా కెరీర్ హాయిగా కొనసాగు తోంది. అభిమానుల అద్భుతమైన అంకితభావం, వాళ్ల ఉత్సాహం నాకు రెట్టింపు శక్తినిస్తాయి. మీ అందరికీ నచ్చే చిత్రాలను అందిస్తానని హామీ ఇస్తున్నా. రానున్న సంవత్సరాలు ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందిస్తాయని ఆశిస్తున్నా' అని రిప్లై ఇచ్చారు. తమన్నా 2005లో హిందీ సినిమా 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అదే ఏడాది 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'ఓదెల 2'లో తమన్నా ప్రధాన పాత్రధారిగా నటిస్తున్నారు. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహా కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## పెళ్లి సందడితో లగ్గం సినిమా

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాలఈ సినిమాకు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న ఈ సినిమాలో రాజేందప్రసాద్, రోహిణి, ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం, చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లినీ కన్నుల విందుగా చూపించ బోతున్నామని, ప్రతి ఒక్కరు ఈ చిత్రం గురించి మాట్లాడుకుంటారని, కళ్ళ ముందు కొత్త ఎక్స్పీరియన్స్ ను ఉంచే ఈ సినిమా.. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రం అవుతుందని...' అని దర్శకుడు రమేష్ చెప్పాల నిర్మాత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా.నటుడు డాక్టర్ రాజేందప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్ తో చాలా చిత్రాలు వచ్చాయని, అందుకు భిన్నంగా ఈ లగ్గం సినిమా ఉండ బోతోందని తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకుడు రమేష్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని' అన్నారు. అన్ని రకాల హంగులతో దర్శకుడు లగ్గం యూనివర్స్ ను క్రియేట్ చేయబోతున్నాడని నటి రోహిణి తెలిపింది.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమంత

తిరుమల శ్రీవారిని, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత దర్శించుకుంది. సోమవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న సమంతకు ఆలయ అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పుష్పాంజలి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు సమంత. ఇక అమ్మవారి దర్శనం అనంతరం సమంతకు పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి సమంతకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయితే సమంత తిరుచానూరు వచ్చిందని తెలియడంతో ఒక్కసారిగా సమంతను చూడడానికి అభిమానులు ఎగబడ్డారు. కొందరు ఆమెతో సెల్ఫీలు దిగారు. చాలారోజుల తర్వాత పద్మావతీ అమ్మవారి ఆలయానికి వచ్చిన సమంత చాలా సంతోషంగా నవ్వుతూ కనిపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
05 మార్చి 2024

# నిజాలు నిగ్గు తేలేదెప్పుడు?





- కలెక్టర్‌ను కాపాడటం కోసమే జాప్యమా..!!
- పట్టా భూములా....ప్రభుత్వ భూములా....!!
- 1954 నుంచి రికార్డులను తిరగతోడండి...
- రెండు సార్లు పట్టా భూమి అని నిర్ధారణ
- అప్పటి కలెక్టర్ "యూ" టర్న్ వెనక ఉన్న మతలబు ఏంటి?

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 4 (జనంసాక్షి) :** ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవిన్యూ పరిధిలో ఉన్న భూముల గుర్తింపులో మాయాజాలం కొనసాగుతోంది. ఆ రెవెన్యూలో ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయి. పట్టా భూములెక్కడ ఉన్నాయో రెవిన్యూ అధికారులకు తెలియదా... నిజాం నవాబుల కాలం నాటి ఖాస్రా పహాణీల ద్వారా వాస్తవం గుర్తించలేరా..? ఎవరి స్వలాభం కోసమో కొందరు ఆడే కుయుక్తులలో సామాన్య రైతులు బలవుతున్నారు. భూముల ధరలు పెరగడంతో అప్పనంగా అందినకాడికి దోచుకునేందుకు అధికార పార్టీ నాయకుల ముసుగులో కొందరు వ్యక్తులు అధికారులను అడ్డుపెట్టుకుని అవాస్తవాలను వాస్తవాలుగా నిరూపించేందుకు తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. బాధ్యత గల అధికారులు తమ విధులను విస్మరించి తా... తందాన అనడంతో భూ సమస్యలు జఠిలం అవుతున్నాయి. ఖమ్మం జిల్లాలో అక్రమార్కులు రెచ్చిపోయి నకిలీ రికార్డులను సృష్టించి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు.

### ప్రభుత్వానివా... పట్టాదారులవా..?

మల్లెమడుగు భూములు ప్రభుత్వానివా... పట్టాదారులవా అనే విషయం తేలాలంటే నిష్పక్షపాతంగా పూర్తి స్థాయిలో విచారించాలి. మల్లెమడుగు రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 184, 187, 189, 196, 198, 195, 194 ఈ భూములు అన్నీ సుమారు 70 ఎకరాలు ఒకే దగ్గర ఉన్నాయి. ఖాస్రా పహాణీ ప్రకారం ఈ భూములు అన్నీ పట్టా భూములే. 1975లో వచ్చిన భూ పరిమితి చట్టం కింద సర్వే నెంబర్ 184లో 15.09 ఎకరాలు, 187లో 1.0625, 1965 9.09 25, 198 3.29 5 2 2 0 3045/75/కేఎంఎం ద్వారా మొత్తం 38 ఎకరాలను సీలింగ్ యాక్ట్ ద్వారా స్వాధీన పరచుకుని 1989లో ఆర్సీ నెం : 3057/1989 ద్వారా అర్హులైన 14 మంది రైతులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేసారు. అంతేకాక హెచ్5/201/1990 ఏడీ ఎస్ఎల్ఆర్ ద్వారా ఈ భూమికి పోడు చేసి మ్యాప్ ద్వారా సబ్ డివిజన్ చేయడమే కాక సప్లిమెంటరీ సేత్వార్ జారీ చేసారు. ఈ సర్వే నెంబర్లలో సీలింగ్ భూములు పోగా 194,195, 198 లో 3.29 ఎకరాల భూమి సీలింగ్ కింద పోగా మిగిలిన 10.28 ఎకరాల భూమి పట్టా భూములుగా రైతుల సాగులో ఉండటంతో పాటు కొనుగోలు, అమ్మకాలు ఆయా రైతుల అవసరాల దృష్ట్యా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టా భూములు సీలింగ్ భూములుగా, సీలింగ్ భూములు పట్టా భూములుగా రికార్డులలో తప్పుగా నమోదు అయ్యాయి. దీంతో అసలు పట్టాదారులకు పాసు పుస్తకాలు ఇవ్వకుండా ఖారజ్ ఖాతాగా నమోదు అయిందనే నెపంతో తిరస్కరిస్తూ వస్తున్నారు. అయితే అసైన్ మెంట్ భూములు మాత్రం పట్టా భూములుగా నమోదు కావడంతో ప్లాట్లుగా మారాయి. ఈ భూముల మీద కన్నేసిన కొందరు గత అధికార పార్టీ నాయకులు వెనక ఉండి సంబంధం లేని వ్యక్తులతో 2017,2018 లో వేర్వేరుగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. లోకాయుక్త విచారణలో ఉండగానే 27-04- 2019 లో ఓ ప్రముఖ దినపత్రికలో అసైన్ మెంట్ భూములు ఆక్రమణకు గురయ్యాయని కథనం ప్రచురితమైంది. ఆ కథనానికి స్పందించిన అప్పటి కలెక్టర్ ఆర్వీ కర్ణన్, సబ్ కలెక్టర్ అనురాగ్ జయంత్ రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి 194, 195 పూర్తి విస్తీర్ణం, 198 లో 10.28 ఎకరాలు పట్టా భూములే అని 198లో 3.29 ఎకరాలు, 184,187, 189,196 సర్వే నెంబర్ భూములు అసైన్‌మెంట్‌గా ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన కలెక్టర్, ఖమ్మం అర్బన్ తహాశీల్దారును పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీనిపై అర్బన్ తహాశీల్దారు ఆర్సీనెం. 3713/2019...తేదీ..12-12-2019 ద్వారా నివేదికను కలెక్టర్ కు అందచేసారు. ఆ నివేదికలో పట్టా భూములు అసైన్డ్ భూములుగా, అసైన్డ్ భూములు పట్టా భూములుగా 1985-86 నుంచి 2009-10 వరకు పహాణీ లలో తప్పుగా నమోదు అయ్యాయని, 2010- 11 పహాణీలలో అధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా లావుణి పట్టాలుగా 31 ఎకరాలను 31 మంది పేర్లు నమోదు చేసారని ఆ నివేదికలో ప్రస్తావించారు. ఆ నివేదికపై కలెక్టర్ మరికొన్ని వివరాలు కావాలని కోరుతూ తహాశీల్దారుకు మరో లేఖ రాసారు. దీనిపై తహాశీల్దారు ఆర్సీ నెం. బీ/3599/2017 తేదీ: 27-10-2020 ద్వారా కలెక్టర్ కోరిన పూర్తి వివరాలను పొందుపరుస్తూ నివేదిక అందచేసారు. ఇదిలా ఉండగా లోకాయుక్తలో 2017,2018 నమోదు అయిన ఫిర్యాదులకు జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆర్సీ నెం.ఎఫ్3/841/2019 తేదీ: 14-06-2020న నివేదిక అందచేసారు. ఆ నివేదికలో సర్వే నెంబర్ 198లో 14.17 ఎకరాల విస్తీర్ణంలో కేవలం3.29 ఎకరాల భూమి మాత్రమే సీలింగ్ భూమి అని....ఆ సీలింగ్ భూమిని 1989లో బడగండ్ల లచ్చయ్య అనే వ్యక్తికి అసైన్ మెంట్ పట్టా ఇచ్చామని తెలిపారు.మిగిలిన 10.28 ఎకరాలు పట్టా భూమిగా నిర్ధారిస్తూ లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన వ్యక్తులకు,ఈ భూములకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆర్సీ నెం. ఎఫ్3/ఎల్వోకే/3210/2017 3:02-11-2020 3 194,195 ఫిర్యాదులకు నివేదిక అందచేసారు. ఆ నివేదికలో సైతం 194,195 లో ఉన్న విస్తీర్ణం అంతా పట్టా భూములే అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2020 డిసెంబరులో సదరు ఫిర్యాదుదారులు 25-08- 2008లో ఖమ్మం ఆర్.డి.ఓ కార్యాలయం నుంచి తీసుకున్న నకల్ కాపీగా పేర్కొంటూ ఓ జిరాక్స్ కాగితాన్ని లోకాయుక్తకు అందచేసారు. ఆ నకలు కాపీ జిరాక్స్ లో సర్వే నెంబర్ 194,195,198 మొత్తం విస్తీర్ణం సీలింగ్ భూములుగా ఉండటంతో దానిపై విచారించమని కలెక్టర్ ను లోకాయుక్త ఆదేశించింది. అయితే ఆ నకలు జిరాక్స్ కాపీని అసలు, నకిలీదా అనేది నిర్ధారణ చేసుకోకుండా ...గతంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఇచ్చిన రెండు నివేదికలకు విరుద్ధంగా ఏకపక్షంగా తిరిగి ఆ భూములు సీలింగ్ భూములుగా లోకాయుక్తకు నివేదించారు.

జిల్లా రెవెన్యూ అధికారులు వాస్తవ అంశాలను పరిశీలించి అసలు అసైన్ మెంట్ భూములు ఏవి? పట్టా భూములు ఏవో? నిర్ధారించాల్సిన అవసరం ఉంది. ఇంతటి విలువైన భూమిని స్వాధీన పరుచుకోవాల్సిన అధికారులు 19 ఎకరాలు స్వాధీన పరుచుకొని మిగతా భూమిని స్వాధీన పరుచుకోకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవిన్యూ గ్రామంలో ఉన్న సర్వే నెంబర్లు 184,187,189,196,198,195,194 భూముల వివాదంపై వివరణ పై సర్వే నెంబర్ల మొత్తం విస్తీర్ణం సుమారు 85 ఎకరాలు ఉంది. అయితే ఇందులో కొంత భూమి సీలింగ్ చట్టం కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న భూమిని అర్హులైన పేదలకు అసైన్ మెంట్ పట్టా సైతం ఇచ్చారు. ఆ భూములను అధికారులు సర్వే చేసి అసైన్ భూములను సబ్ డివిజన్ చేసి సప్లిమెంటరీ సేత్వార్ కూడా జారీ చేశారు. ఇవన్నీ అన్ని ఆధారాలతో ఆర్.డి.ఓ., తహాశీల్దారు తదితర కార్యాలయాలలో రికార్డు ఉంది. 1984-85 వరకు పహాణీలలో సైతం ఆ ప్రకారమే వివరాలు నమోదయ్యాయి.

1) 1984-85 వరకు పట్టా భూములుగా నమోదు అయిన సర్వే నెంబర్లు 194,195,198 ఎలాంటి ఆధారాలు లేకుండా 1985-86 పహాణీలలో ఖారజ్ ఖాతాగా నమోదు చేసారు. 2009-10 వరకు అదే విధంగా నమోదు అవుతూ వచ్చింది.

2) ఖారజ్ ఖాతాగా నమోదు అవుతూ వచ్చిన పై భూములు 2010-11 పహాణీలలో 31 ఎకరాలకు 31 మంది పేర్లు నమోదు చేశారు. ఈ నమోదుకు ఎలాంటి ఆదేశాలు కానీ ఉత్తర్వులు కానీ చూపలేదు. ఆ 31 మంది రైతులకు ఈ భూములకు సంబంధం ఏంటో విచారించాలి.

3) ఈ భూములపై లోకాయుక్తలో కొందరు సంబంధం లేని వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై అప్పటి కలెక్టర్ కర్ణన్... ఆ ఫిర్యాదు అంశాలు తప్పు అని 194,195 లో మొత్తం విస్తీర్ణం పట్టా భూమి అని 198లో మాత్రం 3.29 ఎకరాలు అసైన్ మెంట్ ఉందని మిగిలిన 10.28 ఎకరాలు పట్టా భూమిగా నిర్ధారిస్తూ నివేదిక ఇచ్చారు.

4) ఈ క్రమంలో ఈ మూడు సర్వే నెంబర్లు సీలింగ్ భూములు అని ఓ నకలు కాగితం లోకాయుక్తలో అందచేసారు. అట్టి నకలు అధారం చేసుకుని రెండు సార్లు పట్టా భూమిగా పేర్కొంటూ నివేదిక ఇచ్చిన కలెక్టర్ కర్ణన్ మూడో సారి మాత్రం ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారు. ఈ నివేదికలో కూడా పహాణీలలో నమోదు చేసిన 31 మందికి ఈ భూమికి సంబంధం లేదని నిర్ధారించారు. ఈ భూముల గందరగోళానికి గల కారణాలు ఏమిటి?..ఏవి అసైన్డ్ భూములు... ఏవి పట్టా భూములు తేలాలంటే పహాణీలలో పట్టా భూములు ఖారజ్ ఖాతాగా, ఖారజ్ ఖాతాగా ఉన్న భూములు 31 మంది పేర్లు నమోదు వెనక అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో తేల్చాల్సిన అధికారులు నిద్ర మత్తును వీడటం లేదు. లోకాయుక్తకు అందించిన నకలు జిరాక్స్ అసలుదా? నకిలీదా? ఎవరు తయారు చేసారో తెలిస్తే దీని వెనక అంతర్యం బయటపడే అవకాశం ఉంది. 9ఖమ్మం జిల్లా మాజీ కలెక్టర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులను కాపాడటం కోసమే తాత్సరం చేస్తున్నారనే చర్చ జరుగుతుంది. రెవిన్యూ శాఖ మంత్రి ఉన్న జిల్లాలో ఈ సమస్య పరిష్కారం అయితే అనేక మంది బిఆర్ఎస్ నాయకులు ఊచలు లెక్క పెట్టాల్సి ఉంటుంది.

### ఏదీ నిజం.. ఏదీ అబద్ధం

1)ఇందులో ముఖ్యంగా 1954-55 పహాణీలలో పట్టా భూములుగా నమోదు అవుతూ ఉండి 1985-86 పహాణీలలో ఖారజ్ ఖాతాగా ఎలా నమోదు అయ్యాయి?

2)2009-2010 వరకు ఖారజ్ ఖాతాగా నమోదు అవుతున్న ఈ భూములు అకస్మాత్తుగా 2010-11 పహాణీలలో ఏ ఆధారంతో ఎకరానికి ఒకరు చొప్పున 31 మంది పేర్లు పట్టాదారులుగా నమోదు చేశారు. ఈ 31 మందికి ఈ భూమికి సంబంధం ఏంటి?

3) 2008లో ఖమ్మం ఆర్.డి.ఓ కార్యాలయం నుంచి తీసుకున్నట్లుగా చెబుతూ 2020 డిసెంబర్ లో లోకాయుక్తకు అందచేసిన ఆ నకలుకు జీరాక్స్ కాపీ. నిజంగా ఆర్డిఓ కార్యాలయం నుంచి నకలు జారీ అయిందా?

4)ఆర్డీఓ కార్యాలయంలో జారీ అయినట్లుగా చూపుతున్న ప్రొసీడింగ్ అసలుదా? నకిలీదా అనేది తేలితే...ఈ గూడుపుఠానీ బయటపడే అవకాశాలున్నాయి.

---

## బస్తీ దవాఖానలతో పేదలకు మెరుగైన వైద్యం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ముషీరాబాద్‌లో ప్రాథమిక పాఠశాల, అర్బన్ ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 04 (జనంసాక్షి) :** పేదల ఆరోగ్య రక్షణకు నగరంలో ఇప్పటివరకు 288 దవాఖానాలను ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ముషీరాబాద్ లో 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం, రూ .57. లక్షల వ్యయంతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ మరమ్మత్తులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ప్రతిష్ట తను మరింత ఇమేజ్ పెంచేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష కృషి చేయాలని ప్రణాళిక చేస్తున్నందున నగర వాసులకు మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగరంలో నిరుపేదలకు బస్తీ దవాఖానలు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో 150 వార్డులు ఉండగా ప్రతి వార్డుకు రెండు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటివరకు 288 బస్తి దావకణాల ఏర్పాటు జరిగిందని త్వరలో మిగిలిన బస్తీ దవాఖానాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. బస్తీ దవాఖానాల్లో పలు రకాల టెస్టులు, మందులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని నగరంలోని పలు ప్రాంతాల్లో పేద ప్రజలు వినియోగించుకుంటున్నారని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## వక్ఫ్ భూములు కబ్జా చేసి.. కోళ్ల ఫారం వేసి..

- బడా నాయకుల పేర్లు చెప్పి బెదిరింపులు
- నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు





**బిచ్కుంద, మార్చి4 (జనంసాక్షి) :** అక్రమార్కుల కన్ను ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములపై పడింది. యథేచ్ఛగా కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాంతాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి ప్రైవేటు భూమితో పాటు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూమిని కూడా కబ్జా చేసి ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతు, పదవి విరమణ కాగానే కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చెప్పగానే బీఆర్ఎస్ పార్టీ గత ఎమ్మెల్యే కనీసం జెండా పట్టని ఆ వ్యక్తికి కీలక నామినేటెడ్ పదవి ఇవ్వడం గమనార్హం. పదవిని అడ్డుపెట్టుకుని ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా దర్జాగా కబ్జా చేస్తున్నాడు. 39, 287, 288 గల సర్వే నంబర్ వక్ఫ్ బోర్డు భూములు ఆ గ్రామంలో సుమారు 10 ఎకరాల భూమిలో 4 ఎకరాల 13 గుంటలు తన పేరుతో నకిలీ డాక్యుమెంట్ తయారు చేసుకోవడానికి సిద్ధపడ్డాడని ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఫోర్జరీ చేసాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే కబ్జా చేసిన భూములపై యధేచ్ఛగా కోళ్ళ ఫారం కొనసాగించడం కొసమెరుపు. ప్రశ్నించే వారికి ముడుపులు వినకపోతే బెదిరింపులకు పాల్పడి, లేదంటే ఏదైనా కేసుల్లో ఇరికించి సదరు ఆ వ్యక్తి లబ్ధి పొందేందుకు సిద్ధపడ్డాడని మండల ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు. స్థానిక అధికారులకు ముడుపులు అందిస్తూ ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియల్టర్లు, బడా నాయకులు ఇచ్చే మామూళ్లకు కిందిస్థాయి రెవెన్యూ అధికారులు తప్పుడు సమాచారం ఇస్తూ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుస్తోంది. ఏండ్ల తరబడి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు ఒక్కసారిగా రియల్టర్ల చేతుల్లోకి వెళ్లడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నాయకుల ఒత్తిళ్లకు తూతూ మంత్రంగా సర్వేలు నిర్వహిస్తూ ఎక్కడో ఒకచోట ప్రభుత్వ స్థలమని బోర్డు పాతి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను ఆక్రమించుకొని రియల్టర్లు సొమ్ము చేసుకుంటున్నా, రెవెన్యూ అధికారులు నిద్రమత్తు వీడటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులకు అనుకూలంగా నివేదికలు ఇచ్చి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

మండల తహాశీల్దార్ సురేష్ ను జనంసాక్షి సంప్రదించగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసు కుంటాం. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు కబ్జా అయితే తమ దృష్టికి తీసుకురావాలి. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు ఉంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని, శాంతాపూర్ గ్రామంలో వక్ఫ్ బోర్డు భూములు కబ్జా అయినట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలో సర్వే చేస్తామని పేర్కొన్నారు.

---

### సీఎం పర్యటన సందర్భంగా

## సభాస్థలి పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 4 (జనంసాక్షి) :** ఈ నెల 7 నుండి 9 వరకు తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారము సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేములవాడకు వస్తున్నారని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ సోమవారం సాయంత్రం తెలిపారు.సిఎం స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు అందజేసి, స్వామివారి దర్శించుకున్న అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. గురువారం జరగనున్న బహిరంగ సభ వేములవాడలోని కోర్టు ప్రక్కనగల గ్రౌండ్ లో జరుగుతుందని, ఇట్టి బహిరంగ సభకు వేములవాడ నియోజకవర్గంలోని ప్రజలంతా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్న క్రమంలో రేవంత్ రెడ్డి స్వామివారి దర్శించుకున్నాడని, ముఖ్యమంత్రి కాగానే మొదటిసారి స్వామివారి దర్శనానికి వస్తున్న క్రమంలో రాజన్న ఆలయ అభివృద్ధి, ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం పలు హామీలు ఇస్తాడని ఆయన తెలిపారు.బహిరంగ సభ అనంతరం రోడ్డు మార్గాన హైదరాబాద్ వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు ఆయన వెంట వేములవాడ ఆర్డిఓ రాజేందర్, డిఎస్పి నాగేంద్ర చారి, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, బొందిల మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

---

## ఆదివాసీల కోసం బీడీ ఆకులు!



బీడీ ఆకుల సీజన్ వచ్చిందంటే కొంతలో కొంత ఆదివాసీలకు ప్రయోజనం ఉంటుంది. మధ్యప్రదేశ్ లో 930 యూనిట్లు, చత్తిస్ గడ్ లో 963 యూనిట్లు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల లో పట్టుదలకు పోకుండా, వచ్చిన ధరకే 97 శాతం యూనిట్లను అమ్మేసారు.50 ఆకుల కట్ట ధర మధ్యప్రదేశ్ లో 4 రూపాయలు, చత్తిస్ గడ్ లో 5 రూపాయల 50 పైసలు ఉన్నది. ఆంధ్రప్రదేశ్ లో 3 రూపాయల 70 పైసలు కట్ట ధర ఉన్నది. అయితే దాదాపు బీడి ఆకుల యూనిట్లను దేశంలో అందరూ అమ్మి వేశారు. కాని తెలంగాణాలో ఇంకా ప్రక్రియ మొదలు కాలేదు. ఫలితంగా అత్యంత పేదలు గా ఉన్న ఆదివాసీలకు, దళితులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉన్నది.ఇందులో ప్రభుత్వం తన ఖజానా నుంచి ఎటువంటి సొమ్ము ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొత్తం కాంట్రాక్టర్ లనుంచి వసూలు చేసి పంచుతారు

**తెలంగాణాలో 194 యూనిట్లు**

తెలంగాణ లో 194 బీడీ ఆకుల యూనిట్లు ఉన్నాయి. ఇందులో అటవీ శాఖ వారు 26 యూనిట్లను మాత్రమే అమ్మారు. ఈ నెల మార్చ్ 15 తర్వాత బీడీ ఆకుల యూనిట్లు అమ్మడం సాధ్యం కాదు. ఎందుకంటే అంతకు ముందే బీడీ ఆకుల పొదలను నరికి వేయాల్సి ఉంటుంది.నరకడం వల్ల,ఫలితంగా కొత్త ఆకు పుట్టి, అది మే నెల లో ఆకు తెంపడానికి అవకాశం ఉంటుంది. బీడీ ఆకు తెంపటం వల్ల మే, జూన్, నెలల్లో అటవీ ప్రాంతం ఆదివాసీలకు, దళితులకు ఈ సీజన్లో కుటుంబానికి 30 వేల నుంచి 50 వేల రూపాయల వరకు ఆదాయం సమకూర్చుతుంది.బీడీ లీవ్స్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుస్కూర్ వరప్రసాద్ రావ్ ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి పై వాస్తవ పరిస్థితిని వివరిస్తూ లేఖ రాసారు. విషయం మీద సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అటవీ శాఖకు ఆదేశాలు ఇచ్చి యూనిట్ల అమ్మకాలను వేగవంతం చేయాలి!

**- ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్,9951865223,**

---

## పేదింట్లో వెలుగులు నింపేందుకే గృహజ్యోతి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సెస్ పరిధిలో లాంఛనంగా 'గృహజ్యోతి' ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 4 (జనంసాక్షి) :** ప్రతి పేదింట్లో వెలుగులు నింపేందుకే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న జిల్లా పరిధిలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ సెస్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గృహజ్యోతి పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలలో పలు గ్యారంటీలు అమలు చేశారని అన్నారు. ప్రతి పేదింట్లో వెలుగు నింపేందుకు ఉద్దేశించిన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. . గృహలక్ష్మి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదలకు ఎంతో చేయూత అందించే ఈ పథకాన్ని అర్హులైన అందరికీ అందించనున్నట్లు తెలిపారు. సెస్ సంస్థను ఈ ఆర్ సి లో కలపాలని సిఫార్సు చేశారని ఎంతో చరిత్ర కలిగిన సెస్ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా సెస్ అవినీతి లేకుండా చేసి వినియోగదారులకు సేవలు అందించే లక్ష్యంతో సాగాలని అన్నారు. సిరిసిల్ల నేతన్నలకు విద్యుత్ సబ్సిడీ విషయాల్లో కానీ ఇతర అంశాలలో కానీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ను కోరారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధి విషయంలో ఎలాంటి సూచనలు చేసిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 7న జిల్లా పర్యటన సందర్భంగా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పలు సమస్యలను ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా ప్రభుత్వ నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, స్థానిక కౌన్సిలర్ దార్నం అరుణ,సెస్ పాలకవర్గ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105